www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 13 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి పుష్య బహుళ షష్ఠి

20-26 జనవరి 2025

వెల : ₹20/-








# "భారత ప్రజలమైన మేము..."

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక





# విశ్వరూప రామావతారం

రామాయణ కావ్యం ప్రభావం భారతభూమికే పరిమితం కాదు. అది విశ్వవ్యాప్తమైనది. ఈ సంవత్సరం భువనేశ్వర్‌లో జరిగిన ప్రవాస భారతీయ దివస్‌లో ఇదే అంశం మీద ఏర్పాటు చేసిన రెండు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. వీటిని ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 9న ప్రారంభించారు. 'విశ్వరూప రామ్: ది యూనివర్సల్ లెగాసీ ఆఫ్ రామాయణ', 'రామకథ్ ది లివింగ్ ట్రెడిషన్' పేర్లతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేసింది. విశ్వరూప రామ్‌లో భారతదేశం సహా శ్రీలంక తదితర దేశాలలో రామాయణ కావ్యం ఏఏ రూపాలలో ఉన్నదీ, అక్కడి సంస్కృతి మీద ఎలాంటి ప్రభావం చూపుతున్నది ప్రదర్శించారు. జపాన్, కంబోడియా, ఇండోనేషియా, చైనా, థాయలాండ్, టొబేగో దేశాలలో రామాయణ కావ్యం మార్పులతో కనిపిస్తుంది. నేపాల్, న్యూజిలాండ్, మెక్సికో, కెనడాలలో రామాయణం ఆధారంగా విడుదల చేసిన నాణేలు, తపాలా బిళ్లలను కూడా ప్రదర్శించారు. రామాయణ పాత్రలను వేషధారులు, తోలుబొమ్మలు, చిత్రలేఖనం ద్వారా ప్రదర్శించారు. ఇందులో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కూడా ఇచ్చారు. ఐదుగురు ఒడియా కళాకారులు వేసిన పెయింటింగ్‌లు కూడా ప్రదర్శించారు. మరో 23 దేశాల వారు వేసిన 83 పెయింటింగ్‌లు కూడా ప్రదర్శించారు. 18వ ప్రవాస భారతీయ దివస్ జనవరి 9న ప్రారంభమైంది.



# జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

## రండి.. జాతీయభావాల వేదిక
## జాగృతి చందాదారులుగా చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970


జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి
చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)




**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

విడి ప్రతి
రూ.20/-

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

మానవత్వం గురించి, మానవ హక్కుల గురించి మాట్లాడేవాళ్లు దేశంలో కోకొల్లలు. కానీ వీరి మాటల్లో మానవత్వపు పరిమళం, హక్కుల పోరులో నిజాయతీ ప్రాంతాన్ని బట్టి, వర్గాన్ని బట్టి ఉంటుందన్నది నిష్ఠుర సత్యం. ఎంపిక చేసుకున్న కొన్ని ఘోరాల మీదే వీరు స్పందిస్తారు. ఇందులో రాజకీయాలు ఉన్నాయి. పార్టీల పరిధుల సంకుచితత్వం ఉంది. కొన్ని పార్టీల ఎడల, కొన్ని విశ్వాసాల ఎడల వ్యతిరేకత వీరి నిరసనలకి మూలం. కేరళలో ఒక క్రీడాకారిణి మీద 62 మంది లైంగిక అత్యాచారాలకు పాల్పడితే ఆ వార్తకు ఎందుకు ప్రాధాన్యం రావడం లేదు? మిగిలిన క్రీడాకారులు ఎందుకు రోడ్లు ఎక్కడం లేదు? అది జరిగింది 'ఎర్ర' కేరళ కావడం వల్లనా? మరొక సంఘటన– ఈ విద్యా సంవత్సరానికి ఆఖరిరోజు కాబట్టి, కొంతమంది అమ్మాయిలు తమ చొక్కాల మీద వీడ్కోలు సందేశాలు రాసుకున్నారు. అందుకు ఓ ప్రైవేటు స్కూలు(ధన్‌బాద్) ప్రిన్సిపాల్ (మహిళ) విధించిన శిక్ష, చొక్కాలు తీసేసి, కేవలం బ్లేజర్లతోనే ఇళ్లకు పంపడం. ఇది జార్ఖండ్‌లో జాతర. ఆ మహిళా ప్రిన్సిపాల్ తన చర్యను నిస్సిగ్గుగా సమర్థించుకున్నారు. ఆ రాతలతో పిల్లలు బయటకు వెళితే స్కూలు పరువు పోదా, అందుకే తీయించాను, తప్పేమిటి? అన్నారు.

ఇటీవలి ఒక ఉదంతాన్ని గుర్తు చేసుకుంటే హక్కుల పోరులోని డొల్లతనం బాగా అర్థమవుతుంది. బీజేపీ మాజీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ రోజుల తరబడి ఢిల్లీ వీధులలో నిరసనలు హోరు వినిపించింది. ఆరోపణలను చేసిన మహిళా రెజ్లర్లను పోలీసులు తొలగించారు. ఇందుకు నిరసనగా ఒలింపిక్స్‌లో పాల్గొన్న వినేశ్ పొగాట్, సాక్షి మాలిక్, బజ్రంగ్ పునియా, సంగీతా పోగాల్, సత్యవ్రత్ కడాయిన్ వంటివారు తమ పతకాలను గంగలోకి విసిరేసి నిరసనలో పాల్గొన్నారు.

నిరసన హక్కును సమర్థించవలసిందే. లైంగిక హింసకు సంబంధించి బాలికలు, యువతులు చేసిన ఆరోపణల పట్ల తీవ్రంగా స్పందించవలసిందే. ఆ బుద్ధి అందరు బాధితుల పట్ల ఒకే విధంగా ఉండాలి. కానీ కేరళ క్రీడాకారిణి విషయంలో ఏదీ

**శాలివాహన 1946 శ్రీ క్రోధి పుష్య బహుళ షష్ఠి**

## లోపలి పేజీలలో...




6లో
ముఖపత్ర కథనం
**“భారత ప్రజలమైన మేము...”**



10
ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి
22లో



కథ
**జయహో**
– బీవీ శివప్రసాద్
26లో

# జాగృతి

## సంపాదకీయం

ఆ ఏకత్వం? ఏవీ ఆ హక్కుల గళాలు? నిజం దాచి కేరళ పరువును కాపాడాలని వీరు ఉద్దేశం కాబోలు. ఈ యువ క్రీడాకారిణి దళిత బాలిక. అయినా ఎవరి నోరు పెగలడం లేదంటే 'ఎర్ర' కేరళ మీద గౌరవమేనని అనుకోవాలి. మైనర్ బాలిక మీద జరిగిన లైంగిక అత్యాచారాల కేసుల చరిత్రలోనే ఇంత దారుణమైనది ఇంతవరకు లేదని అధికారులు చెబుతున్నారు. అయినా కమ్యూనిస్టులు మాట్లాడరు.

తనను రెండేళ్లుగా కొందరు లైంగికంగా వేధించి, అత్యాచారాలకు పాల్పడ్డారని ఆ క్రీడాకారిణి స్వయంగా ఫిర్యాదు చేయడంతో డొంకంతా కదిలింది. మైనర్‌గా ఉండగా 16వ ఏట ఆమె మీద ఈ దురాగతం మొదలుపెట్టారు.


## ఏమిటీ ఘోరాలు?

అంతా కలసి 62 మంది. ఇందులో శిక్షకులు, తోటి క్రీడాకారులు, సహపాఠులు కూడా ఉన్నారు. ఇంతవరకు 20 మందిని అరెస్టు చేశారు. అందులో 17 ఏళ్ల మైనర్ ఉన్నాడు. పథానథిట్ట పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. మరొక నలభయ్ మందిని కూడా గుర్తించారు కాని, వాళ్లు ఇంకా అరెస్టు కాలేదు. ఇంతమంది సమాచారం ఆ బాలిక తండ్రి ఫోనులోనే దొరకడం విశేషం. ఆ ఫోన్ ద్వారానే ఆ బాలిక వాళ్లందరితో మాట్లాడింది. అరెస్టయిన వాళ్లంతా 19–30 ఏళ్ల మధ్యవారే. ఈమె 13వ ఏటనే పొరుగున ఉన్న తండ్రి మిత్రుడి కొడుకు సుబిన్ చేతిలో అత్యాచారానికి గురైందని పథానంథిట్ట శిశు సంక్షేమ సంఘం చెబుతున్నది. పెళ్లి చేసుకుంటానని ఆశ చూపి అతడు అత్యాచారానికి పాల్పడ్డాడు. మరో నీచత్వానికి కూడా ఒడిగట్టాడు. ఆ ఘనకార్యాన్ని ఫోన్‌లో చిత్రీకరించి, మిత్రులకు బట్వాడా చేశాడు. దానిని చూపించే పలువురు అతని మిత్రులు ఆ బాలికను లొంగదీసుకున్నారని తెలుస్తున్నది. ఈ కేసు అసాధారణంగా కనిపించడంతో శిశు సంక్షేమ సంఘం బాలికకు మానసిక శాస్త్రవేత్తలతో కౌన్సెలింగ్ ఇప్పించవలసి వచ్చింది. దీని మీద జాతీయ మహిళా సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. తమకు మూడు రోజులలోగా నివేదిక ఇవ్వాలని కేరళ పోలీసు శాఖకు ఆదేశాలు ఇచ్చింది.

బీజేపీని వ్యతిరేకించే పార్టీల అధీనంలో ఉన్న రాష్ట్రాలలో జరిగిన అత్యాచారాల గురించి ఉదారవాదులు, హక్కుల కార్యకర్తలు నోరు మెదపకపోవడం మానవత్వానికే చేటు అన్న సంగతి ఇప్పటికీ వారు గుర్తించడం లేదు. సైనికులు, పోలీసులు, ఇతర రక్షణ సిబ్బందిపై అత్యాచారాల ఆరోపణలు వచ్చినప్పుడు ఈ శక్తులన్నీ వీరంగం వేస్తాయి. కేరళ స్టోరీ అనే చలనచిత్రం గురించి అంత రచ్చ చేసిన కేరళ ప్రభుత్వం, సీపీఎం ఇప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు? వీళ్ల నిరసనలు అగ్రకులాలుగా చెప్పే వర్గాల నుంచి బాలికలు, యువతుల మీద జరిగిన అత్యాచారాలకు లాంఛనంగాను, బాధితులు మైనారిటీలు, బడుగువర్గాలు అయితే పెద్ద మోతాదులోను ఉంటాయని ఇప్పటికే విమర్శ ఉంది. పశ్చిమ బెంగాల్ ఆర్‌జీ కర్ ఆసుపత్రి కేసు, ఇప్పుడు ఈ యువ క్రీడాకారిణి ఉదంతం ఆ విమర్శకు కొత్త కోణాన్ని తగిలించాయి. బీజేపీయేతర రాష్ట్రాలలో జరిగే ఘాతుకాలు వీళ్లకు వినిపించవు, కనిపించవు. మీడియా ధోరణి కూడా ఇదే. తాము నోరు విప్పితే బీజేపీ బలపడుతుందని ఈ శక్తులన్నీ మూకుమ్మడిగా భావిస్తున్నాయి. మానవత్వానికి జరుగుతున్న చేటు గురించి పట్టడం లేదు. ఇంతకంటే నీచం మరేదైనా ఉందా? అక్కడ పశుప్రాయులు మానవత్వాన్ని అవమానిస్తున్నారు. మేధావులు మానవ హక్కులను వివక్షతో వికృతం చేస్తున్నారు. ఏ మహిళ, ఏ బాలిక, ఏ ప్రౌఢ ఎక్కడ దారుణ అవమానానికి గురైనా అది మన ఆడపడుచు మీద జరిగిన దాడిగా భావించాలే తప్ప, ఇలాంటి ధోరణి సరికాదు. ★

20 జనవరి 2025, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**నాన్నగది**

– డా. ప్రభాకర్ జైనీ

దరహాసం






| | | |
|---|---|---|
| మరోసారి బయటపడ్డ చైనా కుటిల నీతి! (అంతర్జాతీయం) | - | 11 |
| 'యూ టర్న్' సర్కార్ (తెలంగాణ) | - | 14 |
| హైందవ శంఖారావం డిక్లరేషన్ అమలుతోనే.. (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| తెలంగాణలో బీజేపీకి అందివస్తున్న అవకాశాలు (వ్యాఖ్య) | - | 22 |
| అగ్రరాజ్యంలో సంవత్సరాది రక్తపాతం (అంతర్జాతీయం-1) | - | 24 |
| మధునాపంతుల వారి మహేతిహాసం.. (సాహిత్యం) | - | 30 |
| గండు తుమ్మెదల రూపంలో.. (గాథ) | - | 32 |
| నట జలపాతం జమునారాయలు (మహిళ) | - | 34 |
| తెలంగాణా 'దీప్తి'.. ఆంధ్రా 'జ్యోతి'! (క్రీడ) | - | 43 |
| గేమ్ ఛేంజర్ : పేరుకే పరిమితం! (సినిమా) | - | 50 |

“భారత ప్రజలమైన మేం...” అంటూ భారత రాజ్యాంగం ఆరంభమవుతుంది. ఈ పదబంధం వెనుక లోతైన, గాఢమైన అర్థం ఉంది. సాంస్కృతిక ఐక్యతకు తోడుగా సామాజిక, రాజకీయ ఐక్యతకు రాజ్యాంగం పునాది వేసిందని చెప్పడానికి ఈ మాటలే రుజువు. భారత స్వాతంత్ర్య సమరానికీ, భారత రాజ్యాంగ ఆవిర్భావానికీ అవినాభావ సంబంధం ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటానికీ, రాజ్యాంగ నిర్మాణానికీ, భారత సాంస్కృతిక వారసత్వానికీ సంబంధం ఉంది. స్వాతంత్ర్య సమరం, భారత రాజ్యాంగ నిర్మాణం రెండూ సుదీర్ఘ ప్రయాణాలే. రాజ్యాంగం తొలి ప్రతి మీద మన పురాణ పురుషుల, చరిత్ర పురుషుల చిత్రాలను గీయించడం ద్వారా ఆ అంశాన్ని వెల్లడించారు రాజ్యాంగ నిర్మాతలు. స్వాతంత్ర్య పోరాటంలో, బ్రిటిష్ ఇండియా చట్టసభలలో పనిచేసిన వారే రాజ్యాంగ పరిషత్‌లోను సభ్యులుగా పనిచేశారు. ఎక్కువ మంది న్యాయ నిపుణులే కూడా. రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, ముసాయిదా సంఘం అధ్యక్షులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఉన్నత విద్యావంతులు. ముసాయిదా తయారీలో కీలకంగా వ్యవహరించిన బెనెగళ్ నరసింగరావు పత్రికా రచయిత, విద్యావంతుడు. రాజ్యాంగం అమలులోకి వచ్చి డెబ్బయ్ ఐదేళ్లు గడిచిన సందర్భంగా ఆ పరిణామాలను ఒకసారి స్మరించుకోవాలి.బ్రిటిష్ పార్లమెంట్‌లో భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన చట్టం కంటే చాలా ముందే రాజ్యాంగ నిర్మాణ యజ్ఞం మొదలయిందన్నది ఒక సత్యం.

# “భారత ప్రజల

రాజ్యాంగం అనే తాత్త్విక, రాజకీయ చింతనకు భారత్ పరిస్థితులు ఏనాటికీ అనుకూలం కావని మొదట చాలామంది విమర్శలు కురిపించారు. ప్రధానం ఇంగ్లండ్ మేధావులు, పాశ్చాత్య దేశాలు ఇందుకు వత్తాసు పలికాయి. బ్రిటన్ ప్రముఖుడు, ఒకనాటి ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ అయితే, భారతీయులకు స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం వంటి పదాలు కొరుకుడు పడనివేనని వ్యాఖ్యానించాడు. కానీ మనకు షోడశ మహా జనపదాలు ఉండేవి. అవన్నీ తమ ప్రతినిధులను తామే ఎన్నుకుని పాలన సాగించేవి. ఈ సంగతి పాశ్చాత్య దేశాలకు తెలియదు. తెలిసినా తెలియనట్టే నటించాయి. భారత్ స్వాతంత్ర్యం సాధించుకోవడం, రాజ్యాంగాన్ని నిర్మించుకుని, డెబ్బయ్ ఐదేళ్ల అప్రతిహతంగా పురోగమించడం ఇవాళ్టి వాస్తవ దృశ్యం. కాబట్టి ఈ చారిత్రక పరిణామాలు, సందర్భాలు చాలా ఆసక్తికరంగా అనిపిస్తాయి.




రాజ్యాంగం అన్న ఆలోచన మొదట 1895లో వచ్చింది. ఆ సంవత్సరం సిద్ధం చేసిన భారత రాజ్యాంగ బిల్లు అందుకు సంబంధించినదే. దీనినే స్వరాజ్ బిల్ అని కూడా అంటారు. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడిన పదేళ్లకు ఈ పరిణామం సంభవించింది. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం, 1885 జాతీయ కాంగ్రెస్ స్థాపన, అప్పటికే భారతీయులలో వచ్చిన సంస్కరణాభిలాష కలసి జాతీయవాదానికి పదును తెచ్చాయి. పాలనలో భారతీయులకు చోటు ఉండాలన్న స్వయం ప్రతిపత్తి నినాదం కూడా బలపడింది. అలాంటి తరుణంలోనే దేశానికి రాజ్యాంగం కావాలన్న అభిప్రాయం వెల్లడైంది. ఇంతకీ భారత రాజ్యాంగ బిల్లు 1895 రూపకర్తలు ఎవరో తెలియదు. ఒక అనధికార రాజ్యాంగ నమూనాగా ప్రాముఖ్యం పొందిన ఈ బిల్లు రూపకర్త పేరు ఇతమిత్థంగా అయితే తెలియదు. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన బాలగంగాధర తిలక్ కావచ్చునని అనీబిసెంట్ అంచనా. అవన్నీ ఉన్నా బ్రిటిష్ ఇండియా మనకు రాజ్యాంగం ఇవ్వలేదు. రాజ్యాంగం, హక్కులు వంటి అంశాలలో బ్రిటిష్ ఇండియాది పెద్ద సాచివేత ధోరణి. 1925లో అనిబీసెంట్ ఆమె మిత్రులు, సైమన్ కమిషన్ వచ్చి వెళ్లిన తరువాత 1928లో మోతీలాల్, జవాహర్‌లాల్, తేజ్‌బహదూర్ సప్రూ సంఘం రాజ్యాంగం అదించేందుకు ప్రయత్నించాయి.





# మైన మేము...”

కాబట్టి రాజ్యాంగ నిర్మాణం ఆలోచనకు 130 ఏళ్లు అని గమనించాలి. ఈస్టిండియా కంపెనీ ఏలుబడిలోనే 1773లో మొదటి రెగ్యులేషన్ చట్టం వచ్చినప్పటి నుంచి కూడా రాజ్యాంగ రచనకు పరోక్షంగా పునాది ఏర్పడుతూ వచ్చింది. బ్రిటిష్ ఇండియాలో అనేక చట్టాలు వచ్చినప్పటికీ 1909, 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు నేడు అమలులో ఉన్న రాజ్యాంగ నిర్మాణానికి ఆధారాలుగా కనిపిస్తాయి. రాజ్యాంగ బిల్లు తరువాత దాదాపు నలభయ్ ఏళ్లకు 1934లో ఎంఎన్ రాయ్ రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఈ ఆలోచనను 1940లో బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించినప్పటికి తరువాత ఆరు సంవత్సరాలకు మాత్రమే ఆ ఆలోచన కార్యరూపం దాల్చింది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే ఉద్దేశంతో బ్రిటిష్ పార్లమెంట్ జూలై 18, 1947న చట్టం చేయడానికి చాలాముందే ఈ కీలక పరిణామం జరిగింది. 1946లో వచ్చిన కేబినెట్ మిషన్ సిఫారసుల మేరకు భారత రాజ్యాంగ రచనకు ప్రయత్నం ఆరంభమయింది. ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగ పరిషత్‌లో ప్రజల నుంచి నేరుగా ఎన్నికైన సభ్యులు, నామినేటెడ్ సభ్యులు కూడా ఉన్నారు. మొదట 389 మంది సభ్యులు పరిషత్‌లో ఉన్నారు. అఖండ భారత్ పరిధితో జరిగే రాజ్యాంగ రచనను ముస్లింలకు ప్రత్యేక దేశం కోరుకున్న ముస్లింలీగ్ వ్యతిరేకించింది. ఆ సంస్థ సభ్యులు పరిషత్‌ను బహిష్కరించారు. తరువాత దేశ విభజన జరిగింది. ఫలితంగా పరిషత్ సభ్యులు సంఖ్య 299కి తగ్గింది. వీరిలో 229 మంది బ్రిటిష్ ఇండియా నుంచి ఎన్నికయ్యారు. 70 మంది స్వదేశీ సంస్థానాలు నియమించిన వారు ఉన్నారు. మొదట పరిషత్ తాత్కాలిక చైర్మన్‌గా సచ్చిదానంద సిన్హా ఎన్నికయ్యారు. తరువాత డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా హరేంద్రకుమార్ ముఖర్జీ, రాజ్యాంగ వ్యవహారాల సలహాదారుగా బెనెగళ్ నరసింగ రావు ఎన్నికయ్యారు.

డిసెంబర్ 9,1946న పరిషత్ మొదటి సమావేశం జరిగింది. రెండేళ్ల 11 నెలల, 17 రోజులు పరిషత్ పని చేసింది. మొత్తం సమావేశాలు 11. ఇందుకు అయిన ఖర్చు రూ. 64 లక్షలు. 22 అధ్యాయాలతో, 395 అధికరణలతో రాజ్యాంగం ఆవిర్భవించింది. జనవరి 24, 1950 జనగణ మనను జాతీయ గీతంగా స్వీకరించారు. జనవరి 26, 1950న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం వెనుక అక్షరాలా ఐదున్నర దశాబ్దాల చరిత్ర ఉంది.

దేశానికి ఒక రాజ్యాంగం ఏర్పాటు చేయాలన్న ఆశయమే ఆ బిల్లు పేరును బట్టి అర్థం చేసుకోవచ్చు. ఈ పత్రాన్ని చట్ట పరిభాష శైలిలోనే 110 అధికరణాలతో తయారు చేశారు. వ్యక్తిగత హక్కులు అంటే భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆస్తి హక్కు, ఇతరుల ఇళ్లలోకి చొరబడకుండా రక్షణ, చట్టం ముందు సమానత్వం వంటివి అందులో ఉన్నాయి. ఆ బిల్లు ప్రభుత్వ రూపరేఖలు, అధికారాల విభజన గురించి కూడా ప్రతిపాదించింది. ఈ బిల్లు రూపురేఖల గురించి కొంత సమాచారం లభిస్తున్నా, నాటి రాజకీయ, సాంఘిక వర్గాలు దీనిని ఏ విధంగా స్వీకరించాయో తెలియదు. కానీ ఈ బిల్లు లోతైన అంశాలనే చర్చించిందని కానిస్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ సిన్స్ ఇండిపెండెన్స్' అన్న పుస్తకం కోసం ఎస్‌పీ సాథే రాసిన అధ్యాయం 'ఫండమెంటల్ రైట్స్ అండ్ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్' (ప్రాథమిక హక్కులు,






ఆదేశిక సూత్రాలు)లో ఆ వ్యాఖ్య కనిపిస్తుంది. ఆ బిల్లు భారత రాజ్యాంగ రచనకు అనధికారికంగా జరిగిన ప్రయత్నంగా కూడా ఆ పుస్తకమే వర్ణించింది. 1950లో మనం ఆమోదించుకున్న రాజ్యాంగంతో పాటు, కామన్వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లు 1925, నెహ్రూ నివేదిక, 1928ల మీద కూడా ఆ బిల్లు ప్రభావం ఉందని నిపుణులు చెబుతారు.

భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వక తప్పని పరిస్థితులు ఏర్పడిన తరువాత, బ్రిటిష్ పార్లమెంట్ నిర్ణయం తరువాత భారత రాజ్యాంగ పరిషత్ ఎన్నికల ద్వారా ఏర్పడింది. డిసెంబర్ 13, 1946న పరిషత్ తొలిసారిగా సమావేశమైంది. రాజ్యాంగ రచనకు లాంఛనంగా ఉపక్రమించింది. పరిషత్ లక్ష్యాలను నిర్దేశించే తీర్మానాన్ని జవాహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టారు. రాజ్యాంగం ప్రధాన ధ్యేయం భారత్‌ను సర్వసత్తాక స్వతంత్ర రిపబ్లిక్‌గా ప్రకటించడం. జనవరి 22,1947న రాజ్యాంగ పరిషత్ ఈ తీర్మానాన్ని ఆమోదించింది.

మొదటి సమావేశం తరువాత రాజ్యాంగంలో ఏఏ అంశాలు ఉండాలో పరిశీలించడానికి కొన్ని సంఘాలను ఏర్పాటు చేశారు. అవి: ముసాయిదా కమిటీ (బీఆర్ అంబేడ్కర్), కేంద్ర అధికారాల కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ (జవాహర్‌లాల్), ప్రాంతీయ రాజ్యాంగం (సర్దార్ పటేల్). ఈ కమిటీలకు అప్పగించిన అంశాలు జటిలమైనవి కాబట్టి నాలుగు ఉప సంఘాలుగా విభజించారు. అవి: ప్రాథమిక హక్కుల ఉపకమిటీ (జేబీ కృపలానీ), మైనారిటీల ఉపకమిటీ (హరీంద్రకుమార్ ముఖర్జీ), ఈశాన్య గిరిజన సరిహద్దు ప్రాంతాలు (గోపీనాథ్ బార్డోలోయి), విధాన పరమైన సమితి నియామకాల కమిటీ (బాబూ రాజేంద్రప్రసాద్), రాష్ట్రాలతో చర్చల కమిటీ (నెహ్రూ), క్రియాశీలక కమిటి (బాబూ రాజేంద్ర ప్రసాద్). ముసాయిదా సమితిలో అంబేడ్కర్, బీఎల్ మిట్టల్, ఎన్‌జీ అయ్యంగార్, ఏకే అయ్యర్, కేఎం మున్షి, మహమ్మద్ సాదుల్లా, ఎన్. మాధవ రావు, డీపీ ఖైతాన్, టీటీ కృష్ణమాచారి ఉన్నారు. దీని అధ్యక్షుడు అంబేడ్కర్.



ఈ సంఘాలన్నీ వాటి వాటి నివేదికలను 1947 ఏప్రిల్, ఆగస్ట్ నెలల మధ్య సమర్పించాయి. అన్ని అంశాల మీద ఆగస్ట్ 30, 1947న చర్చ ముగిసింది. ఈ సంఘాలు ఇచ్చిన నివేదికల, వాటిపై జరిగిన చర్చల సారాంశం ఆధారంగా రాజ్యాంగ పరిషత్ సలహాదారు బీఎన్ రావ్ ఒక ముసాయిదాను తయారు చేశారు. అక్టోబర్, 1947లో ఈ పని పూర్తి చేసి రాజ్యాంగ ముసాయిదా సంఘానికి సమర్పించారు. ఈ ముసాయిదా మీద ముసాయిదా సంఘం నెలల తరబడి చర్చించి,తుది ముసాయి దాను రూపొందించి, ఫిబ్రవరి 21,1948 నాటికి రాజ్యాంగ పరిషత్ చైర్మన్‌కు సమర్పించింది.

పరిషత్ చైర్మన్‌కు అందించిన తరువాత తుది ముసాయిదాను అచ్చు వేయించి ప్రజలకు, మేధావులకు అందుబాటులో ఉంచారు. చాలా వ్యాఖ్యలు, విమర్శలు, సలహాలు, సూచనలు వచ్చాయి. వీటన్నిటినీ కేంద్ర, ప్రాంత రాజ్యాంగ కమిటీలు పరిశీలించాయి. వీటి మీద 1948 అక్టోబర్ 23,24,27 తేదీలలో చర్చలు జరిపింది. తరువాత అక్టోబర్ 26, 1948న ముసాయిదాను మరొకసారి ముద్రించారు. ముసాయిదా మీద రెండోసారి కూడా అక్టోబర్ 17,1949 వరకు చర్చ జరిగింది. ఈ దశలోనే రాజ్యాంగ సవరణకు చాలా సూచనలు వచ్చాయి. కానీ వాటిలో ఎక్కువ సవరణలను పరిషత్ తిరస్కరించింది. తీసుకున్న కొన్ని సూచనలు, సవరణల కోసం మళ్లీ చర్చలు జరిపారు. సవరించిన కొత్త రాజ్యాంగాన్ని నవంబర్ 3,1949న రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడికి అందించారు. అంతిమంగా నవంబర్ 14,1949న రాజ్యాంగ పరిషత్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. తరువాత నవంబర్ 26, 1949న మూడోసారి కూడా చదివడం, దాని మీద చర్చలు పూర్తి చేశారు. అంతకు ముందే రాజ్యాంగ ఆమోదం కోసం డాక్టర్ అంబేడ్కర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పరిషత్ ఆమోదించింది. ఆమోదం పొందిన రాజ్యాంగం మీద జనవరి 24,1950న సభ్యులంతా సంతకాలు చేశారు. రెండు రోజుల తరువాత జనవరి 26, 1950న రాజ్యాంగం అమలులోకి వచ్చింది.

గాంధీజీ హత్య, దేశంలో మత కల్లోలాల ఉద్రిక్తత, పాకిస్తాన్ దాడి వంటి ఉత్పాతాల మధ్య రాజ్యాంగ రచన జరిగింది. అయినా ఎవరి పట్ల వివక్ష లేకుండా అందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగం ఇచ్చింది. భారత రాజ్యాంగం ఎన్నో ఆటుపోట్లకు గురైంది. ఎక్కువ కాలం కాంగ్రెస్ అధికారంలో ఉన్నది కాబట్టి ఆ హయాంలోనే ఎక్కువ సవరణలు, నిజానికి కొన్ని ఉల్లంఘనలు జరిగాయి. అందుకు గొప్ప ఉదాహరణ అత్యవసర పరిస్థితి (1975) విధింపు. నేటి భారతంలో కొన్ని సంక్షోభాలు ఉన్నా, వాటిని అధిగమించి, పరస్పర గౌరవంతో, సర్దుబాటుతో భారత ప్రజానీకం పురోగమించగలగడం వెనుక ఉన్న స్ఫూర్తి రాజ్యాంగమే.

**– జాగృతి డెస్క్**

# రాజ్యాంగ

జనవరి 26, 1950న రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 106 సవరణలు జరిగాయి. ప్రపంచంలో అత్యధిక సార్లు సవరణ జరిగింది కూడా భారత రాజ్యాంగానికే! ఇప్పటివరకు పరిశీలిస్తే సగటున రెండేళ్లకోమారు మన రాజ్యాంగాన్ని సవరించారు. రాజ్యాంగ సవరణకు పార్లమెంట్‌కు ఎటువంటి అధికారం ఉన్నదనేది ఈ సవరణల నేపథ్యంలో ఉదయించే సహజమైన ప్రశ్న. మొత్తం మూడురకాల సవరణలను పేర్కొన్నారు. మొదటిది సాధారణ మైనది కాగా, 2,3 రకాల సవరణలను 368వ అధికరణం వివరిస్తుంది.

- మొదటి రకం రాజ్యాంగ సవరణను పార్లమెంట్ ఉభయ సభలు సాధారణ మెజారిటీతో చేపట్టవచ్చు. లోక్‌సభ, రాజ్యసభల్లో సీట్ల సంఖ్యలో మార్పులు, రాష్ట్రాల పేర్లు మార్చడం వంటివి ఈ రకం కిందికి వస్తాయి.
- రెండో రకం సవరణను పార్లమెంట్ ఉభయ సభలు 'ప్రత్యేక మెజారిటీ' (2/3వవంతు)తో ఆమోదించాలి. ప్రాథమిక హక్కులకు సవరణ, ఆదేశిక సూత్రాల్లో మార్పులు, ప్రభుత్వ నిర్మాణంలో మార్పులు ఈ తరహా సవరణ

# స్ఫూర్తిని భంగపరిచిన 42వ సవరణ

కిందికి వస్తాయి.

- ఇక మూడో రకం సవరణలకు పార్లమెంట్‌లో ‘ప్రత్యేక మెజారిటీ’ (2/3 మెజారిటీ)తో పాటు కనీసం 50శాతం రాష్ట్రాల ఆ మోదం తప్పనిసరి. రాజ్యాంగ మౌలిక స్వరూపంలో మార్పులు, రాష్ట్రాల అధికారాల్లో మార్పుల చేపట్టడానికి ఈ తరహా సవరణ అవసరం. అయితే ప్రజల సార్వభౌమత్వం, రూల్ ఆఫ్ లా, అధికారాల విభజన, న్యాయ సమీక్ష, సమాఖ్య విధానం, ప్రజాప్రభుత్వ ధర్మం (Republicanism), సెక్యులరిజం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని మార్చడానికి పార్లమెంట్‌కు హక్కు లేదు. దీంతో పాటు, రాజ్యాంగ సవరణ విషయంలో పార్ల మెంట్‌కు కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. ప్రభుత్వం తన పదవీకాలాన్ని పెంచుకోవడానికి లేదా తగ్గించుకోవడానికి వీలుగా రాజ్యాంగ సవరణ చేయడానికి వీల్లేదు. అదే విధంగా రాష్ట్రపతి, సుప్రీంకోర్టులను రద్దు చేసే విధంగా రాజ్యాంగ సవరణను పార్లమెంట్ చేపట్టడానికి వీల్లేదు.

ఇప్పటివరకు 40సార్లు మూడోరకం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లో 2/3వ వంతు మెజారిటీతో పాటు 50శాతం రాష్ట్రాల ఆమోదం తప్పనిసరి అయినప్పటికీ ఈ సవరణలు జరగడమే విశేషం.

జూన్ 18,1951న మన రాజ్యాంగానికి మొట్ట మొదటి రాజ్యాంగ సవరణ చేపట్టారు. ఇందులో సవరించిన ప్రధాన అధికరణలు 15, 19తో పాటు, 85,87,174,176, 341,342,372, 376. వీటికి అదనంగా 31ఎ, 31బి అధికరణలను రాజ్యాంగంలో చేర్చారు.

ఆ తర్వాత రాజ్యాంగానికి వరుసగా సవరణలు చేపట్టడం జరుగుతూ వచ్చింది. తర్వాతి కాలంలో 42, 44 సవరణలు అత్యంత కీలకమైనవి. ఇక ఇటీవలి కాలానికి వస్తే, సెప్టెంబర్ 23, 2023న లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 1/3వంతు సీట్లను కేటాయిస్తూ 239ఎ అధికరణను పార్లమెంట్ సవరించడం అత్యంత కీలకమైన సవరణగా పేర్కొనవచ్చు. అయితే 42వ రాజ్యాంగ సవరణ పెద్ద వివాదాన్నే సృష్టించింది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చేసిన సవరణ ఇది. తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇందులో మార్పులు చేసింది.

### 42వ రాజ్యాంగ సవరణ

42వ రాజ్యాంగ సవరణను అత్యవసర పరిస్థితి సమయంలో (1976) ఇందిరాగాంధీ ప్రభుత్వం చేపట్టింది. దీన్నే మినీ రాజ్యాంగం అనికూడా వ్యవహరిస్తారు. ఇందులో పౌరుల ప్రాథమిక హక్కులను రద్దుచేయడమే కాకుండా ప్రాథమిక విధులను జోడించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల కాలపరిమితిని పెంచారు. అంతేకాదు “సోవరిన్ సెక్యులర్ సోషలిస్ట్ డెమోక్రటిక్ రిపబ్లిక్”గా పేర్కొనడం ద్వారా రాజ్యాంగ మౌలిక స్వరూపంలో మార్పు తీసుకొచ్చారు. అయితే 1980లో సుప్రీం కోర్టు 31సి, 368 అధికరణాలకు చేసిన సవరణలు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయంటూ ‘మినర్వా మిల్లిస్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా’ కేసు విచారణ సందర్భంగా కొట్టివేసింది.

### సవరణకు నేపథ్యం

1970 సంవత్సరం నుంచి దేశంలో రాజకీయ, సామాజిక అస్థిరతలు కొనసాగాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యలు ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. రాయబరేలీ నుంచి తన ఎన్నికను కొట్టివేస్తూ



రాజ్యాంగ పరిషత్

# సెక్యులరిజం, సోషలిజం పదాలు



42వ రాజ్యాంగ సవరణ దేశంలో చాలా ప్రతికూల మార్పులకు దోహదం చేసింది. అందుకు కారణం 1976 నాటి ఆ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికను మార్చడానికి ఉద్దేశించినది. దీనితో సెక్యులరిజం, సోషలిజం అన్న పదాలను అత్యవసర పరిస్థితిలో అత్యవసరంగా చొప్పించారు. ఇందిరాగాంధీ తెచ్చిన ఈ సవరణ, తద్వారా వచ్చిన సెక్యులరిజం పదం రాజ్యాంగ నిర్మాతల ఆశయానికి విరుద్ధంగా చేరినవే. ప్రథమ ప్రధాని నెహ్రూ, రాజ్యాంగ ముసాయిదా సంఘ అధ్యక్షుడు డా. బీఆర్ అంబేద్కర్ సెక్యులర్ అన్న పదాన్ని చేర్చడానికి విముఖత వ్యక్తం చేశారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చలో ప్రొఫెసర్ కేటీ షా సెక్యులర్ అన్న పదాన్ని పీఠికలో చేర్చాలని సూచించారు. అయితే విభజన తరువాతి భారతదేశం సెక్యులరిజంతోనే ఉందని రాజ్యాంగ పరిషత్ సభ్యులు అభిప్రాయపడి ఆ పదాన్ని చేర్చలేదు.

అలహాబాద్ హైకోర్టు తీర్పు నివ్వడం, దానిపై సుప్రీంకోర్టు షరతులతో స్టే ఇవ్వడం నేపథ్యంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించారు. 1976లో రాజ్యాంగంలో కేంద్రానికి ఎక్కువ అధికారాలు వచ్చేలా మార్పులు చేయడానికి వీలుగా అధ్యయనానికి స్వరణ్‌సింగ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. 42వ రాజ్యాంగ సవరణకు ఈ కమిటీ ఇచ్చిన నివేదికే ఆధారం. ఈ రాజ్యాంగ సవరణ ప్రధాన ఉద్దేశం కేంద్రానికి మరిన్ని అధికారాలు దఖలు పరచడం, న్యాయవ్యవస్థ ప్రభావాన్ని తగ్గించడం. ఈ సవరణ మనదేశ సమాఖ్య వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలకు, స్వేచ్ఛకు అశనిపాతమైందంటే అతిశయోక్తి కాదు. కేంద్ర అధికారాలు మరింత బలోపేతమయ్యాయి. ఒకరకంగా ఇది ఏక కేంద్ర ప్రభుత్వానికి దారితీసింది. అంతేకాదు కేంద్ర–రాష్ట్ర సంబంధాల్లో కూడా మార్పులు జరిగాయి. పాలనాపరమైన నియంత్రణ తగ్గిపోవడంతో, అధికార పరిధి విషయంలో కేంద్రం–రాష్ట్రాల మధ్య కీచులాటలు మొదలయ్యాయి. ముఖ్యంగా స్థానిక సమస్యలను లేవనెత్తి అధికారంలోకి వచ్చే ప్రాంతీయ పార్టీల ఉనికికే ఈ సవరణ సవాలు విసిరింది.

## 44 రాజ్యాంగ సవరణలు

1975–77 మధ్యకాలంలో విధించిన అత్యవసర పరిస్థితి సమయంలో చేపట్టిన 42వ రాజ్యాంగ సవరణ (1976)ద్వారా, భారతీయ చట్టాల్లో అనేక మార్పులు చేశారు. ఈ రాజ్యాంగ సవరణ దేశంలో అమలవుతున్న సమాఖ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిందనే చెప్పాలి. ఫలితంగా ఈ సవరణకు జనసమ్మతి లభించలేదు. ముఖ్యంగా పౌర హక్కుల ఉల్లంఘన, పోలీసులు మానవహక్కుల హననానికి పాల్పడటంతో దేశవ్యాప్తంగా ఈ చట్టంపై తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తింది. అనంతరం అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 44వ రాజ్యాంగ సవరణ చేపట్టి, 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంలో అమల్లోకి తెచ్చిన కొన్ని మార్పులను రద్దుచేసింది. ఆవిధంగా దేశంలో సమాఖ్య వ్యవస్థ మళ్లీ దారిన పడింది. 44వ రాజ్యాంగ సవరణ 356 అధికరణం పరిధిని కుదించడం మరో సానుకూల పరిణామం. ఇందులో 'ఏడాది' అనే పదం స్థానంలో 'ఆర్నెల్లు' అనే పదాన్ని చేర్చారు. ఫలితంగా అత్యవసర పరిస్థితిని కేంద్రం ప్రకటించిన రోజునుంచి ఆర్నెల్ల కాలంలోగా పార్లమెంట్ అనుమతి పొందాలి. ఆర్నెల్ల కాలం ముగిసిన ప్రతిసారి పార్లమెంట్ అనుమతి తప్పనిసరి. 44వ రాజ్యాంగ సవరణద్వారా 356 అధికరణానికి 5వ క్లాజును జతచేశారు. ఒక రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజాస్వామ్య పరిపాలన పునరుద్ధరణకు అవసరమైన కనీస కాలవ్యవధిని నిర్ణయించడం ఈ సవరణ ప్రధాన ఉద్దేశం. అంతేకాదు దేశంలో పాలనను మరింత ప్రజాస్వామ్యయుతం చేయడం కోసం 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రభుత్వం రాజ్యాంగంలో మరిన్ని మార్పులు చేసింది. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన పరిపాలనకు ఈ రాజ్యాంగ సవరణ మరింత విస్తృత నిర్వచనం ఇచ్చింది. తర్వాతి కాలంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలపై నియమించిన సర్కారియా కమిషన్ 356వ అధికరణాన్ని అత్యంత అరుదైన సందర్భాల్లో మాత్రమే ప్రయోగించాలని తన సిఫారసుల్లో స్పష్టం చేసింది. ఇక పూంచి కమిషన్ అత్యవసర పరిస్థితిని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయాలని, అదికూడా మూడు నెలలకు మించి కొనసాగించరాదని సిఫారసు చేసింది. దీన్నే 'లోకలైజ్డ్ ఎమర్జెన్సీ' అని పేర్కొంది.

## ఎస్.ఆర్.బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం (1994)

ఎస్.ఆర్.బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం కేసులో 356 అధికరణానికి సంబంధించి తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఒక చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. 356 అధికరణ పరిధిని ఈ తీర్పు మరింత విస్తృతంగా వివరించింది. అప్పటివరకు ఇష్టం వచ్చిన రీతిలో రాజ్యాంగ విరుద్ధంగా అత్యవసర పరిస్థితి విధించే కేంద్రం ప్రభుత్వాల ప్రవృత్తికి అడ్డుకట్టవేయడమే కాదు సమాఖ్యవ్యవస్థ సజావుగా కొనసాగడానికి దోహదం చేసింది. రాజస్థాన్ వర్సెస్ ఇండియా కేసులో ఇచ్చిన తీర్పును తిరస్కరించింది కూడా.

## ఏయే రాష్ట్రాల్లో ఎన్నెన్ని సార్లు...

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో విధించిన రాష్ట్రపతి పాలన వివరాలీవిధంగా ఉన్నాయి. ఎక్కువసార్లు రాష్ట్రపతి పాలన విధించిన రాష్ట్రం మణిపూర్. ఆంధ్ర రాష్ట్రం (1), ఆంధ్రప్రదేశ్(2), అరుణాచల్ ప్రదేశ్(2), అస్సాం (4), బిహార్(8), ఢిల్లీ(1), గోవా(3), గోవా, డామన్&డయ్యు (2), గుజరాత్(5), హర్యానా(3), హిమాచల్‌ప్రదేశ్(2), జమ్ము&కశ్మీర్ రాష్ట్రం(8), జమ్ము& కశ్మీర్(కేంద్రపాలిత ప్రాంతం–1), జార్ఖండ్(3), కర్ణాటక(6), కేరళ(6), మధ్యప్రదేశ్ (3), మహారాష్ట్ర(3), మణిపూర్(10), మేఘాలయ(2), మిజోరం(3), నాగాలాండ్(4), ఒడిశా(6), పాటియాలా ఈస్ట్ పంజాబ్ స్టేట్ యూనియన్ (1), పుదుచ్చేరి(7), పంజాబ్(8), రాజస్థాన్(4), సిక్కిం(2), తమిళనాడు(3), ట్రావన్‌కూర్–కొచ్చిన్(1), త్రిపుర(3), ఉత్తర ప్రదేశ్(9), ఉత్తరాఖండ్ (2), పశ్చిమబెంగాల్ (5)సార్లు రాష్ట్రపతిపాలన విధింపునకు గురయ్యాయి. ఆవిధంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిననాటినుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం మొత్తం 134సార్లు ఇదే అధికరణాన్ని ప్రయోగించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసింది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్




# మరోసారి బయటపడ్డ చైనా కుటిల నీతి!

**ఈశాన్య లద్దాక్ ప్రాంతంలోని భారత్‌కు చెందిన భూభాగాలను తనవిగా చూపుతూ చైనా తాజాగా రెండు కౌంటీలను ఏర్పాటు చేయడమే కాకుండా, వీటికి సంబంధించిన ఒక మ్యాప్‌ను విడుదల చేయడంతో భారత్‌-చైనాల మధ్య మరో వివాదం రాజుకుంది. భారత్‌ దీనిపై తీవ్ర అభ్యంతరం తెలపడంతో చైనా తన నక్కజిత్తుల వ్యవహారశైలిలో దీన్ని తక్కువగా చూపి, పెద్దగా భయపడాల్సిందేమీ లేదంటూ సుద్దులు చెబుతోంది. విదేశాంగ ప్రతినిధి రణధీర్‌ జైస్వాల్‌ మీడియాతో మాట్లాడుతూ ఈ అంశం విషయంలో చైనాకు దౌత్యమార్గాల ద్వారా తీవ్ర నిరసన తెలిపామని వెల్లడించారు. హోటన్‌ నగర పాలన కింద ఏర్పాటు చేసిన ఈ రెండు కౌంటీల ఏర్పాటుకు చైనా కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్‌ కమిటీ ఆమోదముద్ర వేసింది. ఐదేళ్లుగా నిలిచిపోయిన ఇరుదేశాల మధ్య ప్రతినిధుల స్థాయి సరిహద్దు చర్చలు తిరిగి ప్రారంభమైన ఒకరోజు తర్వాత ఈ విధంగా మ్యాప్‌ను చైనా విడుదల చేయడం దాని నక్కజిత్తుల వ్యవహారశైలికి నిదర్శనం. ముఖ్యంగా ఆక్సాయ్‌ చిన్‌ ప్రాంతంలో తన నియంత్రణను క్రమంగా పెంచు కుంటూ వస్తున్నదనేది ఈ చర్యద్వారా స్పష్టమవుతోంది.**

ఇకముందు దౌత్యచర్చల్లో భారత్‌ ఈ ప్రాంతాలను తనవిగా చెప్పుకోవడానికి వీల్లేని విధంగా చైనా ఈ విధంగా వ్యవహరిస్తోంది. ఈవిధంగా ఆక్సాయ్‌చిన్‌ ప్రాంతంపై పాలనాపరంగా పూర్తి పట్టును సాధించాలన్నది చైనా వ్యూహం. ఈ ప్రాంతంలో రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడమే కాదు, పీపుల్స్‌ లిబరేషన్‌ ఆర్మీ తేలిగ్గా ఎక్కడికైనా చేరుకునేందుకు వీలుగా వీటి నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నది ఉపగ్రహ చిత్రాల ద్వారా స్పష్టమవు తోంది. ఈ నేపథ్యంలో భారత్‌ నిరసనలకే పరిమితం కావడం వల్ల ప్రయోజనం ఉండటం లేదు. చైనా తన పని తాను కానిచ్చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పనులను ఆపేవిధంగా భారత్‌ చర్యలు తీసుకుంటే తప్ప చైనాను అడ్డుకోవడం కష్టం. చర్యలు తీసుకోవడమంటే సంఘర్షణకు దిగడమే! ఇక్కడ చైనా, ఒకపక్క ప్రత్యక్ష సైనిక సంఘర్షణను నిలిపేస్తున్నట్టు కనిపిస్తూనే, సరిహద్దు వివాదంపై ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన అంగీకారానికి రాకుండా ''ఫ్రోజెన్‌ కాన్‌ఫ్లిక్ట్‌'' (స్తంభిత సంఘర్షణ) వైఖరిని అనుసరి స్తోంది. ఎట్లా అంటే వివాదాస్పద ప్రాంతాలను తమవిగా మ్యాపుల్లో చూపడం లేదా తమ దేశపు పేర్లు పెట్టడం, గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు చేపట్టడం ఇతరదేశాల భూభాగాలను కబ్జా చేయడానికి చైనా అనుసరిస్తున్న విధానం. పంచశీల సిద్ధాంతం నేపథ్యంలో నాటి ప్రధాని నెహ్రూ చైనాను అతిగా నమ్మిన ఫలితంగా 1962లో ఆకస్మిక దాడికి పాల్పడి మన భూభాగాలను ఆక్రమించుకోవడం ఈ వ్యూహంలో భాగమే. అప్పటినుంచి భారత్‌-చైనాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేదు.

**ఫలితమివ్వని భారత్‌ నిరసనలు**

లద్దాక్‌ చైనా అక్రమ ఆక్రమణలను భారత్‌ ఎన్నడూ ఆమోదించలేదు. ఈ ప్రాంతంపై సార్వభౌమాధికారం తమదేనని భారత్‌ నొక్కి చెప్పడమే కాదు, బలవంతంగా, చట్టవిరుద్ధమైన రీతిలో చైనా ఆక్రమించుకున్న ఈ ప్రాంతాన్ని ఆ దేశానికి చెందినదిగా తామెన్నడూ అంగీకరించలేదని మన విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. జిన్‌ జియాంగ్‌ యూఘిర్‌ స్వతంత్ర పాలిత ప్రాంతంలో 'హియాన్‌' 'హెకాంగ్‌' పేరుతో రెండు కౌంటీలు ఏర్పాటయ్యాయి. భారత్‌కు చెందిన కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్‌లోని కొన్ని భాగాలను కలుపుకొని ఈ రెండు కౌంటీలకు చెందినవిగా చూపుతూ చైనా ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. భారత్‌కు చెందిన ఆక్సాయ్‌చిన్‌ ప్రాంతాన్ని 1950లో చైనా అక్రమంగా ఆక్రమించింది. 1962లో ఆక్సాయ్‌చిన్‌ పశ్చిమ కొసన రెండు దేశాల మధ్య భీషణ యుద్ధం జరిగింది.

తాజాగా రెండు దేశాల మధ్య సంఘర్షణకు డెప్సాంగ్‌ కేంద్రంగా మారింది. ఇది ఆక్సాయ్‌ చిన్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అతిపెద్ద డ్యామ్‌ నిర్మించాలన్నది చైనా వ్యూహం. 2024, డిసెంబర్‌ 25న చైనా ఒక ప్రకటన చేస్తూ 137 బిలియన్‌ డాలర్ల (ఒక ట్రిలియన్‌ యువాన్లు) వ్యయంతో హిమాలయ ప్రాంతాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌ను నిర్మించబోతున్నట్టు వెల్లడించింది. ప్రస్తుతం చైనాలో అతిపెద్ద డ్యామ్‌గా పరిగణిస్తున్న త్రీ గోర్జెస్‌ డ్యామ్‌ కంటే కూడా ఇది పెద్దది. దీన్ని యర్లాంగ్‌ సాంగ్‌పో నది (బ్రహ్మ పుత్ర)పై టిబెట్‌ స్వతంత్ర పాలిత ప్రాంతంలో నిర్మించబోతున్నట్టు చైనాకు చెందిన అధికారవార్తా సంస్థ జిన్హువా




తెలిపింది. ఈ నిర్మాణం వల్ల అరుణాచల్ ప్రదేశ్, అస్సాం ప్రాంతాల్లో పర్యావరణపరమైన సమస్యలతో పాటు బంగ్లాదేశ్ కూడా ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌గా చెబుతున్న చైనా దీని నిర్మాణాన్ని బ్రహ్మపుత్ర నది అరుణాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించడానికి ముందు 'యు'టర్న్ (పూర్తి వంపు) తిరిగే ప్రదేశంలో చేపట్టబోతున్నది. ఈ డ్యామ్ నిర్మాణం వల్ల బ్రహ్మపుత్ర నదీజలాలపై చైనాకు పూర్తి నియంత్రణ వస్తుంది. ఫలితంగా దిగువన ఉన్న అరుణాచల్ ప్రదేశ్, అస్సాంలకు ఆకస్మిక వరదముప్పు ఎల్లప్పుడూ పొంచి ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే ఇదొక 'నీటి బాంబ్'! వర్షాలు లేని సమయంలో దిగువకు నీటిని వదలదు. వరదల కాలంలో ఒకేసారి నీటిని విడుదల చేయడం వల్ల దిగువ ప్రాంతాలు కొట్టుకుపోతాయి. అంతేకాదు మన దేశంపై కక్ష తీర్చుకోవాలనుకున్నప్పుడు కూడా, మామూలు రోజుల్లో కూడా డ్యామ్‌లో నిల్వవున్న నీటిని ఒకేసారి దిగువకు వదిలినా వరదముప్పు తప్పదు.

**చైనా బుకాయింపులు**

అయితే ఈవిధంగా బ్రహ్మపుత్ర నదిపై మెగా ప్రాజెక్టుల నిర్మాణం చేయడం తగదంటూ ఎప్పటి కప్పుడు భారత్ దౌత్య మార్గాల ద్వారా స్పష్టం చేస్తూ వస్తోంది. ఈవిధంగా ఎగువ బ్రహ్మపుత్ర ప్రాంతంలో చైనావైపు మెగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం వల్ల దిగువ పరీవాహక ప్రాంతంలోని భారత్, బంగ్లాదేశ్‌లకు ఇబ్బందులు కలుగుతాయని కూడా ఎప్పటికప్పుడు చైనాకు తెలుపుతోంది. అంతేకాదు బ్రహ్మపుత్ర నది పరీవాహక ప్రాంతానికి దిగువన ఉన్న దేశంగా తనకు కొన్ని హక్కులుంటాయని ఈ నేపథ్యంలో ఒకవేళ చైనా ఖాతరు చేయకపోతే, అందుకు తగినవిధంగా వ్యవహరించే హక్కులను వినియోగించుకుంటామని భారత్ హెచ్చరిస్తోంది. కానీ తాము చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణంవల్ల దిగువ దేశాలకు ఎటువంటి నష్టం వాటిల్లదని చెబుతూ భారత్ లేవనెత్తుతున్న అభ్యంతరాలను తక్కువగా చూపడానికి చైనా ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా రెండు టెక్టానిక్ ఫలకాలు కలిసే హిమాలయ ప్రాంతంలోని ఈ ప్రదేశంలో భూకంపాలు అధికంగా ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ఇక్కడ డ్యాం నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నకు చైనా విదేశాంగశాఖ ప్రతినిధి మావో నింగ్ సమాధాన మిస్తూ, ఈ ప్రాంతంలో గత పదేళ్లుగా లోతైన అధ్యయనాలు చేసిన తర్వాతనే ఏ ప్రమాదం లేదని నిర్ధారణకు వచ్చాక డ్యాం నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పడం బుకాయింపు తప్ప మరోటి కాదు. భారత్, బంగ్లాదేశ్‌లకు ఈ నిర్మాణం వల్ల ఎటువంటి ప్రమాదం ఉండబోదని పైకి నంగనాచి కబుర్లు చెబుతున్నప్పటికీ దాని అంతర్గత ఆలోచన మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. దాని వ్యవహారశైలి తెలిసిన ఎవరికైనా ఇందులో దాగిన కుచ్చిత నీతి ఇట్టే అర్థమవుతుంది.

**ద్వైపాక్షిక సంబంధాలకు విఘాతం**

నిజం చెప్పాలంటే లద్దాక్‌లో ఆక్రమించిన ప్రాంతంలో మెగా డ్యామ్‌ను నిర్మించడానికి చైనా నిర్ణయించడం ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మళ్లీ విఘాతం కలిగించే యత్నమే! సరిగ్గా రెండు నెలల క్రితం రెండు దేశాలు వాస్తవాధీన రేఖ వెంట సైన్యాలను ఉపసంహరించాలని అంగీకారానికి వచ్చాయి. తర్వాతి కాలంలో క్రమంగా అన్ని పరిస్థితులు మామూలుగా మారిపోతున్నాయన్న అభిప్రాయాన్ని కలిగించే విధంగా చైనా వ్యవహరించింది. ముఖ్యంగా భారత్‌తో ఇప్పుడు వాణిజ్యం ముఖ్యం. అమెరికా నుంచి ఆంక్షలు, ఆ దేశంతో వ్యాపారం దెబ్బతినే పరిస్థితి నెలకొనడంతో ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్ ఇండియాతో ఘర్షణాత్మక వైఖరి తనకే నష్టమని గ్రహించి సైన్యం ఉపసంహరణకు అంగీకరించింది తప్ప చైనాలో నిజమైన చిత్తశుద్ధి లేదన్న సంగతి మరోసారి స్పష్టమైంది. సరిహద్దు వద్ద నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయే ప్రక్రియ కొనసాగుతున్నదన్న అభిప్రాయంతో భారత్ ఉంది. కానీ చైనా వ్యవహార శైలి పరిస్థితిని మరింత సంక్లిష్టం చేయడానికే ముందుకెళుతున్నట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే చైనా నిర్మించబోయే అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు వల్ల దిగువన ఇండియా, బంగ్లాదేశ్‌లకు చెందిన మిలియన్ల కొద్దీ ప్రజలపై తీవ్ర ప్రతికూల ప్రభావం కలిగిస్తుందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఇందుకోసమే భారత్ మొదట్నుంచీ సంబంధాల విషయంలో పారదర్శకత అవసరమని పదేపదే మొత్తుకుంటోంది. పర్యావరణవేత్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న తరుణంలో చైనా ప్రతినిధి డ్యాం వల్ల ఏవిధమైన ప్రమాదం రాదని చెప్పడం హాస్యాస్పదం. హిమాలయాలు భౌగోళికంగా సున్నిత ప్రదేశాలు కావడంవల్ల తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయన్నది అందరికీ తెలిసిన విషయమే.



రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్యకు ఇంకా పరిష్కారం లభించనప్పుడు, తాను ఆక్రమించిన లద్దాక్ భూభాగాలను కలుపుకొని రెండు కౌంటీలను ఏర్పాటు చేయడం చైనా దుందుడుకు చర్య కాకపోతే మరేంటి? దశాబ్దాలుగా లద్దాక్ ప్రాంతంలో సరిహద్దు సమస్యకు పరిష్కారం దొరకలేదు. ప్రస్తుతం చైనా వ్యవహారశైలి, భారత్ అభిప్రాయానికి విలువనివ్వడం లేదని స్పష్టం చేస్తున్నది. తన సైన్యాన్ని ఆధునీకరించడం, అసాల్ట్ వెహికిల్స్, స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసుకుంటున్నామన్న ధైర్యంతోనే చైనా ఈవిధంగా వ్యవహరిస్తున్నదని భావించాలి. ఈ నేపథ్యంలో పెదవులపై నవ్వును, నొసటిపై వెక్కిరింతను ప్రదర్శించే చైనా గుంటనక్క వ్యవహారశైలిపై భారత్ ఒక స్పష్టమైన వైఖరిని అవలంబించక తప్పదు. నెహ్రూ కాలం నుంచే చైనా ద్వంద్వ వైఖరితో మనదేశాన్ని ఎప్పటికప్పుడు వంచిస్తూనే ఉంది. ఈ వంచనకు ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఇదిలావుండగా కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకుడు పవన్ ఖేరా చైనా వైఖరిని తీవ్రంగా తప్పుపట్టడమే కాదు, కేవలం దౌత్యపరంగా నిరసనలకే పరిమితం కావడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండబోదని, అంతకు మించి కఠినచర్యలు తీసుకోవాలని కోరడం సహేతుకమైనప్పటికీ, కాంగ్రెస్ అధినాయకత్వానికి చైనా పట్ల ఉన్న సానుకూల వైఖరికి ఆయన ఏం సమాధానం చెబుతారు? తన విదేశాంగ విధాన వైఫల్యం కారణంగానే పాకిస్తాన్, చైనాలతో మనకు ఇప్పటికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న సంగతిని కాంగ్రెస్ మరచిపోకూడదు.

**సంఘర్షణ-సహకారం**

చారిత్రకంగా పరిశీలిస్తే ఇరుదేశాల మధ్య సంబంధాలు సంఘర్షణ, సహకారం అనే ఒక సంక్లిష్ట విధానంలో కొనసాగుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ప్రాదేశిక వివాదాలు, సైనిక సంఘర్షణలు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. నిరంతరం కొనసాగించిన దౌత్యపరమైన చర్చల ఫలితంగా వాస్తవాధీన రేఖ నుంచి రెండు దేశాలు సైనికులను ఉపసంహరించుకోవడానికి గత ఏడాది అక్టోబర్ నెలలో అంగీకరించడం, దాన్ని అమలు జరగడంతో సంబంధాలు మెరుగయ్యాయన్న వాతావరణం కనిపించింది. దీనివల్ల గత నాలుగేళ్లుగా సంబంధాల్లో కొనసాగుతున్న ప్రతిష్టంభనకు ఒక పరిష్కారం లభించిందన్న అభిప్రాయం ఏర్పడింది.

2019 తర్వాత తొలి సారి 2014లో రష్యాలోని కజాన్‌లో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమై, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఆర్థికంగా ఒకరిపై మరొకరు ఆధార పడివున్న సంగతి ఇరుదేశాల నేతలు గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. తయారీ రంగానికి కావలసిన ఎలక్ట్రానిక్ వస్తువులపై భారత్ చైనాపై అధికంగా ఆధారపడుతోంది. ఇదే సమయంలో చైనా మనదేశాన్ని అతిపెద్ద మార్కెట్‌గా పరిగణిస్తోంది. భౌగోళిక, సైనిక పరంగా ఎన్ని సమస్యలున్నా, పైరెండు అంశాలు ఇరుదేశాల మధ్య సంబంధాలు కొనసాగడానికి ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. అంతేకాదు భౌగోళిక వాణిజ్యంలో అమెరికా-చైనాల మధ్య నెలకొన్న సంఘర్షణాత్మక వైఖరి నేపథ్యంలో చైనా మనదేశ మార్కెట్‌ను విస్మరించలేని పరిస్థితి నెలకొంది.

తాజాగా అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, భారత్- చైనాల మధ్య సంబంధాలు ఇబ్బందులకు లోనయ్యే అవకాశమున్న నేపథ్యంలో భారత్ సమతుల్యంగా జాగరూకతతో ఈ రెండు దేశాలతో దౌత్యనీతిని నెరపాల్సిన అవసరం ఏర్పడింది. దక్షిణాసియాలో ముఖ్యంగా భూటాన్‌తో పాటు ఇతర ప్రాంతీయ హాట్‌స్పాట్‌లు ఇరుదేశాల దౌత్య సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపక మానవు. ఇప్పుడు లద్దాక్‌లో తాను ఆక్రమించిన భూభాగాలతో కలిపి కౌంటీలను ఏర్పాటుచేసి, దీనికి సంబంధించిన మ్యాప్‌ను విడుదల చేయడం, బ్రహ్మపుత్ర నదిపై అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో అతిపెద్ద డ్యాం నిర్మాణం చేపట్టాలని చైనా తీసుకున్న తాజా నిర్ణయం కచ్చితంగా రెండు దేశాల సంబంధాలను దెబ్బతీయక మానదు. చారిత్రకంగా ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఒకవైపు, ఆర్థిక సంబంధాలు, పరస్పర ప్రయోజనాలు మరోవైపు, భౌగోళిక-సైనిక సంఘర్షణలు మరోవైపు ఇరుదేశాల సంబంధాలను శాసిస్తున్నాయనడంలో సందేహం లేదు.



తాజాగా అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, భారత్- చైనాల మధ్య సంబంధాలు ఇబ్బందులకు లోనయ్యే అవకాశమున్న నేపథ్యంలో భారత్ సమతుల్యంగా జాగరూకతతో ఈ రెండు దేశాలతో దౌత్యనీతిని నెరపాల్సిన అవసరం ఏర్పడింది.

**గుంటనక్క వ్యవహారశైలి**

చైనా గుంటనక్క వ్యవహారశైలి అది టిబెట్‌ను స్వాధీనం చేసుకున్న దగ్గరి నుంచి మనకు బాగా అనుభవంలోకి వస్తున్నదే. కడుపులో విషం దాచుకొని పైకి ఏమీ ఎరగనట్టు నటించే ఆ దేశ కమ్యూనిస్టు నాయకులకు ఇప్పటికీ భూకాంక్ష వీడకపోవడం వారి ప్రాచీన, మధ్యయుగాల ఆలోచనా సరళికి నిక్కచ్చి నిదర్శనం. వారి ఈ కుత్సిత వైఖరి కారణంగానే చుట్టుపక్కల 13 దేశాలతో చైనాకు శత్రుత్వం ఏర్పడింది. కమ్యూనిస్టు పాలన వచ్చిన తర్వాత చైనాను ఏ దేశం నమ్మే పరిస్థితిలేదు. వారి విధానాలే అటువంటివి! ప్రపంచంలో నేడు చైనాకు విశ్వసనీయ మిత్రుడుగా వ్యవహరించే దేశం ఏదైనా ఉన్నదా అంటే భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. ఎంతసేపూ ఒక దేశాన్ని ఇబ్బందిపెట్టి తాను లాభపడదామన్న ఆలోచనే తప్ప, పరస్పర సహకారంతో విజయపథంలో ముందుకెళదామన్న ఉద్దేశం కమ్యూనిస్టు పాలకులకు ఉండదు! కాలాన్ని బట్టి విధానాలను మార్చుకునే దేశాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నది చరిత్ర చెబుతున్న సత్యం! చైనా విషయంలో ఇదే జరిగింది. మూర్ఖపు పిడివాదపు కోరలనుంచి మార్కెట్ ఎకానమీకి మారినప్పుడే దాని అభివృద్ధి శరవేగంగా జరిగింది. అమెరికా నేతృత్వంలోని పాశ్చాత్య దేశాల వెన్నుదన్నుతో ప్రపంచ తయారీకేంద్రంగా ఎదిగింది. అయినప్పటికీ ప్రపంచ మార్కెట్లను గుప్పిట్లో పెట్టుకొని, ఆర్థిక దన్నుతో చుట్టుపక్కల దేశాలను బెదిరించి పబ్బం గడుపుకోవడం ప్రస్తుతం చైనా అనుసరిస్తున్న రాజనీతి! ఇటువంటి నైజంవల్ల సైద్ధాంతికంగా కమ్యూనిజాన్ని అనుసరించే రష్యా కూడా చైనాను పూర్తిగా నమ్మదు! ఎందుకంటే చైనా బుద్ధే అంత!

**– విఠల్‌రావు**



తెలంగాణ రాజకీయ యవనికపై పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా పరిస్థితులు, పాలనాతీరు మారడం లేదన్న విమర్శలు సర్వసాధారణ మైపోయాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ అయినా, పాలనా పగ్గాలు చేపట్టి యేడాది పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనా తీరులోను మార్పురావడం లేదన్న విశ్లేషణలు చుట్టుముడుతున్నాయి.

# 'యూ టర్న్'

సాధారణంగా ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకే నిర్ణయాధికారం, పరిణామాలపై బాధ్యత ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. వ్యక్తులు కాకుండా, వ్యవస్థల కేంద్రీకృతంగానే ప్రభుత్వాల పాలన సాగుతుందన్నది ఓ ఆనవాయితీ. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో పార్టీలు, వ్యవస్థలు కాకుండా, వ్యక్తి ప్రాధాన్యంగా పాలన సాగుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ ఇదే పరిస్థితి. రెండుసార్లు బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినప్పటికీ కేవలం కల్వకుంట్ల చంద్రశేఖరరావు కేంద్రంగానే పాలన సాగింది. మరో నాయకుడికి అసలు ప్రాధాన్యమే లేదు. ఎవరని లెక్క చేయకుండానే పాలన సాగిందన్నది అందరికీ తెలిసిందే. ఒకరకంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో తెలంగాణలో రాచరిక, నియంతృత్వ పాలన సాగిందన్నది విపక్షాల ఆరోపణలే కాదు... విశ్లేషకులు మాట కూడా. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యేడాది గడిచింది. వాస్తవానికి ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుందంటారు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. వ్యక్తి కేంద్రంగానే పాలన సాగుతోందన్న విశ్లేషణలు సాగుతున్నాయి. రేవంత్‌రెడ్డి అంతా తానే అన్నట్లుగా, తన నిర్ణయాలనే అమలు చేస్తున్నారని, మంత్రులకు కూడా అంతగా ప్రాధాన్యం లేదంటున్నారు. అయితే, నిర్ణయాల్లో అయినా ప్రామాణికత పాటించడం లేదన్న విమర్శలున్నాయి.

ఇప్పుడు రాష్ట్రంలో సమకాలీన పరిస్థితులు చూస్తే..సినిమా వాళ్లకు సంబంధించి ప్రభుత్వంతో పంచాయతీ ఏర్పడింది. పుష్ప–2 సినిమా బెనిఫిట్ షోలో తొక్కిసలాటకు సంబంధించి సర్కారు వర్సెస్ సినిమా వాళ్లు అన్నంతగా దాదాపు పక్షం రోజుల పాటు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఏకంగా రాష్ట్రంలో బెనిఫిట్ షోలు, సినిమా టికెట్ల పెంపు అంశాలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. అలాంటివేవీ ఇకపై తెలంగాణలో ఉండబోవని మంత్రులు ప్రకటించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. చెప్పడమే కాదు.. ఏకంగా అసెంబ్లీలోనే ఈ ప్రకటన చేశారు. చివరకు టాలీవుడ్ అంతా వచ్చి ప్రభుత్వ పెద్దలను కలిసిన సమయంలో కూడా రేవంత్‌రెడ్డి ఇదే నిర్ణయం ఫైనల్ అని తేల్చి చెప్పేశారు. తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచడాలు ఉండబోవని కుండ బద్దలుకొట్టేశారు. కానీ, ఆ నిర్ణయానికి ఇచ్చిన మాటపై కనీసం పదిహేనురోజులు కూడా ఉండలేకపోయారు. సంక్రాంతి సినిమాల విషయంలో యూటర్న్ తీసుకున్నారు.

భారీగా విధాన నిర్ణయాల ప్రకటనలు చేయడం, ఆ తర్వాత కొద్ది రోజులకే వెనకడుగు వేయడం, యూటర్న్ తీసుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాటిగా మారుతూ వస్తోంది. పుష్ప–2 సినిమా విడుదల సమయంలో తొక్కిసలాట జరిగిన అనంతరం 'ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. అదనపు షోలు ఉండవు. టిక్కెట్ ధరలు పెంచబోం' అంటూ రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగ గంభీరంగా ప్రకటించారు. తాను సీఎం సీటులో ఉన్నంత కాలం తెలం గాణలో బెనిఫిట్ షోలకు అనుమతివ్వబోమని, టికెట్ ధరల పెంపునకు కూడా అనుతివ్వబోమన్ని అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. ఆ తర్వాత సినీ పెద్దలతో జరిగిన సమావేశంలో కూడా అదే నిర్ణయాన్ని చెప్పారు. టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చే ప్రస్తే లేదన్నారు. కానీ ఇప్పుడు గేమ్ ఛేంజర్ విషయంలో మనసు మార్చుకోవడంతో ఈ అంశం కీలకంగా మారింది.

ఇప్పుడు.. రామ్‌చరణ్ హీరోగా, దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్' సినిమా బెనిఫిట్ షోలకు, అదనపు షోలకు, టిక్కెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు ఏకంగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలకు విలువ లేకుండా అయింది. అంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు రాష్ట్ర ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుకు లొంగిపోయారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

దీంతో సినిమా టికెట్స్ విషయంలో రేవంత్ రెడ్డి సర్కారుకు వచ్చిన సానుకూల వాతావరణం అంతా ఒక్కసారిగా తుడిచిపెట్టుకు పోయినట్లు అయింది. సినిమా విడుదల అయిన రోజు ఏకంగా ఆరు షోలకు అనుమతి ఇచ్చింది. 10వ తేదీ ఉదయం 4 గంటల నుంచి బెనిఫిట్‌షోలు ప్రదర్శించేందుకు, ఆ రోజు 6షోలు, 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఐదు షోలు ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. అంతేకాదు, 10వ తేదీన అదనంగా మల్టీప్లెక్స్‌లో

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త పగడాల రుతుపర్ణయ్య డిసెంబర్ 24,2024న రేణిగుంట సమీపంలోని సూర్యనారాయణపురంలో (తిరుపతిజిల్లా) స్వర్గస్తులైనారు. ముఖ్యశిక్షక్ నుంచి జిల్లాస్థాయి వరకు అనేక బాధ్యతలు నిర్వహించారు. వారి మృతికి సంతాపసూచకంగా జనవరి11, 2025న తిరుపతిలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో శ్రద్ధాంజలి సభ జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, పనిచేసిన సహచర కార్యకర్తలు, సంఘ పనిలో వారితో కలిగిన ప్రేరణాదాయక అనుభవాలను స్మరించుకున్నారు.

పగడాల రుతుపర్ణయ్య 1939 జూలైలో జన్మించారు. 1957 నుంచి స్వయంసేవక్. ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. రేణిగుంట సమీపంలోని సూర్యనారాయణపురం కాటన్ మిల్లులో కార్మికుడిగా పనిచేసేవారు. అదే సమయంలో తమిళనాడు నుండి జయరాం అనే స్వయంసేవక్ కూడా అదే కాటన్‌మిల్లులో చేరారు. వారి మధ్య



# సర్కార్

రూ. 150,సింగిల్ స్క్రీన్లలో రూ. 100 పెంచుకోవచ్చని, అలాగే, 11వ తేదీనుంచి 19వ తేదీవరకు మల్టీప్లెక్సుల్లో రూ. 100, సింగిల్ స్క్రీన్లలో రూ. 50 టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది.

దీనిని బట్టి చూస్తే గేమ్ ఛేంజర్ సినిమాకు అదనపు బెనిఫిట్‌షోలు మాత్రమే లేవు. అది కూడా తొలిరోజు ఒక బెనిఫిట్ షో ఉంది. టికెట్ల పెంపు అనుమతి ఉంది. అంటే.. ప్రభుత్వం మాటలకు, చేతలకు అసలు పొంతన లేదన్నది స్పష్ట మవుతోంది. ప్రభుత్వ నిర్ణయాలు కూడా కేవలం ప్రకటనలు, పొలిటికల్ హైప్ క్రియేట్ చేసేందుకే పరిమితమన్నది తేలిపోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రేవంత్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ప్రతిజ్ఞలు, ఇచ్చిన ప్రకటనలు వట్టి బూటకమేనా? అని నెటిజన్లు మండిపడుతున్నారు.

అత్యున్నతమైన అసెంబ్లీకి కూడా గౌరవం లేదా? చట్టసభకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చే విలువ ఇదేనా? అన్న విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది సరే.. మాట తప్పింది అది కూడా సరే.. మరి.. సంక్రాంతికి విడుదలయ్యే అన్ని సినిమాలకూ ఇది వర్తింపజేయాలి కదా అన్న వాదనలు రేకెత్తుతున్నాయి. మిగతా సినిమాలకు ఇవ్వకుండా కేవలం దిల్‌రాజు సినిమా ఒక్కదానికే ఈ వెసులుబాటు ఇవ్వడం కూడా విమర్శలకు కారణమవు తోంది. దీనివెనుక క్విడ్‌ప్రో కో ఉందన్న ఆరోపణలు విపక్షాల నుంచి వస్తున్నాయి. ఆ సినిమా నిర్మాత దిల్‌రాజు ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఉన్నారని, ఆయనకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం నేరం కాదా? అని సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

ఇక, రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై న్యాయస్థానం కూడా మొట్టి కాయ వేసింది. రాజకీయ ప్రకటనలకు ఎలా ఉన్నా.. బెనిఫిట్‌షోలకు అర్ధరాత్రి ప్రదర్శనలకు అనుమతులు ఇవ్వడంపై మండిపడింది. పడుకోవాల్సిన సమయంలో సినిమాలేంటి? అని ప్రశ్నించింది. అర్ధరాత్రి దాటిన తర్వాత అందరూ పడుకోవాల్సిన సమయంలో రాత్రి రెండు గంటలకు పిల్లలను పేరెంట్స్ రోడ్లపైకి ఎలా పంపిస్తారని కోర్టు నిలదీసింది. వాళ్ల స్థానంలో మీరుంటే ఇలాగే చేస్తారా? అని ప్రశ్నించింది.

గేమ్ చేంజర్ సినిమాకు ఇచ్చిన బెనిఫిట్‌షో అనుమతులపై పునఃసమీక్షించాలని ఆదేశించింది. గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై పునఃసమీక్షించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏ నిబంధన ప్రకారం టికెట్ రేట్లు పెంచారో పేర్కొనలేదని తెలిపింది. రాత్రి పడుకోవాల్సిన టైమ్‌లో సినిమాలేంటని ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘిస్తే రాత్రి 11 గంటల తర్వాత థియేటర్లు, పబ్‌లు మూసివేతకు ఆదేశాలిస్తామని హెచ్చరించింది. తెల్లవారు జామున షోలకు అనుమతించరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు, టికెట్ ధరలను పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో మూడు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన న్యాయస్థానం అదనపు షోల పేరుతో ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడాన్ని తప్పుబట్టింది. బెనిఫిట్ షోలకు ప్రభుత్వం.. పరోక్షంగా పర్మిషన్ ఇచ్చిందని ఆక్షేపించింది. "రాత్రి పడుకోవాల్సిన టైమ్?లో సినిమాలు ఏంటి? అర్ధరాత్రి 2 గంటలు దాటిన తర్వాత పిల్లలను రోడ్లపై తిరగడానికి తల్లిదండ్రులు ఎలా అనుమతిస్తారు? 16 ఏండ్లలోపు వారికి అర్ధరాత్రి దాటాక సినిమాలు, పబ్‌ల్లోకి అనుమతించరాదని ఉత్తర్వులివ్వాల్సి ఉంటుంది"అని న్యాయమూర్తి హెచ్చరించారు.

**సుజాత గోపగోని,**
**6302164068, సీనియర్ జర్నలిస్ట్**



# నిబద్ధతకు మారుపేరు రుతుపర్ణయ్య

**సంస్మరణ సభలో వక్తలు**

కాటన్ మిల్లు మూత పడిన తరువాత సంఘ పెద్దల కోరిక మేరకు తిరుపతిజిల్లా కార్యాలయ ప్రముఖ్‌గా అనేక సంవత్సరాలు పనిచేసారు. సంఘ కార్యకర్తగా ప్రభావవంతంగా పని చేయడానికి చదువు, ఆర్థిక స్థోమత ముఖ్యం కాదు, సంఘం,దేశం పట్ల సమర్పిత భావం ముఖ్యం అనే సూత్రానికి ప్రత్యక్ష ఉదాహరణ రుతుపర్ణయ్య. సంఘ శిబిరాలలోగానీ, ప్రయాణంలో రేణిగుంట రైల్వేస్టేషన్‌లోగానీ, గురూజీని కలిసినపుడు గురూజీనే ముందుగా వీరిని పేరు పెట్టి పిలుస్తూ రుతుపర్ణస్య రాజర్షి కీర్తినం కలి నాశనమ్ అని స్మరించు కునేవారు.

ఎంతో ఆత్మీయత ఉండేది. వీరి మధ్య 20 సంవత్సరాల తేడా ఉంది. 365 రోజులూ శాఖ నడిచేది.

కాటన్ మిల్లు కార్మికులతో సాయంత్రం శాఖ ప్రారంభించి ముఖ్య శిక్షక్‌గా రుతుపర్ణయ్య, శాఖ కార్యవాహ్‌గా జయరాం వ్యవహరించారు. వీరిద్దరూ సాధారణ కార్మికులే అయినా మిల్లు ఎండి వద్దకు వెళ్లి మాట్లాడగలిగే శక్తి ఉండేది. ఇద్దరివి సంఘ సమర్పిత కుటుంబాలు. ఈ శాఖ ద్వారా అనేకమంది గృహస్థ కార్యకర్తలు తయారవడమే కాకుండా ప్రచారకులను కూడా తీర్చిదిద్దగలిగిన సంఘ కార్యశిల్పి రుతుపర్ణయ్య.

సంఘం, సంఘ క్రమశిక్షణ రుతుపర్ణయ్యలో ఎంత గాఢంగా నిక్షిప్తమయి ఉండేదో తెలిపే ఘటన ఒకటి ఉంది. కాటన్‌మిల్లు స్వయంసేవకులతో ఒకసారి పరమాచార్య దర్శనానికి కంచి వెళ్లారాయన. స్వామీజీతో స్వయంసేవకులమని పరిచయం చేసుకున్నారు వీరు. పరమాచార్య ఆనందపడుతూనే ఒక ప్రశ్న వేశారు. నిజానికి పరీక్ష పెట్టారు. ఈ గొప్ప పీఠానికి జగద్గురువును కదా! నేనేమైనా చెపితే వింటారా? లేక సర్‌సంఘ చాలక్‌గారి మాట వింటారా? అని ప్రశ్నించారు పరమాచార్య. సమాధానం కష్టమే. మౌనంగా ఉండిపోయారు రుతుపర్ణయ్య. 'నాకు తెలుసు, మీకు సర్‌సంఘచాలక్‌గారి మాట శిరోధార్యం' అని మరింత ఆనందంగా చెప్పారు పరమాచార్య.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ ప్రాంత సంఘచాలక్ ఎమ్.సుందరమూర్తి, తిరుపతి విభాగ్ ప్రచారక్ మల్లికార్జున, జాగృతి అసోసియేట్ ఎడిటర్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ★

జనవరి 5న విజయవాడ హైందవ శంఖారావం చాలా ప్రత్యేకతలను సంతరించుకుంది. హిందూ సంస్థలు, సమాజం కంటే ఇతరులే ఈ సమ్మేళనం గురించి విశేషంగా చెబుతున్నారు. అనూహ్యమని చాలా వెబ్ చానళ్లు వ్యాఖ్యానించాయి కూడా. స్వాములు, సాధు సంతులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇచ్చిన సందేశాలు జనంలోకి చాలా వేగంగా వెళ్లాయి కూడా. అందులో కీలకమైనది హైందవ శంఖారావం డిక్లరేషన్. తొమ్మిది అంశాలతో ఉన్న ఈ డిక్లరేషన్ హిందూధర్మ పరిరక్షణకు, ఆలయాల రక్షణకు మరొక అడుగు వేయించగలదనే చాలామంది విశ్వసిస్తున్నారు. మన దీక్ష ఆలయాలకు రక్ష అన్న నినాదంతో ఈ సమ్మేళనం జరిగింది.హిందూ సమాజంపై దాడులు, అణచివేతలు తొలగించాలనేవే డిక్లరేషన్‌లోని అంశాలు.



# హైందవ శంఖారావం డిక్లరేషన్

హైందవ శంఖారావం సభలో విశ్వహిందూ పరిషత్ ప్రకటించిన డిక్లరేషన్ హిందువుల గుండె చప్పుడును ప్రతిధ్వనిస్తోంది. వందల ఏళ్ల తరబడి ముస్లిం, క్రైస్తవ రాజ్యాల పాలనలో హిందూ ధర్మంపై దాడులు జరగడం, ఆలయాలను ధ్వంసం చేయడం, సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించడం, బలవంతపు మత మార్పిడికై వేధింపులు, దాడులు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన సంఘటనలు మనల్ని ఇప్పటికీ బాధిస్తున్నాయి. వాటిని తట్టుకుని నిలబడిన హిందువులు తమ మతాన్ని కాపాడుకున్నారు. కాని ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చినా ప్రభుత్వాలు తీరు మారలేదు. హిందూ ప్రార్థనా మందిరాలు, సంస్థలను ఆదాయ వనరుగా చూస్తున్నాయి. వాటిని పాలకమండళ్ల పేరుతో గుప్పిట్లో పెట్టుకుని దోపిడి చేయడం 75 ఏళ్లుగా చూస్తున్నాం. ప్రార్థనామందిరాలపై ప్రభుత్వ పెత్తనం వల్ల అణచివేతకు గురౌతున్న హిందూ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇక ఈ చర్యలు ఎట్టి పరిస్థితుల్లో కొనసాగరాదని కేసరపల్లి హైందవ శంఖారావం సభలో ఆగ్రహ రూపంలో వెలి బుచ్చాయి. ప్రభుత్వానికి తమ డిమాండ్లను డిక్లరేషన్ రూపంలో ప్రకటించాయి.

**డిక్లరేషన్‌లోని అంశాలివే :**

దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించేలా చట్ట సవరణ చేయాలి. హిందూ సమాజం, ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి. – హిందువుల పండగలపై ఆంక్షలు, ఆర్థిక భారాలు విధించకూడదు– ఆలయాల్లో , పాలక మండళ్లలో అన్య మతస్థులను తొలగించాలి– ధర్మకర్తల మండళ్లలో రాజకీయాలకు అతీతంగా ధార్మికభావాలు ఉన్నవారినే నియమించాలి– అన్యాక్రాంతమైన ఆలయాల ఆస్తులు, భూములను స్వాధీనం చేసుకోవాలి, తిరిగి ఆలయాలకు అప్పగించాలి– ఆలయాలకు వచ్చే ఆదాయాన్ని హిందూ ధర్మ ప్రచారానికి, సేవా కార్యక్రమాలకే వినియోగించాలి. పూజ, ప్రసాద కైంకర్యాలను అత్యంత నాణ్యత, భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి– ఆలయాల నిర్వహణపై ధర్మాచార్యులు రూపొందించిన నమూనా విధివిధానాలను అమలు చేయాలి. అధికారులు ఆంక్షలు విధించే ధోరణి సాగరాదు. శోభాయాత్రలపై అనవసర ఆంక్షలు విధించకూడదు.

ఈ డిమాండ్‌లు గొంతెమ్మ కోరికలు కాదు. ఎంతో సమంజసమైనవి. డిక్లరేషన్‌లో పేర్కొన్న ప్రతి అంశం హిందూధర్మానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలకు సమాధానంగా చూడగలిగేవే. వాటిని తొలగించాలని హిందూ సమాజం చేస్తున్న డిమాండ్లే డిక్లరేషన్ రూపంలో ఇప్పుడు ప్రభుత్వం ముందుకు వచ్చాయి. హిందూ ధర్మంపై, ఆలయాలపై జరిగిన దాడులు, ఆలయ ఆస్తుల అన్యాక్రాంతం, అవినీతి పరులైన పాలక మండళ్లు చేసిన దుర్మార్గాలు మన అనుభవంలో ఎన్నో చూశాం. ఈ డిక్లరేషన్ అమలు వల్ల వ్యక్తులకు, మతాలకు, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదు. అమలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. పైగా ఇందులో ఏవీ కూడా రాజ్యాంగానికీ, చట్టానికీ అతీతంగా చేసిన డిమాండ్లు కావు కూడా.

హిందువుల మనోభావాలను ఖాతరు చేయకుండా, ఆగమశాస్త్రాది సంప్రదాయ పంథాలను పాటించకుండా ఆలయాలను అధికారులు ఇష్టానుసారం శాసిస్తున్న సంగతి సర్వ విదితం. దీని మీద అర్చక సమాజం మౌనంగా లేదు. కానీ పట్టించుకున్న నాథుడు కూడా లేడు. చాలా అంశాలను ఆలోచించిన తరువాతే న్యాయ నిపుణులు, మాజీ ఐఏఎస్‌లతో చర్చించిన తరువాతే హిందువుల ఆలయాలను హిందూ సమాజానికి అప్పగించాలన్న డిమాండ్‌తో విశ్వహిందూ పరిషత్ ఈ విస్తృత ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఆ ఉద్యమానికి సంబంధించిన తొలి బహిరంగ సభ విజయవాడ హైందవ శంఖారావం. దాదాపు మూడున్నర లక్షల మంది హిందువులు, 150 మంది వరకు సాధుసంతులు పాల్గొని ఈ డిక్లరేషన్ ఆమోదించారు. ఆలయాల విముక్తి కోసం ఆరంభించిన ఈ ఉద్యమంలో భాగస్వాములవుతామని, డిక్లరేషన్‌ను అమలులోకి తెచ్చే బాధ్యతను స్వీకరిస్తామని హిందువుల చేత సభ చివర పెద్దలు ప్రమాణం కూడా చేయించారు. ఇది దేశవ్యాప్త ఉద్యమం. చాలా రాష్ట్రాలలో హిందూ దేవాలయాల పరిస్థితి నిరాశాజనకంగానే ఉంది. వక్ఫ్ వివాదాల నేపథ్యంలో హిందూ దేవాలయాల పరిస్థితి ఇంకాస్త డోలాయమాన స్థితికి వెళుతున్నది కూడా. దేవాలయం అంటే హిందువులకు కేవలం దేవుడిని ఆరాధించే స్థలం మాత్రమే కాదు. అది గ్రంథాలయం, వైద్యాలయం, అన్న ప్రసాద కేంద్రం, కళల పోషించే వ్యవస్థ. ఇన్ని ఉన్నా ప్రభుత్వాలు దేవాలయాలను కాపాడే ప్రయత్నం ఏమీ చేయడం లేదు. ఇది హిందువులను మరింత ఆగ్రహానికి గురి చేస్తున్నది. వారి మౌనరోదన హైందవ శంఖారావాల ద్వారా వ్యక్తం కాక తప్పదు. ఇవి ఇంకా జరపాలని కూడా వీహెచ్‌పీ నిర్ణయించిన సంగతి తెలిసినదే.

**ప్రభుత్వ పెత్తనం వల్ల జరిగిన అవినీతి :**

హిందూమత ప్రార్థనా మందిరాలకు చెందిన సంస్థలపై ప్రభుత్వ పెత్తనం వల్ల మంచి కంటే చెడే ఎక్కువగా జరిగింది. ప్రభుత్వాల, ప్రభుత్వాధికారుల జోక్యంతో దేవస్థానాలు ఇంకాస్త బలహీనపడ్డాయి.




# అమలుతోనే హిందువులకు న్యాయం

ఇతర మతాల ప్రార్ధనా మందిరాల మీద లేని అధికారం ఒక్క హిందూ దేవాలయాల మీదే ఉండడం ఈ దేశంలో సెక్యులరిజం ఎంత బూటకమో తెలియచేస్తోందన్న వాదన కూడా క్రమంగా బలపడుతున్నది. హిందూ ప్రార్ధనా మందిరాల సంస్థల నిర్వహణ ప్రభుత్వం నియమించిన అధికారులు (ఈఓ), పాలక కమిటి కూడబలుక్కుని అవినీతికి పాల్పడిన ఘటనలు, ఆస్తుల ఆక్రమణలు రాష్ట్రంలోని అన్ని హిందూ దేవాలయాల్లో జరిగాయి. అన్యమత ప్రచారాన్ని ఏ విధంగాను అడ్డుకోలేక పోయారు. కొన్ని పాలక మండళ్లు దీనికి ప్రోత్సహించిన వైనం అందరికీ తెలిసిందే. అలాగే ప్రభుత్వ పాలనలో ఆలయాలలో అవినీతి ఏమాత్రం తగ్గిందో చెప్పడానికి కూడా ఏమీ లేదు.

వైసీపీ వంటి హిందూమత వ్యతిరేక ప్రభుత్వ హయాంలో ఈ దోపిడి మరింతగా జరిగింది. నాటి తితిదే చైర్మన్లు, సభ్యులు, ప్రజాప్రతినిధులు అడ్డగోలుగా తమ అనుకూలురకు బ్రేక్, శీఘ్రదర్శనాలు కల్పించారు. తితిదే చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి తన పదవిని దుర్వినియోగం చేసి ఏడాదికి లక్ష చొప్పున నాలుగేళ్లపాటు 4 లక్షల బ్రేక్ దర్శన టికెట్లు కేటాయించినట్లు, రోజుకు రూ.300 ల శీఘ్రదర్శనం టిక్కెట్లు 2 వేల నుంచి 3 వేల టిక్కెట్లు తమ కార్యాలయం నుంచి సిఫార్సు చేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా ఒకే సామాజిక వర్గానికి చెందిన నాటి ప్రజాప్రతినిధులకు ఇష్టానుసారంగా సిఫారసు లేఖలపై దర్శన టిక్కెట్లు కేటాయించినట్లు తేల్చారు. కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా ఇంజినీరింగ్ పనులకు భారీగా నిధులు కేటాయించారని, దీనివల్ల తితిదే పై భారం పడుతోందన్న అంశంపై విజిలెన్స్ అధికారులు తమ నివేదిక పొందుపర్చినట్లు తెలుస్తోంది. నాటి తితిదే ఈఓ ధర్మారెడ్డి సైతం వీరికి వత్తాసు పలికినట్లు అందులో పేర్కొన్నారని సమాచారం. ప్రసాదాల కోసం వాడే సరుకుల కొనుగోళ్లలో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. తితిదే ధర్మకర్తల మండలి కేంద్రంగా కమిషన్ల కోసం ఉన్న భవనాలను కూల్చివేసి కొత్తవి నిర్మించడం కూడా ఆరోపణలు వచ్చాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ పూర్తిచేసి ఇటీవలే ప్రభుత్వానికి నివేదించారు. ఇక పరకావణి నుంచి విదేశీ డాలర్లను దొంగిలిస్తూ పట్టుబడ్డ రవికుమార్ అనే వ్యక్తిని పోలీసు అధికారులు తప్పించిన వ్యవహారంపై హిందూ సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.


**రాజకీయ పునరాస కేంద్రంగా మార్చినందువల్లే**

అన్ని ప్రార్ధనాస్థలాల పాలకమండళ్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా పార్టీలు మార్చివేశాయి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ పార్టీకి చెందిన వారిని ఆయా దేవాలయాల పాలక మండళ్ల చైర్మన్లు, సభ్యులుగా నియమిస్తున్నారు. ఈ నియామకాల వల్ల తిరుమల వంటి ఆలయ పాలక మండలి చైర్మన్ పదవికి ఎంతో పోటీ పెరిగింది. వైసీపీ ప్రభుత్వం తమ వెసులుబాటు కోసం పాలక మండలి సభ్యుల సంఖ్యను కూడా ఏకంగా రెట్టింపునకు పెంచింది. పైగా వారు ఎంపిక చేసిన సభ్యుల్లో కొందరికి నేరచరిత్ర ఉన్నట్లు ఆరోపణలు రావడం, న్యాయస్థానం ప్రభుత్వ చర్యలను తప్పుపట్టి నేరచరిత్ర ఉన్నవారిని తొలగించాలని ఆదేశించడం తెలిసిందే.


వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీశైలం దేవస్థానంలో అన్యమతస్తులకు ఆలయానికి చెందిన దుకాణాలను కేటాయించడం, ముస్లిం మతానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే సహాయంతో కాంట్రాక్టు పనులు చేజిక్కించుకోవడం, మాంసం తెచ్చే బుట్టలలోనే పూలు సరఫరా చేసినట్లు ఆరోపిస్తూ వీటిపై నిరసన తెలియచేసిన హిందూ కార్యకర్తలపై దాడులకు పాల్పడడం తెలిసిందే.

**ఇదేం ప్రజాస్వామ్యం**

ఇతర మతాలకు చెందిన ప్రార్ధనా సంస్థలను వదిలేసి, హిందూ ఆలయ సంస్థలను ప్రభుత్వ పరిధిలోని తీసుకువచ్చి వాటి నిర్వహణపై ప్రభుత్వం పెత్తనం చేయడం అనేది మన రాష్ట్రంలోనే చూస్తున్నాం. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. మనది లౌకిక రాజ్యం అన్నపుడు అన్ని మతాలను ఒకేలా సమానం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయోధ్య రామాలయం దేవస్థానం నిర్వహణను హిందూ సంస్థలే చేస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అక్కడ పెత్తనం చేయడం లేదు. హిందూ మత సంఘాల నిర్వహణ వల్ల దేవాలయాలకు అవసరమైన రక్షణ, భద్రత, ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సేవలు అన్ని లభిస్తాయి.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్




51

# ఆదర్శాలకు కొదువ లేదు అయినా...

సంధి రాయబారము సఫలము కాదనియు, "యమమహిష ఘంటికానాదము విన కుతూహలము దళుకొత్తెడు మనములుగల" కౌరవులకు "సంధి కార్య శాంతవచనములు" చెవికెక్కవనియు, దుర్యోధనుడు సామవతనములచే మెత్తబడు జీవముకాదనియు, తన ప్రయాణము ప్రమాదభరితమైనదనియు, ప్రాణాపాయ భయము వైతమున్నదనియు శ్రీకృష్ణునకు తెలియకపోలేదు. కాని ఆయన అభిప్రాయము "చుట్టములలోన నొప్పమి పుట్టినప్పుడడ్డపడి వారితోడ గోట్లాడియైన దాని నుడుసంగ జొర"వలెనని, "కావున నీ రెండు తెఱంగుల వారికి శాంతి గాలింపం బ్రయత్నంబు నేసెదను. ధర్మార్థ సహితంబైన తెలుంగు మాటలు మంత్రి జన సహితుండైన సుయోధమనకుం జెప్పెదను. తనకుం బాండునందనులకు లోకంబులకు హితంబయిన విధంబు నందనలేక చెప్పెడి నన్ను పాండవులవాడని శంకించి యతండు నా మాట వినండయ్యె నేవియు మేలే, కాక యిట్లు సొచ్చి చెప్పుకున్న నన్నదమ్ములు దమలోనం బోర గృష్ణుండు వారింపక యుపేక్షించెను. తన చేత చక్కబడదాయని యజ్ఞులైన జనులాడుదురు. ధార్త రాష్ట్రులును తమ బ్రతుకుతెరువైన నా పలుకులు పట్టుదురు. పెట్టకతులువలై కలగంబారినవారు నా ముందఱ నిలువంజాలుదురే" ఇది సంధికై బయల్వెడలిన శ్రీకృష్ణుని మనస్థితి, స్వీయకర్తవ్య పాలనమున నెట్టి లోటు రానీయకుండుటకై కేవలము విధి నిర్వహణార్థమై ఫలితమెరింగియు, ప్రాణములపై యాశ వీడి యన్నింటికిని సిద్ధపడి శ్రీకృష్ణుడు రాయబారియై వెడలెను.

సర్వలోకాభిగమ్యుఁడు మహానుభావుడునగు శ్రీకృష్ణుడు పాండవ కార్యార్థముగా తమ వద్దకు వచ్చుచున్నాడని విన్నంతనే, యాయనను పట్టే బంధించియో, లేక వలలో వైచికొనియో పాండవులను "ఱెక్కలు విఱిగిన పులుగులను"గా తనకు విధేయులగు నట్లొనర్చుకొనవలెనని దుర్యోధనుడు దురాలోచన మొనరించెను. అందుచే "లంత మిచ్చి సంప్రీతుని జేసి కార్యగతి భేదము సేయు"టకై మార్గమధ్యమున ప్రతి స్థలమున నాయనకు స్వాగతమిచ్చునట్లుగా ఏర్పాట్లు గావించెను, పురమున నుత్సవము చాటించెను. మార్గ మంతటను వివిధ గంధమహిత మాల్యంబులతో మణిభూషణ చిత్రాంబరములతో నలంకరణ మొనర్పించెను. ఆయన కొరకు సరసాన్నస్వాదుపాన ద్రవ్యములను సమకూర్చి యుంచెను.

శ్రీకృష్ణుడు సమ్మర్థమందగమనముతో రాజమందిరమున కరిగి, అచ్చట విదుర, సంజయ సహితముగా, భీష్మ ద్రోణాది ప్రముఖులతో నున్న ధృతరాష్ట్రుని ఆర్ఘ్య పాద్యాది యుపచారములను స్వీకరించినాడు. సముచిత సంభావనములు పలికినాడు. సంభాషణములు సల్పినాడు. కొండొకనే వచ్చట నిలచి, తర్వాత విదురుసదనమునకు జనియెదనని బయలుదేరెను. విదురుడు తప్ప మరెవ్వరచ్చట తనకు హితులు కారని ఆయనకు తెలియును. కృష్ణుడంతటకుంతి యెద్దకు జని యామె నూఱడించెను. తర్వాత దుర్యోధనుని మందిరము కేతెంచెను. ఇదియే యదనని తలంచిన దుర్యోధనుడు శ్రీకృష్ణుని తన యింట విందుకై యాహ్వానించినాడు. తాను చేయించిన కూరలచంద ముగ్గడించి, వంటకములు రుచులు దెల్పి యాయనను తన యింట విందనర్పగోరెను. కాని శ్రీకృష్ణునికి దుర్యోధనుని సక్కవినయము లన్నియు తెలియుటచే, తానచ్చట గుడువనొల్లనని స్పష్టముగా చెప్పివైచెను. అప్పుడు దుర్యోధనుడు ఈతని సంగతి యేదో యిప్పుడే తేల్చుకొండనున్న ధోరణిలో, "నీ మీది భక్తి శ్రద్ధలతో మా నేర్చిన విధమున యన్న పానము లొనర్చి ఎదురు చూచుచున్న మా ఆతిథ్యమును తిరస్కరించుట అటు బంధుత్వమునకు నిటు నీతికిని బాహ్యము, నీవు కౌరవులకు పాండవులకు తటస్థుడవు. అంతేగాక, రాజైన ధృతరాష్ట్రునకు గూర్చువాడవు" అని ముందటి కాళ్లకు బంధమువైచునట్లు పల్కినాడు. అప్పుడు శ్రీకృష్ణుడు తాను దూతననియు, వచ్చిన కార్యమును తీర్చిన పిదప సత్కారములు చేయుట చెల్లును కాని ముందే విందులారగించుటకు తగదనియు చెప్పి, మాట నేర్పరితనముతో తన హృదయము నెరుకపడ నీయక తగినట్లుగానే సమాధానము చెప్పినాడు. కాని దుర్యోధనుడు విడిచిపెట్టలేదు.

**– డి.చంద్రమౌళి, జాగృతి, 14.12.1964**

ఆధ్యాత్మికం

మన ఋషులు

# బహువిధ యజ్ఞకర్త శౌనకమహర్షి



శౌనక మహర్షి గృత్సమదమహర్షి వంశీయుడు, శునక మహర్షి పుత్రుడు. మహా తపస్సంన్నుడు. శాస్త్ర అధ్యయన జిజ్ఞాసతో అంగీరస మహర్షి వద్దకు వెళ్లి, "ఏది తెలుసుకుంటే సర్వమూ తెలుసుకున్నట్లవుతుంది?" అని అడిగినప్పుడు, 'పరావిద్య, అపరావిద్య అని తెలుసుకోదగిన విద్యలు ఉన్నట్లు బ్రహ్మవిదులు అంటారు. పరావిద్య పరబ్రహ్మకు సంబంధించిన జ్ఞానం కాగా అపరావిద్య లౌకికమయిన ధర్మాధర్మాలకు సంబంధించినది. రెండవదానికంటే మొదటిది గొప్పది. దాన్ని తెలుసుకున్నవాడు సంసారచక్రం నుంచి విముక్తుడవుతాడు' అంటూ బోధించాడు. శౌనకుడు నియమ నిష్టాగరిష్టుడై సకల యజ్ఞ నిర్వహణ సామర్థ్యం. వేదవేదాంగాలు, నేర్చుకొని తల్లిదండ్రుల అనుమతితో నైమిశారణ్యము చేరుకొన్నాడు. శిష్యులతో స్థిరనివాసం ఏర్పరచుకొన్నాడు. లోకకల్యాణం కోసం అనేక యజ్ఞయాగాలు నిర్వహించాడు. వేయి సంవత్సరాల పాటు సత్రయాగాన్ని జరపతల పెట్టాడు. నిత్యం యాగ

# సర్వం శివతత్త్వమ్

51




సత్య, నిత్య, నిర్వికార విజ్ఞానానంద ఘనుడైన పరమాత్మ ఒక్కడే. ప్రకృతి ఆతని అంశ మాత్రమే. దానినే మాయ. శక్త్యాది నామాలతో ప్రజలు పిలుస్తుంటారు. అతి విచిత్రమైన ఆ మాయనే కొందరు అనాది అనీ, ఆనంతమనీ భావిస్తున్నారు. మరికొందరు ఆనాదియనీ, సాంతమనీ భావిస్తున్నారు. ఆ బ్రహ్మశక్తిని కొందరు బ్రహ్మకు భిన్నంగా తలుస్తూంటే మరికొందరు అసత్యమనీ అంటూంటారు. మానవులు మాయా విషయమై చెప్పే విషయాలు వాస్తవానికి భిన్నంగా ఉన్నాయి.

అది సత్యమని కానీ అసత్యమని కానీ అనడానికి వీలు లేదు. దాని వికృత రూపమైన ఈ ప్రకృతి ప్రత్యక్షంగా గోచరిస్తున్నది కనుక అసత్యమనజాలము. జడత్వం సర్వదా పరివర్తనశీలమైనది కావడంవల్ల నిత్య సమస్థితి అందులో దాని యందు కానరాదు. జ్ఞానోదయానంతరం అది తత్సం బంధం కలదిగా గోచరించడం లేదు. జ్ఞాని భావమే వాస్తవమైనది. కనుక దీనిని సత్యమనజాలము. అనిర్వచనీయమైనదనియే అర్థం చేసుకోవాలి.

విజ్ఞానానంద ఘనుడైన పరమాత్మ యొక్క స్వరూపం వేదాలలో రెండు విధాలుగా స్వీకరింపబడినది. ప్రకృతి రహిత బ్రహ్మను నిర్గుణ బ్రహ్మగానూ, ప్రకృతి సహిత బ్రహ్మాంశను సగుణ బ్రహ్మగానూ అంగీకరిస్తున్నారు. సగుణ బ్రహ్మ కూడా సాకార నిరాకారభేదంతో రెండు విధాలు. ఆ నిరాకార సగుణ బ్రహ్మనే మహేశ్వర పరమేశ్వరాది నామాలతో పిలుస్తుంటారు. అతడే సర్వవ్యాపి, నిరాకారుడు, సృష్టి కర్తయైన పరమేశ్వరుడు. తానే బ్రహ్మ- విష్ణు- మహేశ్వర రూపాలను ధరించి సృష్టి - స్థితి- లయా లను చేస్తుంటాడు. ఈ రీతిగా విభక్తరూపుడైన పరబ్రహ్మనే శివోపాసకులు శివుడనీ, వైష్ణవోపాసకులు విష్ణువనీ శక్త్యుపాసకులు మహాశక్తి అనీ పిలుస్తుం టారు. బ్రహ్మ-విష్ణు-శివ-రామ-కృష్ణాది దేవత లందరిలో యిట్టి ప్రమాణాలే లభిస్తాయి. విజ్ఞానా నంద ఘనుడైన నిర్గుణ బ్రహ్మను శివోపాసకులు సదాశివుడనీ, సర్వవ్యాపి అనీ, నిరాకారుడనీ అంటూ, సగుణ బ్రహ్మను మహేశ్వరుడనీ - సృష్టికర్తను బ్రహ్మయనీ, పాలనకర్తను రుద్రుడని అంటారు. ఈ అయిదుగురినే వారు శివరూపంగా తెలియ జేస్తున్నారు. శివపురాణంలో శంకర భగవానుడు విష్ణుదేవునితో యిలా అన్నాడు:

"నారాయణా! స్వభావతః నిర్గుణుడనైన నేను సృష్టి - స్థితి- లయాలకై సత్త్వ-రజ-స్తమో గుణా లతో బ్రహ్మ - విష్ణు-రుద్రరూపాలను ధరిస్తుం టాను. జలాదుల సంపర్గంవల్ల అనగా వాటియందు ప్రతి బింబం పడుటవల్ల సూర్యాది జ్యోతులకు తత్ సంపర్కం కలుగనట్లే గుణసంయోగ మాత్రంచేత నిర్గుణుడనైన నాయందు బంధన మేర్పడదు. మట్టిలో తయారైన పాత్రలలో నామరూప భేదమే కాని వాస్తవ భేద మెంత మాత్రం లేదు. ఉన్నది ఒకే ఒక మట్టి. నురగలు, కెరటాలు, బుడగలు మొదలైనవన్నీ సముద్ర లక్షితాలు. వాస్తవానికి సముద్రం యేకైకమైనదే. ఈ విషయం తెలిసిన క్షణంలో భేదానికి ఆధారమెంత మాత్రం గోచరించదు. వాస్తవానికి దృశ్యపదార్థాలన్నీ శివ స్వరూపాలే. నేను, నీవు, ఈ బ్రహ్మ, భవిష్యత్తులో ఆవిర్భవించనున్న నా రుద్రమూర్తి - యివన్నీ ఏకస్వరూపాలే" వీటిలో భేదం లేదు. భేదం బంధన కారణమే అయినా యిక్కడ నా ఈ శివస్వరూపం నిత్యమై సనాతనమై సర్వమూల స్వరూపమైనదిగా తెలియజేయబడుచున్నది. సత్య, జ్ఞాన, అనంత స్వరూప, గుణాతీతు పరబ్రహ్మ ఇతడే. మహేశ్వర వచనాలవల్ల ఆయన యొక్క "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" నిత్య విజ్ఞానానందఘన నిర్గుణ రూపమూ! సర్వవ్యాపి సగుణ! నిరాకార రూపమూ; బ్రహ్మ, విష్ణు' రుద్రరూపములు - ఈ అయిదూ సిద్ధింపబడుతున్నాయి. ఇదే సదాశివుని పంచవక్త్ర.

ఇదే విధంగా వైష్ణవోపాసకులు నిర్గుణ పరాత్పర బ్రహ్మను మహా విష్ణువుగానూ, సర్వ వ్యాపి, నిరాకారుడు అయిన సగుణ బ్రహ్మను వాసుదేవునిగానూ సృష్టి- స్థితి- సంహార కారు లను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగానూ వ్యవహ రిస్తుంటారు.

**-శ్రీపురాణపండ రాధాకృష్ణమూర్తి, 23.6.1961**

క్రతువు ముగిసిన తరువాత, సమస్త పురాణేతిహాసాలను వినగోరి, ఇతరుకు వినిపించదలచి అందుకోసం సర్వలక్షణ లక్షితుడైన సూతమహర్షిని నియమించుకున్నాడు. 'సర్వపాప విమోచకాలు, ఆనందదాయకాలు విష్ణుకథలు. ఎంత విన్ని తనివితీరని, మళ్లీమళ్లీ ఆలకించాలనే వాటిని వినిపించండి' అని సూతమహర్షికి విన్నవించాడు. ఆ ప్రకారం, సూతముని మహాభారతాన్ని విని పించడంతో, ' అంత శౌనకాది మునులతో సూతుడదిట్లనియె....' అంటూ శౌనకముని పేరు చిరపరిచితమైంది. శౌనకుని అభీష్టం మేరకు విష్ణ్వవతారాల కథలు, సకల పురాణాలు, విజ్ఞాన కథలు ఇతిహాసాలు వినిపించాడు. పాండవులకు అరణ్యవాస కాలంలో ధైర్యం చెప్పాడు. వనవాసంలో తనపై అభిమానంతో అనుసరిస్తున్నవారికి భోజనాదుల సమకూర్చడం ఎలా అని మధన పడుతున్న ధర్మరాజుకు సూర్యారాధన చేయవలసిందిగా సూచించాడు. ఆయన సలహాను శిరోధార్యంగా భావించిన ధర్మజుడు సూర్యారాధనతో అక్షయ పాత్ర సాధించి,అది ప్రసాదించిన పదార్థాలతో అనుయాయులు, ఆశ్రితుల ఆకలి తీర్చాడు. 'రాజ్యం, సంపద పోయిందని విచారం అవసరంలేదు.

ముఖ్యంగా ధనం వల్ల దుఃఖమే కాని మంచి జరగదు'అని అనేక ఉపదేశాలు చేశాడు. 'మదనరత్నప్రదీప', 'చరణవ్యూహ 'అనే ధర్మశాస్త్రాలు, ప్రవకల్ప తదితర గ్రంథాలు రాశాడు. ఆయన దర్శించిన ముఖ్యం సంహిత 'శౌనిక సంహిత'గా ప్రసిద్ధికెక్కింది.

**- రామచంద్ర రామానుజ**

## వివేకానంద సూక్తిశతి

**Do not seek help from anyone. if you cannot help yourself, there is none to help you. Just think of that huge mass of misery, and all caused by this false idea of going to seek for help**

సాటివారినెల్ల సాయమడుగనేల
నీకు నీవె దన్ను నిజమెరుంగు
దేహియనుట ఎపుడు దీనత్వమే గదా
వినుడి స్వామి సద్వివేకవాణి॥





బండిరాజుల శంకర్

# తూర్పు-పడమర




"నేనా? అమెరికానా? కుదరని పని సమీరా? నాన్నకు ఒంట్లో బాగుండటం లేదు. అమ్మ అన్ని పనులు చేసుకోలేదు. ప్రస్తుతం వాళ్లకి నా అవసరం ఉంది. ఈ దేశంలో ఉంటే 10 గంటల్లో ఇక్కడికి రావచ్చు. అయినా నేను అమెరికా వస్తే మీ నాన్న నిన్ను అమెరికా పంపడు. నాకు దూరంగా చదివించాలనే మీ నాన్న నిన్ను అమెరికా పంపిస్తున్నాడు' అన్నాను.

నా మాటలకు సమీర మౌనం దాల్చింది... ఇద్దరం నడుచుకుంటూ కెరటాలకు దగ్గరకు వెళ్లాం.కెరటాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. పడమటి సంజె ఎర్రటి కిరణాలు సముద్రంపై పడుతూ నుదుటి మీద తిలకం నిలువు బొట్టులా కెరటాల మీద కదులుతూ కనిపిస్తోంది...

సమీర ఒడ్డున నిలబడింది. అలలు ఆమె తెల్లటి కాళ్లను ముద్దాడుతూ వెనక్కి వెళ్లి పోతునాయి...

"ఈ అలలను చూస్తూ ఉంటే నీకేమనిపిస్తోంది సమీరా" అని అడిగాను...

''ఎన్ని అపజయాలు ఎదురైనా నిరాశ చెందకుండా విజయం కోసం ప్రయత్నించాలని అలలు చెబుతాయి. ఆ కెరటాలను చూడు. వాటికి అలుపుందా? తీరానికి వస్తూ వెనక్కి వెళ్లిపోతున్నాయి. అయినా వాటిలో అదే ఉత్సాహం...'' అన్నది సమీర.

"నిజం... అలలు తీరాన్ని తాకాలనీ నిరంతరం ప్రయత్నిస్తున్నా వాటి అంతర్ముఖ ప్రయాణం మాత్రం సముద్రగర్భం లోనికే. అలాగే మనం ఏ పని చేసినా మన గమ్యం మాత్రం మనకిష్టమైన వారి దగ్గరకే..." అన్నాను...



గన్నవరపు నరసింహమూర్తి

ఆ తరువాత వెనక్కి వచ్చాము...

"వంశీ! అన్నట్టు మరచిపోయాను... మాధురి పెళ్లి జూలైలో.. నిన్ననే నాకు ఫోన్ చేసి చెప్పింది. నిన్ను కూడా పిలుస్తానని చెప్పింది." అంది సమీర.

"మాధురి ఇంక చదవదా? పెళ్లి కొడుకు ఏం చేస్తున్నాడట?"

"అవన్నీ నేనడగలేదు. పెళ్లికి వెళ్లినపుడు తెలుస్తుందిలే... నువ్వు వస్తావా?"

"వస్తాను... కానీ జూలై అంటే నువ్వు అమెరికా వెళ్లిపోతావేమో?"

"నేను వెళ్లేసరికి అక్టోబర్ అయిపోతుందేమో... చూడాలి... అదంతా ఓ పెద్ద ప్రహసనం..! ఎప్పుడు ఎలా వెళ్లేది నేను చెబుతాను. నువ్వు డైరెక్టుగా పెళ్లి దగ్గరికి వచ్చెయ్. అప్పటికి నా అమెరికా ప్రయాణ వివరాలు కూడా తెలుస్తాయి." అంది సమీర.

"గేటులో నా ర్యాంక్‌కి ఐఐటీలో ఎమ్‌టెక్ సీటు వస్తుంది. బహుశా నేను అందులో చేరవచ్చు. అయినా సరే ముందుగా నాకు చెబితే నేను తప్పకుండా వస్తాను." అన్నాను.

ఇద్దరం నడుస్తూ హాస్టల్‌కి బయలుదేరాము...

"వంశీ! రేపెలా మన ఊరు వెళతావు?"

"ఏముంది బస్సుకో, ట్రైన్‌కో వెళతాను... ఇంకా ఆలోచించలేదు..."

"రేపు ఉదయం నాన్నగారు నన్ను తీసుకెళ్లడానికి వస్తున్నారు. బహుశా నిన్ను కలవడం కుదరదేమో? ఊళ్లో కలుస్తావా?"

"కలుస్తాను... పొలానికి వచ్చినపుడు మెసేజ్ పెట్టు.. వస్తాను..."

"హాస్టల్ దగ్గర పడుతుంటే నాకు బాధ వేస్తోంది... రేపట్నుంచీ మన స్వేచ్ఛా జీవులం... కానీ ఇక్కడి కాలేజీ వాతావరణం అలవాటై మన ఊరు వెళ్లబుద్ధి కావటం లేదు"... అంది సమీర...

ఇంతలో హాస్టల్ వచ్చేసింది. ఇద్దరం ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకొని హాస్టల్లోకి వెళ్లిపోయాము.

* * *

కాలచక్ర భ్రమణం కొనసాగుతోంది. మా ఆఖరి సంవత్సరం ఫలితాలొచ్చాయి. నాకు 80 శాతం పైగా మార్కులొచ్చాయి. సమీరకు కూడా 70 శాతం పైగా వచ్చాయి. శ్రీరామ్, మధులు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. సమీర అమెరికా వెళ్లే ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయి. నాకు ఐఐటీలో ఎమ్‌టెక్ సాయిల్ మెకానిక్స్ స్పెషలైజేషన్‌లో సీటు వచ్చింది.

ఈ సంవత్సరం నేనే సూరి అనే రైతుని పెట్టి వ్యవసాయం మొదలు పెట్టాను. ట్రాక్టర్ ఒకటి కొనీ, రెండు బోర్ వెల్స్ తవ్వించాను.

ఒకరోజు నేను పొలంలో ఉన్నప్పుడు సమీర ఫోన్ చేసి మాధురి పెళ్లికి రేపు బయలుదేరుతున్నట్లు చెప్పింది. ఆ మర్నాడు నేను బయలుదేరాను. మాధురీ వాళ్ల ఊరు వరాహపురం. మా ఊరికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

నేను అక్కడికి వెళ్లేసరికి సమీర పెళ్లి పందిట్లో కనిపించింది. శ్రీరామ్, మధు ఇంకా రాలేదు. ఇంకో రెండు గంటల్లో వస్తారు. సమీరతో పాటు మరికొందరు ఇంజనీరింగ్ స్నేహితులు వచ్చారు. మాధురి ఇంట్లో నుంచి బయటకొచ్చి నన్ను సాదరంగా ఆహ్వానించింది. మా అందరికీ ప్రత్యేకంగా ఒక ఇల్లు ఉండటానికిచ్చారు.

ఆ సాయంత్రం మాధురి మాతో కలసి ఏటికి స్నానానికి వచ్చింది. మా ఊరి ఏరే వాళ్లది కూడా. మాకు దిగువన ఉంది వాళ్ల ఊరు...

ఏటి ఒడ్డు నిర్మానుష్యంగా ఉంది. అది మా ఊరి కన్నా చిన్న పల్లె... ఊరు బాగుంది. ఏటి ఒడ్డునే మామిడి తోట... మేము ముగ్గురం ఇసుక దిబ్బ మీద కూర్చున్నాము.. ఏరు నిర్మలంగా, అమాయకంగా పారుతున్నది...

"మాధురీ! ఏమిటిదంతా? నేను నీ పెళ్లి గురించి సమీర చెప్పినప్పుడు చాలా ఆశ్చర్యపోయాను తెలుసా? నాన్నగారు పోయారని తెలిసి చాలా బాధపడ్డాను" మాధురిని అడిగాను...

"మా నాన్నగారు ఆకస్మాత్తుగా చనిపోవడంతో మా ఇంటి పరిస్థితి తలకిందులైంది. మేమెవ్వరం ఊహించలేదు. నాన్నగారు నా చదువుకోసం, అక్క పెళ్లి కోసం బాగా అప్పు చేసారు. ఆయన చనిపోగానే అన్ని సమస్యలూ ఒకేసారి వచ్చిపడ్డాయి. ఇంట్లో అమ్మ, తమ్ముడు.. తమ్ముడు చిన్నవాడు. నేను చదవాలంటే డబ్బు కావాలి. అప్పటికే అప్పుల వాళ్లు తొందర పెట్టడం మొదలు పెట్టారు.. అందుకే మాకున్న నాలుగెకరాల పొలం అమ్మేసి బాకీలు తీర్చేసాము. ఆ తరువాత ట్యూషన్లు చెప్పడం

మొదలుపెట్టాను.. ఇంతలో నాకు సంబంధం వచ్చింది. వాళ్లు మాకు చుట్టాలవుతారు. పెళ్లికొడుకు వాళ్లది సాలూరు దగ్గర ఊరు. అక్కడతను టీచరుగా పనిచేస్తున్నాడు. అతనికి మూడేళ్ల క్రితం పెళ్లి అయింది. కానీ సంవత్సరం క్రితం భార్య చనిపోయింది. పిల్లలు లేరు. వాళ్లొచ్చి అతన్ని పెళ్లి చేసుకొమ్మని బలవంత పెట్టారు.. మా అమ్మ బలవంత పెట్టింది. తనను చేసుకుంటే మా కుటుంబాన్ని ఆదుకుంటాననీ, అండగా ఉంటాననీ ఆయన చెప్పారు. ఇంక గత్యంతరం లేక ఈ పెళ్లికి ఒప్పుకున్నాను. ఇంత కన్నా మంచి సంబంధం తేలేనని మా అమ్మ చెప్పింది. ఆమె చెప్పింది నాకు సబబుగా తోచింది. అదీకాక ఆడపిల్లను ఎక్కువ కాలం పెళ్లి చేయ్యకుండా పల్లెటూళ్లలో ఉంచరు..”అనీ మాధురి జరిగిన విషయాలను చెప్పింది.

సమీర ఆమె చెబుతుంటే ఆసక్తిగా వినసాగింది...

“మరి చదువు ఏం చేస్తావు?”

“పెళ్లయిన తరువాత పరిస్థితులు అనుకూలిస్తే డిగ్రీ చేస్తాను.”


“పరిస్థితులు అనుకూలించడమేటి? అవి అనుకూలించినా, అనుకూలించకపోయినా చదువు మానకు. అంత అనుకూలించని పరిస్థితులు ఏముంటాయి చెప్పు? అతను ఉపాధ్యాయుడనీ అంటున్నావు కాబట్టి నీ చదువుకి అడ్డు చెబుతాడనీ నేననుకోను. డిగ్రీ దూర విద్యా విధానంలో పూర్తి చెయ్యి. ఇంటి దగ్గరే చదువుకొని కేవలం పరీక్షలకే కాలేజీకి వెళ్లాలి. నాకు నీ టెంత్, ఇంటర్ సర్టిఫికెట్లు ఇస్తే నేను అప్లై చేస్తాను. పుస్తకాలు వాళ్లే పంపుతారు... ఆ తరువాత బీఈడీ చేస్తే నీ భర్తలా నువ్వు కూడా ఉపాధ్యాయురాలివి కావచ్చు. అదీకాక నువ్వు టీచరువైతే నీ పిల్లలికి చదువు చెప్పే అవకాశం ఉంటుంది. మరీ ముఖ్యంగా చదువన్నది ఒక వ్యాపకం. ప్రపంచం గురించి బాగా తెలుస్తుంది. అలవాటైతే బాగా ఎంజాయ్ చేస్తూ చదువుకోవచ్చు. కేవలం ఇంజనీరింగే చదువు కాదు. రకరకాల చదువులు... కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మానొద్దు” అనీ చెబుతుంటే మాధురి నా మాటలను ఆసక్తిగా వినసాగింది.


**‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**

“సమీర! నువ్వేం మాట్లాడటం లేదు” అని అడిగాను...

**(సశేషం)**

**కాలచక్ర భ్రమణం కొనసాగుతోంది. మా ఆఖరి సంవత్సరం ఫలితాలొచ్చాయి. నాకు 80 శాతం పైగా మార్కులొచ్చాయి. సమీరకు కూడా 70 శాతం పైగా వచ్చాయి. శ్రీరామ్, మధులు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు.**





# తెలంగాణలో అందివస్తున్న

**'అధికారంలోకి రావాలంటే అణచివేతకు గురైన వర్గాల్లో ఆశలు రేపాలి. అసంతృప్తిగా ఉన్న వర్గాల అభిలాషలను తెలుసుకోవాలి. ప్రజల కష్టాలు, ఆశలను గమనించి అందుకు తగ్గట్టు ప్రణాళికలు రూపొందించుకోవాలి. అధికారంలో ఉన్న వారిలో అసంతృప్తులను పసిగట్టి వారిని తమకు అనుకూలంగా మల్చుకోవాలి. దీంతోపాటు మన చుట్టూ ఉన్న వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వారి కదలికల్లో, నడతల్లో తేడాలను పసిగట్టాలి. బాధ్యతారాహిత్యులను నమ్మకూడదు. పొగడ్తలతో, తప్పుడు సలహాలతో పక్కదారి పట్టించేవారిని దూరం పెట్టాలి. అనుభవమున్న వారిని ప్రోత్సహించాలి...' చాణక్యుడు చెప్పిన ఈ రాజనీతి సూత్రాలు తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి సరిగ్గా సరిపోతాయి. బీజేపీకి రాష్ట్రంలో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటే అధికారం అసాధ్యమేమి కాదు.**

తెలంగాణ సాధనలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు కీలక పాత్ర పోషించిన బీజేపీ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆశించిన ఫలితాలు పొందలేకపోయింది. కొత్త రాష్ట్రంలో 2014లో జరిగిన మొదటి శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ పార్టీగా సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ వరుసగా రెండోసారి 2018లో కూడా పగ్గాలు చేపట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా వ్యతిరేకత పెరిగిపోవడంతో 2023లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారాలను అనుభవించగా, తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి మద్దతుగా నిలిచిన బీజేపీ మాత్రం వరుసగా మూడుమార్లు కూడా విఫలమవడానికి ప్రధాన కారణం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక పోవడమే. రాష్ట్రంలో పార్టీకి ఉన్న బలాన్ని పటిష్టపర్చు కోలేక పోవడమే.

ప్రత్యేక తెలంగాణలో మొదటిసారి 2014లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు కుదుర్చుకొన్న బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో 7.10 శాతం ఓట్లతో 5 స్థానాలు, లోక్‌సభ ఎన్నికల్లో 10.46 శాతం ఓట్లతో 1 స్థానం గెలిచింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి 6.98 శాతం ఓట్లతో 1 స్థానం, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 19.65 శాతం ఓట్లతో 4 స్థానాలు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 13.90 శాతం ఓట్లతో 8 స్థానాలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35.08 శాతం ఓట్లతో 8 స్థానాలు గెలిచింది. 2016లో గ్రేటర్ ఎన్నికల్లో కేవలం 4 స్థానాలే గెలిచిన బీజేపీ ఎవరూ ఊహించిన విధంగా, 2020 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ 48 వార్డుల్లో గెలిచి తన సత్తా చాటింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికలు మినహాయించి మిగతా అన్ని ఎన్నికల్లోనూ బీజేపీకి చెప్పుకోతగ్గ ఫలితాలు వచ్చాయి. ప్రధానంగా 2019 పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో బీజేపీ బాగా పుంజుకుంది. ఇదే సమయంలో వివిధ కారణాలతో 2020లో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల్లో, 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యేలు గెలిచారు. ఈ గెలుపులతో 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీ తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కనిపించింది. కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైంది. ఈ దశలో బీజేపీ చేసిన కొన్ని స్వీయ తప్పిదాలు 2023 రాష్ట్ర శాసనసభ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు వరంగా మారాయి.

రెండు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గెలిచి ఉత్సాహం మీదున్న బీజేపీకి మునుగోడు ఉప ఎన్నిక శాపంగా మారింది. అప్పటి సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి రాజీనామా చేసి బీజేపీ తరపున పోటీ చేయగా, బీఆర్ఎస్ అంగ, అర్థ బలం ముందు ఓడిపోయారు. మరోవైపు సైద్ధాంతికంగా బీజేపీ అంటే పొసగని వామపక్షాలు బీజేపీ ఓటమే లక్ష్యంగా అప్పటివరకు ఒకరంటే ఒకరు పడని బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారు. రాష్ట్రంలో రెండు ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపీ మునుగోడులో కూడా గెలిచుంటే అప్పటికే అవకాశం కోసం ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలు బీజేపీలో చేరేవారు. మునుగోడులో బీజేపీ ఓడిపోవడంతో ఆ పార్టీ బలంపై నమ్మకం సన్నగిల్లడంతో పలువురు కీలక బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కారులో మంత్రులుగా ఉన్నారు. కొని తెచ్చుకున్న మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత బాధ్యతారాహిత్యంగా రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో బీజేపీలో చేరాలనుకునేవారికి తప్పుడు సంకేతాలు పంపినట్టయ్యింది.

పార్టీ బలం పెరగ్గానే పొలోమని పార్టీలో చేరేవారి పట్ల అవగాహన ఉండి ఉంటే బీజేపీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో ఇప్పుడు దాదాపు 40 మంది ప్రస్తుతం పార్టీలో లేరు. సిద్ధాంతాలపై నమ్మకాలు లేకుండా అవకాశ వాదాలతో పార్టీలో చేరేవారి పట్ల అప్రమత్తంగా లేకపోతే ఇలాంటి ప్రమాదాలే వస్తాయి. రాజనీతిజ్ఞుడు చాణక్య చెప్పినట్టు మన చుట్టూ ఉన్న వారిపై సరైన నిఘా లేకపోతే చేతులు కాలిన

తరువాత ఆకులు పట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. 2023లో కనీసం 40 అసెంబ్లీ స్థానాలు గెలుస్తామని ఊహించిన బీజేపీ 8 స్థానాలకే పరిమితమైనా, మోదీ చరిష్మాతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలిచింది. 8 ఎంపీ స్థానాలంటే 50కి పైగా అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి బలం పెరిగినట్టు భావించవచ్చు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా ఇదే బలాన్ని రాబోయే మూడు సంవత్సరాలూ కొనసాగిస్తే తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం గగనమేమీ కాదు. అయితే పార్టీలో చొరవ తీసుకునే నాయకత్వ లేకపోవడం, వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో పార్టీ విఫలమవుతుండడంతో పార్టీ కింద స్థాయి నేతలు, కార్యకర్తలు సానుభూతిపరులు తీవ్ర నిరాశతో ఉన్నారు.

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటున్నా క్షేత్రస్థాయిలో ప్రజలు సంతృప్తిగా లేరనేది కాదనలేని సత్యం. ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిస్థాయిలో

# బీజేపీకి అవకాశాలు

పథకాలను అమలు చేయలేకపోయింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేదు. చేయూత పింఛన్ల పెంపు చేపట్టలేదు. యువతకు నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడం లేదు. సబ్సిడీ గ్యాస్, ఉచిత కరెంటు కూడా సగం మంది లబ్ధిదారులకు అందడం లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నా దీనిపై ప్రజల్లో అసంతృప్తి ఉంది. రైతు రుణాల మాఫీ కూడా అందరికీ జరగలేదు. రైతు భరోసాపై ఇంకా నియమ నిబంధనలే రూపొందించలేదు.

ఇలా కాంగ్రెస్ మానిఫెస్టోను ముందర పెట్టుకుంటే అమలు కానీ హామీలే అధికంగా ఉన్న దశలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతిపక్షాలు పూర్తిగా విఫలమవుతున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం కావడంతో ఆ పార్టీలో కేటీఆర్, హరీశ్‌రావు, కవితల మధ్య రాజకీయ ఆధిపత్య పోరు మొదలైంది. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సమస్యలపై ఉద్యమాలను చేపట్టడంలో విఫలమవుతోంది. మరోవైపు కాంగ్రెస్ పదేళ్ల కేసీఆర్ పాలన వైఫల్యాలను, గత ప్రభుత్వం

**తెలంగాణలో కాంగ్రెస్ వైఫల్యాలకు తోడు, బీఆర్ఎస్‌లో స్తబ్ధత నెలకొనడంతో రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో బీజేపీ అధిష్టానం వేగంగా అడుగులేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికలప్పుడు పార్టీలోకి ఎవరిని పడితే వారిని హడావుడిగా చేర్చుకోవడం కంటే వీలైనంతగా సైద్ధాంతికంగా కట్టుబడి ఉన్న సొంత కార్యకర్తలకే ప్రాధాన్యతివ్వాలి.**

అవినీతిని ఎత్తిచూపడంలో సఫలం కావడంతో బీఆర్ఎస్ దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఇటు కాంగ్రెస్ వైఫల్యాలను, అటు బీఆర్ఎస్ అవినీతిని బీజేపీ అందిపుచ్చుకుంటే పార్టీకి చక్కటి అవకాశాలు ఏర్పడుతాయి.

రాష్ట్రంలో ఇప్పుడు బీఆర్ఎస్ చచ్చిన పాములా ఉంది. ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ ఉన్నా, నాయకత్వ లోపం కనిపిస్తుంది. గెలిచిన ప్రజాప్రతినిధులు గోడమీద పిల్లుల్లా ఎప్పుడు ఏ పార్టీలోకి మారుతారో తెలీదు. ఓడిన వారు మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు వేచి ఉందామని నిద్రావస్థలో ఉన్నారు. దీంతో ప్రజా సమస్యలపై గళమెత్తే అవకాశాన్ని అందిపుచ్చుకుంటే బీజేపీకి ప్రజా క్షేత్రంలో బలం పెరుగుతుంది. ప్రజల్లో బలం పెరిగితే బలమైన నేతలు కూడా బీజేపీకి వరుస కడుతారు. ప్రధానంగా కాంగ్రెస్ రైతులకు, మహిళలకు, యువతకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో విఫలమవడంతో సంబంధిత వర్గాల్లో ఉన్న అసంతృప్తికి అనుగుణంగా అంశాల వారీగా ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడితే ఆయా వర్గాలు పార్టీకి దగ్గరవుతాయి.

గతంలో బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి జరగకపోవడం, స్థానిక ప్రజాప్రతినిధుల అవినీతితో ప్రజలు విసుగెత్తిన తీరు, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా అదే కొనసాగుతుండడంతో నియోజకవర్గాల్లో అసంతృప్తి నెలకొంది. ఈ పరిస్థితులను బీజేపీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో నియోజకవర్గాల్లో హడావిడిగా ఇతర పార్టీల నేతలను పార్టీలో చేర్చుకునే బదులు, క్షేత్రస్థాయిలో సొంత పార్టీ నేతలను గ్రూపులకు అతీతంగా ప్రోత్సహించి, పార్టీ తరపున వారందరిలో భరోసా కల్పిస్తూ వారికి దశ దిశలను నిర్దేశిస్తూ పార్టీని పటిష్టం చేసుకుంటే ఎన్నికల నాటికి బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా ఎదిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బీఆర్ఎస్ గ్రూపు రాజకీయాలు కొలిక్కి వచ్చేలోగా కాంగ్రెస్‌పై ఉన్న ప్రజావ్యతిరేకతను బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలి. బీజేపీ తెలంగాణలో హైడ్రా, మూసీ, గ్రూప్ పరీక్షలు, శాంతి భద్రతలు వంటి అంశాలపై ఉద్యమించినా పార్టీకి దక్కాల్సిన మైలేజీ దక్కలేదు. సమస్యలపై నాయకులు సమిష్టిగా కార్యక్రమాలు చేపట్టకుండా ఎవరికివారే యమునాతీరే అన్నట్టు వ్యవహరించడంతో వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నట్టయ్యింది. ఇందుకు పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం చొరవ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

బీఆర్ఎస్‌లో ఉన్న సమస్యలను సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ముందు బీజేపీలో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించుకుంటూ బలోపేతమైన నాయకత్వం ఏర్పడాలి. ఇందులో భాగంగానే ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలంగాణకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో చర్చించి రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి కోసం వారికి మార్గదర్శకం చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. గతంలో ఏ మాత్రం బలం లేని అస్సాం, పశ్చిమబెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎదురులేని పార్టీగా నిలుస్తున్న బీజేపీకి మొదటి నుండి ఉనికి ఉన్న తెలంగాణలో బలపడడం అసాధ్యమేమి కాదు. దీనికి కావాల్సింది బలమైన నాయకత్వం. రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షులు వస్తారని కొంత కాలంగా వినిపిస్తున్నా కాలయాపన జరగడం కూడా పార్టీకి నష్టమే. ఇప్పటికే పూర్తయిన మొదటి సంవత్సరంతో పాటు ఎన్నికల చివరి సంవత్సరాన్ని కూడా మినహాయిస్తే ఇంకా మూడు సంవత్సరాల సమయం మాత్రమే ఉన్నట్టు లెక్క. రాష్ట్రంలో ఏర్పాటయ్యే కొత్త కమిటీ నిలదొక్కుకునేందుకే కనీసం ఆరు నెలలకు పైగా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం కూడ వేగంగా చర్యలు తీసుకుంటే పార్టీ బలపేతానికి తోడ్పడుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ వైఫల్యాలకు తోడు, బీఆర్ఎస్‌లో స్తబ్ధత నెలకొనడంతో రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో బీజేపీ అధిష్టానం వేగంగా అడుగులేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికలప్పుడు పార్టీలోకి ఎవరిని పడితే వారిని హడావిడిగా చేర్చుకోవడం కంటే వీలైనంతగా సైద్ధాంతికంగా కట్టుబడి ఉన్న సొంత కార్యకర్తలకే ప్రాధాన్యతివ్వాలి. రాష్ట్ర బీజేపీలో సమైక్యత కోసం చర్యలు తీసుకొని, బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేస్తే పార్టీ పట్ల ప్రజలకు స్పష్టమైన అవగాహన ఏర్పడే అవకాశాలుంటాయి. ముందస్తు చొరవ తీసుకోకుండా చివరి నిమిషం వరకు వేచి చూసే ధోరణే కొనసాగితే గతంలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ ఎన్నికల నాటికి కోలుకున్నట్టే, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కూడా కోలుకుంటే బీజేపీకి మళ్లీ ఎదురు చూపులు తప్పవు. పార్టీ సానుభూతి పరులకు నిరుత్సాహం తప్పదు.

– శ్రీపాద



అమెరికాలోని న్యూ ఆర్లీన్స్‌లో జనవరి ఒకటవ తేదీన కొత్త సంవత్సర వేడుకలపై ఇస్లామిక్ స్టేట్(ఐసిస్) ఉగ్రవాదం విషం కక్కింది. 14 మందిని పొట్టన పెట్టుకుంది. షంషుద్దీన్ జబ్బార్ అనే 42 ఏళ్ల ఐసిస్ ప్రేరేపిత ముష్కరుడు, మాజీ సైనికోద్యోగి బూర్బోన్ వీధిలో ఆటపాటలతో ఓలలాడుతున్న ప్రజలపైకి ట్రక్కుతో వేగంగా దూసుకొని వచ్చాడు. ఊహించని ఈ దుర్ఘటనలో మనుష్యులు దూది పింజెల్లా గాల్లోకి ఎగిరిపడ్డారు. అక్కడికక్కడే విగతజీవులయ్యారు. ప్రాణభీతితో పరిగెడుతున్న వారిపై మృతదేహాలు వచ్చిపడ్డాయి. చివరికి మృత్యురూపంలో దూసుకొస్తున్న ఆ ట్రక్కు ఒక హైడ్రాలిక్ లిఫ్ట్‌ను ఢీకొని ఆగిపోయింది. అయినప్పటికీ శాంతించని ఐసిస్ ఉన్మాది ట్రక్కు దిగి మరీ జనంపైకి కాల్పులకు తెగబడ్డాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జన్మతః అమెరికా దేశస్తుడైన టెక్సాస్ వాసి జబ్బార్‌ను కాల్చి చంపారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. 14 మంది అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మరో 37 మంది గాయపడ్డారు.

# అగ్రరాజ్యంలో సంవత్సరా

అమెరికా ఆంగ్ల సమాజంలో భాగం. ఆ దేశం వారిది. అక్కడ సంప్రదాయం ప్రకారం ఆంగ్ల సంవత్సరాదికి వేడుక జరుపుకుంటారు. కానీ జనవరి 1న అలా విందులూ వినోదాలు జరుపుకోవడం ఇస్లాంకు విరుద్ధమంటూ ఫత్వాలు జారీ చేశారు కొందరు మౌల్వీలు. తాజా ఉదంతం వెనుక కూడా అలాంటి కారణం కనిపిస్తుంది. ఇది ఇతర దేశాల, సమాజాల సంస్కృతిలో జోక్యం చేసుకోవడమే. అందుకే ప్రపంచం దృష్టిని ఈ ఉదంతం వెంటనే ఆకర్షించింది. న్యూ ఆర్లీన్స్‌లో ఉగ్రదాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. దాడిని ఒక పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపారు. వారు ఈ విషాదం నుంచి త్వరగా కోలుకోవడానికి తగిన శక్తిని, ఉపశమనాన్ని పొందాలని మోదీ ఆకాంక్షించారు. కొద్ది రోజులలో పదవీ విరమణ చేయబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దాడిని కోపం, నైరాశ్యం నుంచి పుట్టుకొచ్చినదిగా పేర్కొన్నారు. హింస ఏ రూపంలో ఉన్నప్పటికీ అది ఎంత మాత్రమూ సమర్థనీయము కాదని అన్నారు. దేశంలో ఏ వర్గంపైనా కూడా ఏ రకమైన దాడిని తాము ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ముప్పుకు తావు లేని విధంగా దాడి వెనుక కారణాలను సాధ్యమైనంత త్వరగా వెలికితీసే దిశగా జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, స్థానిక పోలీసులతో కలిసి పనిచేయా ల్సిందిగా తన బృందాన్ని ఆదేశించినట్టు బైడెన్ తెలిపారు. అమెరికా యావత్ ప్రపంచానికి ఒక విపత్తుగా, హాస్యాస్పదంగా మారిపోయిందని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. బలహీనమైన, చేతగాని నాయకత్వంలో సరిహద్దులు బార్లా తెరిచి ఉంచితే ఏం జరుగుతుందో అదే ఇప్పుడు జరిగిందని అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ – డీవోజే, ఎఫ్‌బీఐ, డెమోక్రట్ ప్రభుత్వం, స్థానిక ప్రాసిక్యూటర్లు వారి విధులను సక్రమంగా నిర్వర్తించలేదని ఆరోపించారు. వారంతా అసమర్థులు, అవినీతిపరులు. వారు పొద్దస్తమానం అన్నివిధాలుగా ప్రభుత్వంలోకి, దేశంలోకి చొరబడుతున్న వారి నుంచి అమెరికన్లను కాపాడటానికి బదులుగా తనలాంటి రాజకీయ ప్రత్యర్థులపై అన్యాయంగా దాడి చేస్తుంటారని విమర్శించారు. దేశంలో ఇలాంటివి జరగడానికి అనుమతిస్తున్న డెమోక్రాట్లు అందుకు సిగ్గుపడాలని అన్నారు. ఇప్పటికే ఆలస్యమైనప్పటికీ ఇందులో సీఐఏ జోక్యం చేసుకోవాలని కోరారు. అమెరికా కుప్పకూలిపోతోంది. దేశమంతటా రక్షణ, జాతీయ భద్రత, ప్రజాస్వామ్యాన్ని హింస మింగేస్తోంది. ఒక పటుత్వమైన, శక్తిమంతమైన నాయకత్వం మాత్రమే దానిని ఆపగలదని పేర్కొన్నారు. జనవరి 20న కలుసుకుందామని, అమెరికాకు పూర్వ వైభవం తీసుకొద్దామని ఎక్స్ వేదికగా అమెరికన్లకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇంత జరిగినా, ఇన్ని ఆధారాలు బహిర్గతమైనా జబ్బార్ చర్యను మతోన్మాదమేనని చెప్పడానికి అమెరికా యంత్రాంగం ఎందుకు వెనకాడుతున్నట్టు? ఈ ప్రశ్న మాత్రం ఇప్పుడు బాగా వినిపిస్తున్నది.



ట్రంప్

అమెరికాలో చాప కింద నీరులా సాగిపోతున్న ఇస్లాం ఉగ్రవాదానికి జబ్బార్ దాడి నిదర్శనం. అతడు ఉపయోగించిన ఫోర్డ్ ఎఫ్–150 ట్రక్కులో బాంబులను పేల్చడానికి ఉపయోగించే పరికరాన్ని పోలీసులు కనుగొన్నారు. వాహనంలో ఐసిస్ జెండా, ఖురాన్‌లను గుర్తించారు. అదే సమయంలో దాడి జరిగిన ప్రాంతానికి కొద్ది దూరంలో రెండు రోలింగ్ ఐస్ చెస్ట్‌లలో సొంతంగా తయారు చేసిన బాంబులను జబ్బార్ ఉంచిన వైనాన్ని పోలీసులు కనిపెట్టారు. అనంతరం అమెరికా దర్యాప్తు సంస్థ–ఎఫ్‌బీఐ చేపట్టిన దర్యాప్తులో యావత్ ప్రపంచం నివ్వెరపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దాడికి దిగడానికి కొద్ది గంటల ముందు జబ్బార్ రూపొందించిన వీడియోలను ఎఫ్‌బీఐ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిస్టోఫర్ రియా ప్రస్తావించారు. హూస్టన్ నుంచి న్యూ ఆర్లీన్స్‌కు అద్దెకు తీసుకున్న ట్రక్కులో వస్తుండగా మార్గమధ్యంలో కొన్ని వీడియోలను అతడు ఆన్‌లైన్‌లో పోస్ట్ చేశాడు. ఐసిస్‌కు తన మద్దతు తెలిపాడు.

ప్రస్తుతం లింక్‌డ్ యిన్ నుంచి తొలగించిన అతడి ప్రొఫైల్ ప్రకారం అమెరికా సైన్యంలో మానవ వనరులు, ఐటీ విభాగాల్లో పనిచేశాడు. 2009, ఫిబ్రవరి నుంచి 2010, జనవరి మధ్యకాలంలో అఫ్గానిస్తాన్‌లో విధులు నిర్వర్తించాడు. 2015లో సైన్యం నుంచి బయటకు వచ్చాడు.హూస్టన్ అతడి తాజా చిరునామా. 2015, 2017 మధ్యకాలంలో జార్జియా స్టేట్ యూనివర్సిటీలో చదివాడు. కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌లో డిగ్రీ పట్టా పుచ్చుకున్నాడు. 2021లో డిలాయిట్ కంపెనీలో



జబ్బార్

# ది రక్తపాతం

పనిచేశాడు. ఎర్నస్ట్ అండ్ యంగ్ కంపెనీలో కూడా పని చేశాడని భోగట్టా. జబ్బార్‌కు మూడు పెళ్లిళ్లు జరిగాయి. మరో ఇద్దరితో వివాహేతర సంబంధాలు పెట్టుకొని వారి ద్వారా సంతానం పొందాడు. మొదటి పెళ్లి 2012లో పెటాకులైపోయింది. 2013లో జరిగిన రెండో పెళ్లి 2016లో ముగిసిపోయింది. 2017లో మూడో పెళ్లి చేసుకున్నాడు. 2022లో మూడో భార్యకు విడాకులు ఇచ్చేశాడు. వస్తున్న ఆదాయానికి, చేస్తున్న ఖర్చులకు పొంతన లేకపోవడంతో తలెత్తిన ఆర్థిక ఇబ్బందులు తాజాగా విడాకులకు దారి తీసాయని కోర్టు రికార్డులు పేర్కొన్నాయి. జబ్బార్ రియల్ ఎస్టేట్ రంగంలో కూడా అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. దీనికి సంబంధించిన లైసెన్సుకు 2023లో కాలం చెల్లింది. ట్రాఫిక్ ఉల్లంఘన, దొంగతనానికి సంబంధించిన నేర చరిత్ర కూడా అతడికి ఉంది. జబ్బార్ గత వేసవి కాలానికి ముందు మిలిటెంట్ మూకలో చేరాడు. దాడికి పాల్పడడానికి ముందు తన కుటుంబాన్ని మట్టుపెడదామనుకున్నాడు. కానీ ఆగిపోయాడు. అలా చేసిన పక్షంలో తాను చేపట్టే ఉగ్రదాడి (ఇస్లాం పట్ల) విశ్వాసం ఉన్న వారికి, లేని వారికి మధ్య జరుగుతున్న యుద్ధంగా ప్రపంచం దృష్టిలో కాకుండాపోతుంది. ఎవరి తోడు లేకుండా ఒంటరిగా దాడికి పాల్పడిన జబ్బార్ నూటికి నూరు శాతం ఐసిస్ ప్రేరేపితుడే. దుర్ఘటన జరిగిన చోట సేకరించిన ఆధారాలు ఇందుకు నిదర్శనమని రియా తెలిపారు. జబ్బార్ ఐసిస్ ద్వారా ఎలా ప్రేరేపితు దయ్యిందీ అటు అధికారులకు కానీ ఇటు అతడి బంధువులకు కానీ అంతుపట్టడంలేదు. అతడి సవతి సోదరుడు అబ్దుర్ జబ్బార్ చెప్పిన విషయం విస్తుపోయేలా ఉంది. 20 నుంచి 30 ఏళ్ల వయసులో షంషుద్దీన్ జబ్బార్ ఆడిట్ కంపెనీ డెలాయిట్‌లో పని చేశాడు. ఆ సమయంలో అతడు ఇస్లాంకు తలాక్ చెప్పాడు. కానీ ఈ మధ్య కాలంలో మళ్లీ ఇస్లాం పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించుకున్నాడు. ఇదే అర్థం కావడం లేదన్నాడు జబ్బార్ సవతి సోదరుడు. అయితే ఐసిస్ ద్వారా ప్రేరేపితులయ్యేవారికి, దాడికి పాల్పడిన జబ్బార్‌కు మధ్య ఏ ఒక్క విషయంలోనూ పొంతన కుదరడం లేదని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంటు అలీ సౌఫన్ అన్నారు. సర్వసాధారణంగా ఐసిస్ వలలో పడేవారు యుక్త వయస్కులై ఉంటారు. కానీ దాడికి పాల్పడినప్పుడు అతడు 40వ పడిలో ఉన్నాడు. అంతకుమించి 10 ఏళ్ల పాటు అమెరికా సైన్యంలో పనిచేశాడు. ఒక దేశభక్తుడు ఐసిస్ టెర్రరిస్టుగా మారడం విడ్డూరంగా ఉందని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంటు విస్తుపోయారు. అదే సమయంలో పరాయి గడ్డ మీదున్న ఉగ్రమూకలతో జబ్బార్‌కు పొత్తు ఎలా కుదిరిందీ ఇప్పటికీ స్పష్టం కాలేదు. అయితే అతడు 2023లో ఈజిప్టుకు వెళ్లి కైరోలో వారం రోజులు న్నాడు. ఆ తర్వాత అమెరికా తిరిగి రావడానికి ముందు మూడురోజుల పాటు టొరొంటోలో ఉన్నాడనేది అధికార వర్గాల భోగట్టా. అలా అన్నేసి రోజులు విదేశాల్లో ఉండి అతడేం చేశాడో అంతు పట్టని వ్యవహారంగా మారింది. తాజాగా హూస్టన్ లోని జబ్బార్ నివాసంలో బాంబులు తయారు చేయడానికి ఉపయోగించే సామాగ్రిని ఎఫ్‌బీఐ దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. అదే సమయంలో దాడికి ఉపయోగించిన ట్రక్కును నవంబర్ 14, 2024నే అద్దెకు తీసుకున్నాడనేందుకు ఆధారాలు అధికారులకు లభించాయి. ఆ క్రమంలో ఉగ్రదాడి జరపడం కోసం జబ్బార్ ఆరు వారాల పాటు కసరత్తు చేశాడు. దీంతో ఇది తొందరపాటు లేదా అనాలోచిత దాడి కాదని, ముందస్తు ప్రణాళికతో జరిగిన దాడి అనే ఒక నిర్ధారణకు అధికారులు చేరుకున్నారు. అంతేకాకుండా తనకు సంబంధించిన ఆధారాలను రూపుమాపడానికి ఇంటి నిండా పేలుడు పదార్థాలు నింపాడు. తద్వారా ఇంటి ని నామరూపాల్లేకుండా చేయడం అతడి లక్ష్యమని దర్యాప్తులో వెల్లడయింది.


జో బైడెన్


మోదీ

అందివచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అంతర్జాతీయ ఉగ్రమూక విస్తృతంగా వినియోగించుకుంటున్నది. దాంతో ఐసిస్ తన నియామకాల్లో ఎక్కువ శాతం ఆన్‌లైన్ చాట్ రూమ్‌ల ద్వారా, ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్స్ ద్వారా చేపడుతోందని అమెరికా అధికారులు, ఇతర నిపుణులు చెబుతున్నారు. అలా నియమితులైన వారు ఐసిస్ నుంచి నేరుగా అందుకునే ఆదేశాల ద్వారా కానీ సొంతంగా కానీ ప్రేరేపితులవుతారు. ఇక్కడే శవం మీద పేలాలు ఏరుకునే తీరుగా ఉంది ఐసిస్ వ్యవహారం. తన నియామకాలను వృద్ధి చేసుకోవడానికి గాజా యుద్ధంలో సంభవించిన వేలాదిగా పాలస్తీనా వారి మరణాలను సాకుగా వాడుకుంటోందీ మతోన్మాద ఉగ్రమూక. నియమించుకున్న ఒక్కొక్క వ్యక్తిని ఒక యుక్తాయుక్త విచక్షణ విస్మరించిన మానవరూపంలోని తోడేలుగా మారుస్తోంది. తద్వారా భూమండలంపై తనకు నిలువ నీడ లేకపోయినప్పటికీ, అమెరికా, తదితర దేశాల్లో భయోత్పాతం, అస్థిర వాతావరణం సృష్టించడమే లక్ష్యంగా ఐసిస్ పాశవికతను, మతోన్మాదాన్ని, హింసా ప్రవృత్తిని దాడుల రూపంలో ప్రదర్శించుకుంటోంది. ప్రాణాంతక దాడులకు పాల్పడినవారు ఐసిస్‌తో తమకు ఉన్న సంబంధాన్ని ఏదోక రూపంలో ప్రపంచానికి చాటి చెప్పారు.

ఒకసారి సింహావలోకనం చేసుకుంటే, 2015లో పారిస్‌లో ఐసిస్ ఉగ్రమూక 130 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న మారణకాండలో పాల్గొన్న టెర్రరిసుల్లో ఒకడు తాను ఐసిస్ వాడిననే వెల్లడించాడు. ఆ విషయాన్ని దర్యాప్తు అధికారులు నిరూపించగలిగారు. ఐసిస్ నుంచి శిక్షణ పొందిన 15 మంది ఉగ్రవాదులు సదరు మారణకాండకు ఒడిగట్టారు. అయితే 2016లో ఫ్లోరిడాలోని నైట్ క్లబ్‌లో 49 మందిని ఒక వ్యక్తి చంపడం, 2017లో న్యూయార్క్‌లో ఒక వ్యక్తి జనాల మీదకు ట్రక్కును నడిపి ఎనిమిది మందిని పొట్టనపెట్టుకోవడం లాంటి తోడేలు తరహాలో ఒక వ్యక్తి చేసిన దాడుల వెనుక ఐసిస్ ప్రమేయానికి సంబంధించి ఎలాంటి ఆధారమూ దర్యాప్తు అధికారులకు దొరక్కపోవడం గమనార్హం. నివురుగప్పిన నిప్పులా వ్యవహరిస్తోన్న మతోన్మాద ఉగ్రమూకను మొదలుకంటా మట్టుపెట్టడానికి అమెరికాతో పాటుగా ప్రపంచ దేశాలు ఐక్యకార్యాచరణకు నడుంబిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– జాగృతి డెస్క్

## కథ

ఒకరోజు మేరీ ఫోన్ చేసింది. మామూలుగా ఆమె ఏదైనా విశేషముంటే తప్ప నన్ను టెలిఫోన్లో పలకరించదు. అయితే ఆమె నాకు కొన్నేళ్లబట్టి బాగా పరిచయస్తురాలు. నాకే కాదు. కొందరు ప్రసిద్ధ, వర్ధమాన కవులందరూ ఆమెకు ఆత్మీయులే!

"శివ్, ఎలా ఉన్నారు?" ఆప్యాయంగా, ఆంగ్లంలో పలకరించిందామె. నేను బదులిచ్చాను. "రెండు మూడు రోజులు మీ టైం కేటాయించగలరా?" అందామె. మళ్లీ "ఏం లేదు, జెర్మనీ నుంచి ఒక కవి వచ్చారు. ఆయనకు మీరు కంపెనీ ఇవ్వవలసుంటుంది. మీకు వీలై, ఇష్టమైతేనే!" అంది.

"రోజులో ఎంత సమయం కేటాయించ వలసుంటుంది?" అడిగాను.

"రెండు, మూడు గంటలు సరిపోతుందను కుంటాను. అతను గాంధీనగర్లోని ఒక హోటల్లో దిగాడు. మన కవి సమ్మేళనానికి ఇంకా నాలుగు రోజులు టైముంది కదా! అతను ఇండియా చూడ్డానికి కొంచెం ముందుగానే వచ్చాడు. ఎవరైనా ఇంగ్లీషులో బాగా మాట్లాడే ఒక స్థానిక కవి మిత్రుణ్ణి పరిచయం చెయ్యమని అడిగాడు. వెంటనే మీరు గుర్తుకొచ్చారు. మీరు సరేనంటే, అతని ఫోన్ నెంబర్ ఇస్తాను. మాట్లాడండి," అంది. నేను సరేనన్నాను.

ఆ జెర్మనీ నుంచి వచ్చిన ఫ్రెంచ్ కవి పేరు ఆల్బర్ట్. మేరీ ఇచ్చిన నంబర్ కు ఫోన్ చేశాను. అది కలవలేదు. అప్పుడు నన్ను నేను క్లుప్తంగా పరిచయం చేసుకుంటూ, వాట్సప్ మెసేజ్ పెట్టాను. ఆ రోజు రాత్రి నాకు అతన్నుంచి ఫోనొచ్చింది. అతని మాతృ భాష ఫ్రెంచ్ అయినాకూడా, అతని ఆంగ్లం కాస్త నెమ్మదిగా, స్వచ్ఛంగా, ప్రత్యేకంగా వుంది.

"సారీ మిస్టర్ శివ్, నేను మీ ఫోన్ మెసేజ్‌కు వెంటనే స్పందించలేకపోయాను. ఆ సమయంలో నేను మీ ఊళ్లోని కనకదుర్గ గుడిలో ఉన్నాను," అన్నాడు. "ఏం ఫర్లేదు మిస్టర్ ఆల్బర్ట్. మేరీ మీగురించి చెప్పింది. మనం ఎప్పుడు కలుద్దాం?" అన్నాను. "రేపు ఉదయం నేనుండే హోటల్‌కు రాగలరా? తొమ్మిదిన్నర ప్రాంతంలో," సూచించాడతను. తానుండే హోటల్ పేరు చెప్పాడు.

మరునాడుదయం నేను ఆల్బర్ట్‌ను హోటల్ లాబీలో కలిశాను. ఇద్దరం అతని రూంలోకి వెళ్లాం. రూం చాలా చిన్నగా ఉన్నా, శుభ్రంగా, పొందిగ్గావుంది. అతను ఆరడుగుల పొడవుతో, ఎరుపు, తెలుపు కలగలసిన శరీర ఛాయతో, బక్కపలుచగా, దృఢంగా వున్నాడు. అతని వయసు నేను అంచనా వెయ్యలేకపోయాను. ముప్పైకి పైన ఎంతైనా ఉండొచ్చనిపించింది. అయినా అతను అలాంటి భౌతిక, లౌకిక అంశాలకు అతీతంగా ఉన్నట్లు నాకు, అతనితో పెద్ద పరిచయం లేకపోయినా అనిపించింది. కొంచెం సేపయ్యాక నేను "బయటెక్కడన్నా కూర్చుని మాట్లాడుకుందామా?" సూచించాను. "తప్పకుండా," అన్నాడు ఆల్బర్ట్. లిఫ్ట్ రావడం ఆలస్యమౌతూండడంవల్ల, మేము నెమ్మదిగా మెట్లు దిగుతున్నాము. రెండవ అంతస్తులోకి లిఫ్ట్ రాగానే, ఆల్బర్ట్ బయటకు నడిచాడు. అతన్ని నేననుసరించాను. అక్కడ కారిడార్లో, ఒక మూలగా, మెట్ల దారి పక్కన ఒక చిన్న బల్లవుంది. దాని మీద ఇద్దరు కూర్చోవచ్చు. అక్కడ నిశ్శబ్దంగా వుంది. "ఇక్కడ కూర్చుని మాట్లాడుకుందామా?" అడిగాడు ఆల్బర్ట్.

మా సంభాషణ ప్రారంభించాము. నా గురించి క్లుప్తంగా విన్న తర్వాత, తన గురించి చెప్పడం ప్రారంభించాడతను. ప్రస్తుతం జెర్మనీలో ఉంటున్నాడని, తన మాతృ భాష 'ఫ్రెంచ్' లో కవిత్వం, రచనలు చేస్తాడని, తాను, ఇక్కడ పాల్గొనవలసిన 'అంతర్జాతీయ బహుభాషా కవి సమ్మేళనం' ప్రారంభమవ్వడానికి మూడు రోజుల సమయమున్నా, భారత దేశం మీద, ముఖ్యంగా, అమరావతి గురించి, కూచిపూడి నాట్యం గురించి, ఒక పుస్తకం రాయాలనే సంకల్పంతో ఉన్నందువల్ల, ముందుగా వచ్చానని చెప్పాడు. తాను పూర్తి సమయం రచనలు చెయ్యడంలోనే గడుపుతాడని, తన భార్య జెర్మనీలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూవుందని అన్నాడు. తాను స్విట్జర్లాండ్‌లో పుట్టాడనీ, స్కూల్లో మాతృ భాష ఫ్రెంచ్‌లో చదువుకున్నా, ఆంగ్లభాష కూడా



నేర్చుకున్నాడట.

మేము కొంతసేపు మాట్లాడుకున్నతర్వాత, తనకు అమరావతి చూడాలనుందని, నేను తనతో వస్తే, సహాయకారిగా ఉంటానని చెప్పాడు. నేను కూడా ప్రస్తుతం నా పూర్తి సమయాన్ని రచనా వ్యాసంగంలోనే గడుపుతుండడం వల్ల అతని ప్రతిపాదనకు అంగీకారం తెలిపాను. కొద్దిసేపయ్యాక హోటల్లోంచి బయటపడ్డాము. ముందుగా తను ఏ.టి.ఎం లో కొంత నగదు తీసుకున్నాడు. దారిలో కొందరు టిబెట్‌కు చెందిన సన్యాసులు కనిపించారు. వాళ్లు నన్ను దగ్గరలో ఉండే శాకాహార హోటల్ గురించి వాకబు చేశారు. ఆల్బర్ట్ వాళ్లతో మాటలు కలిపాడు. తర్వాత మేము హోటల్‌కు తిరిగి వస్తుంటే, దారిలో రోడ్డు మీద ఒక చనిపోయిన సీతాకోకచిలుక శరీరం రెక్కలతో పాటు కనిపించింది. దాన్నతను ఎంతో జాగ్రత్తగా, అపురూపంగా, తన దగ్గరున్న డైరీ లాంటి పుస్తకంలో దాచుకున్నాడు. తర్వాత నన్ను చూసి చిన్నగా నవ్వాడు.

అమరావతికి మధ్యాహ్నం రెండున్నర గంటలకు బయల్దేరడానికి నిర్ణయించుకున్నాం. ఆల్బర్ట్‌ని మా ఇంటికి భోజనానికి పిలుద్దామనిపించింది. ఆ రోజు నా శ్రీమతికు సెలవు. ముందుగా ఆమెకు ఫోన్ చేసి విషయం చెప్పాను. ఆమె కాస్త కంగారు పడినట్లుంది. ఒక అనుకోని అతిథిని, అదీ ఒక విదేశీయుణ్ణి

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన

# ఆత్మీయ స్నేహం

## బీవీ శివప్రసాద్



ఉన్నట్లుండి ఇంటికి భోజనానికి ఆహ్వానిస్తే ఆమె పరిస్థితి ఎలా ఉంటుందో నేనర్థం చేసుకున్నాను. నా శ్రీమతి “అలాగే, ఆయన్ని మనింటికి తీసుకురండి. కానీ నాక్కొంచెం సమయమివ్వండి. అసలాయనకు ఏం చేసి పెట్టాలో నాకు అర్థం కావడంలేదు,” అంది. భోజనానికి ఆల్బర్ట్‌ను ఆహ్వానించగానే అతను

“థాంక్యూ శివ్! కానీ మీ శ్రీమతి ఇలా సడన్‌గా చెపితే కంగారు పడుతుందేమో కదా!” అన్నాడు. మళ్లీ “మీ ఆహ్వానానికి నా ధన్యవాదాలు, కానీ మీరేం తింటే, నాకదే పెట్టండి. ప్రత్యేకంగా నాకోసం ఏం చెయ్యక్కర్లేదు,” అన్నాడు.

మేమిద్దరం, మరి కాస్త సమయం హోటల్ లాబీలో గడిపాము. ఎన్నెన్నో విషయాలు మాట్లాడుకున్నాం. అతి తక్కువ సమయంలోనే, ఆల్బర్ట్‌కు, నాకు మధ్య, స్వేచ్ఛగా మాట్లాడుకునే చనువు కలిగింది. ఒంటిగంట ప్రాంతంలో నా స్కూటర్ మీద మా ఇంటికి బయలుదేరాం. ఆల్బర్ట్‌కు ఇది మన దేశంలో మొదటి పర్యటన. నేను దారి వెంట మా ఊరి విశేషాలు వివరిస్తూ ఉన్నాను. అతను ఆసక్తిగా విన్నాడు. ఇంట్లో నా శ్రీమతి పద్మకు ఆల్బర్ట్‌ను పరిచయం చేశాను. రెండు చేతులూ జోడించి అతను చక్కగా ఆమెకు నమస్కారం చేశాడు. పరిచయాలయ్యాక ఆమె ఉద్యోగం గురించి, మా పాప గురించి వివరాలడిగాడు. ఆ సమయంలో మా అమ్మాయి స్కూల్లో ఉంది. పాపకోసం ఆల్బర్ట్ ఒక చాక్లెట్ ఇచ్చాడు. అది పుదీనా సువాసన, రుచి కలిగిన చాక్లెట్. పద్మ ముందుగా అతనికి కప్పులో, తను చేసిన పాయసం ఇచ్చింది. అది ఎలా చేస్తారని అతనామెనడిగాడు. తర్వాత పద్మ “మీకు పిల్లలెంత మంది?” అని అతన్నడిగింది.

“మాకు పిల్లల్లేరు. పుస్తకాలే నాకు పిల్లలతో సమానం,” అని చిన్నగా నవ్వాడు. ఆ సమాధానం నాలో ఒక సన్నని ప్రకంపనని కలిగించింది. పుస్తకాలంటే అతనికున్న ప్రేమ నాకర్థమయ్యింది. తర్వాత నా రచనా వ్యాసంగం గురించి వాకబు చేశాడు. నేను నా కవితా సంపుటిని అతనికిచ్చాను. ఆ సంపుటి పేరేంటని నన్నడిగాడు. తర్వాత దాని అర్థం అడిగాడు. నేను చెప్పిన సమాధానాన్ని శ్రద్ధగా విన్నాడు. తర్వాత కొద్దిసేపట్లోనే, పద్మ మా ఇద్దరికీ భోజనం వడ్డించింది. అతి సాధారణంగా ఉన్న, మా శాకాహార పదార్థాలను, వాటి గురించి వివరాలడుగుతూ తిన్నాడు. అదయ్యాక కొన్ని ఫొటోలు తీసుకున్నాము. చివరగా మేం హోటల్‌కు బయలుదేరే ముందు పద్మతో...

“మీరు నాకు పెట్టిన పయసం (పాయసం) చాలా బాగుంది,” అన్నాడు. అప్పుడు పద్మ, ఒక చిన్న డబ్బాలో, కొంత పాయసాన్ని పెట్టి, అతనికందించింది. అతను మహదానందపడిపోయాడు. అతను ఇంట్లో ఉన్నంతసేపూ, నేను పద్మతో ఆంగ్లంలోనే మాట్లాడాను. మా ముగ్గురి సంభాషణ మొత్తం ఆంగ్లంలోనే జరిగింది. మన మాతృభాష తెలియని వ్యక్తి, అందులోనూ విదేశీయుడు మనతో ఉన్నప్పుడు తెలుగులో మాట్లాడుకుంటే, ముందు అతనికి అది అర్థంకాకపోగా, అతని గురించి మనమేదో వ్యతిరేకంగా మాట్లాడుకుంటున్నామనే అపోహకు దారి

**నిజానికి నేను హేతువాదిని. నాకు దేవునిమీద కన్నా ఎక్కువగా, భక్తి సంగీతం మీద భక్తి, ఆసక్తి ఉన్నాయి. ఆ సంగీతంలో నాకు ఒక మాంత్రిక సంగీత శక్తి వినిపిస్తుంది. అందుకే నేను ఆ పాటలను బాగా ఇష్ట పడతాను. నేను కొన్నాళ్లు శాస్త్రీయ సంగీతం మా అమ్మాయితో బాటుగా నేర్చుకున్నాను కూడా!**



తీయవచ్చు. అందుచేత నేను జాగ్రత్త వహించి, అతని సమక్షంలో పద్మతో, ఆంగ్లంలోనే సంభాషించాను. నేను కొంతకాలం అమెరికా, ఐరోపా, ఇంకా ఇతర దేశాల్లో పనిచేసినందువల్ల, విదేశీయుల గురించి కొంత అవగాహన వుంది.

మధ్యాహ్నం ఆల్బర్ట్, నేను కార్లో, అమరావతికి బయలుదేరాము. ప్రయాణం చేసినంతసేపూ, ఇద్దరం ఏదో ఒకటి మాట్లాడుకుంటూనే ఉన్నాము. ఈ మధ్య కాలంలో నేనెప్పుడూ అంతసేపూ ఏకధాటిగా మాట్లాడలేదు. కొంత కాలం క్రితం నేను ఇంజనీరింగ్ కాలేజీలో పాఠాలు చెప్పేటప్పుడు తప్ప! అతనడిగే అన్ని ప్రశ్నలకు నేను నాకు తెలిసినంతవరకు సమాధానాలు చెప్పాను. అవి ఆషామాషీ ప్రశ్నలు కావు. మన సంస్కృతి గురించి, ప్రాంతాల గురించీ అతను అడుగుతూనేవున్నాడు. నేను స్పందిస్తూనే వున్నాను. అతనికి మన దేశం పట్ల ఉన్న ఆసక్తి, ప్రేమను చూసి, అతనంటే గౌరవ భావం పెరగసాగింది.

మేము మాటల్లో ఉండగానే, అమరావతి చేరుకున్నాము. ఆల్బర్ట్ ముందుగా అక్కడి స్తూపాన్ని చూద్దామన్నాడు. ప్రవేశ ద్వారం వద్ద టికెట్లు తీసుకుని లోపలికి వెళ్లాం. ఆ ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతూ, ఒక ఉద్యానవనంలావుంది. డిసెంబర్ మాసం కావడంతో వాతావరణం హాయి గొలుపుతూవుంది. ఆల్బర్ట్ గబగబా స్తూపం దగ్గరకు వెళ్లాడు. అక్కడికి చేరుకోగానే అతని కళ్లలో ఒక మెరుపును చూశాను. తన దగ్గర ఉన్న కెమెరాతో, ఫోటోలు తీసుకుంటూ, శిలాఫలకాలపైనున్న అక్షరాలను చదువుతూ, మధ్యమధ్యలో నన్ను ప్రశ్నలడుగుతూ అతను ఆ పరిసరాలతో మమేకమై పోయాడు. అలా ఒక గంట గడిచింది. స్తూపం వృత్తాకారంలో చాలా పెద్దగా, ఒక వింత అనుభూతి, ఆసక్తి కలిగిస్తూవుంది. తను డైరీలో కొన్ని వివరాలు రాసుకున్నాడు.

'మహాస్తూపం'గా పేరు పొందిన బౌద్ధ స్తూపం స్థాపం బహుశా క్రీ.పూ మూడవ శతాబ్దానికి చెంది, ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. ఆ స్థలంలోని కొన్ని ముఖ్యమైన శిల్పాలు ప్రస్తుతం భారతదేశంలోని, విదేశీ, సందర్శనశాలల్లో ఉన్నాయి. స్తూపాన్ని 'మహా చైత్యము' అని కూడా అంటారు. పాశ్చాత్యుడైన మెకెంజీ మహాశయుడు 1796వ సంవత్సరంలో, శిథిలావస్థలో ఉన్న స్తూపం గురించి తెలుసుకుని, ఆ ప్రాంతంలో తవ్వకాలు కొనసాగించి, కొంత ముఖ్యమైన సమాచారాన్ని రాబట్టాడట. తర్వాత స్తూపం పునర్నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేశాడు. అక్కడి స్థానికులు స్తూపాన్ని ధ్వంసం చేసి, ఇటుకలు, సున్నపురాయి తీసుకుని తమకోసం ఇళ్లు నిర్మించుకున్నారు. అదే ఒక విదేశీయుడు శ్రమకోర్చి, దాని పునర్నిర్మాణాన్ని చేపట్టాడు! అతని చలవే ప్రస్తుతం మిగిలి ఉన్న స్తూపం. 'ఎంత వైచిత్రి?', ఆ తర్వాత నేను, ఆల్బర్ట్ దగ్గరలోనేవున్న మ్యూజియం చూశాము.

ఆల్బర్ట్ చాలా ఉత్సాహంగా, మ్యూజియంలో కలియ తిరిగాడు. ఫొటోలకు అనుమతి ఉన్న దగ్గర, తన కెమెరాను క్లిక్ మనిపించాడు. తన పుస్తకంలో విరివిగా ముఖ్యమైన సమాచారాన్ని రాసుకున్నాడు. నన్ను కొన్ని సందేహాలడిగాడు. దాదాపు గంటసేపు అక్కడ గడిపిన తర్వాత మేమిద్దరం, అమరావతిలో కృష్ణా నది ఒడ్డునున్న అమరలింగేశ్వరుని ఆలయంలోకి ప్రవేశించాం.

చాలాసేపు గుడి ఆవరణలో కలియ తిరిగాము. ఆల్బర్ట్ నాపై ప్రశ్నల వర్షం కురుస్తూనేవుంది. ఆ ఝడిలో నా బుర్ర తడుస్తూనే వుంది. అయితే అది విసుగును కాక, హాయిని కలిగిస్తూ వుంది. గుడిలోంచి బయటకు వచ్చి, కృష్ణానది ఒడ్డున కాసేపు విశ్రమించాము. ఆల్బర్ట్ ఒక ఆసక్తికరమైన విషయం చెప్పాడు. తాను విజయవాడలో కనకదుర్గమ్మ గుడికి వెళ్లినప్పుడు, అక్కడ ఒక పూజారి, ఇతనితో కాసేపు మాట్లాడాడట. ఇతనికి ఈశ్వర్ అని పేరు కూడా పెట్టాడట. ఆ పేరుకు అర్థం తెలుసుకున్న ఆల్బర్ట్ నాతో "శివ్, ఇకనుంచి నన్ను ఈశ్వర్ అని పిలవండి ప్లీజ్. ఆ పేరులో నాకేదో శక్తి ఉన్నట్లనిపిస్తోంది," అన్నాడు.

నిజానికి నేను హేతువాదిని. నాకు దేవునిమీద కన్నా ఎక్కువగా, భక్తి సంగీతం మీద భక్తి, ఆసక్తి ఉన్నాయి. ఆ సంగీతంలో నాకు ఒక మాంత్రిక సంగీత శక్తి వినిపిస్తుంది. అందుకే నేను ఆ పాటలను బాగా ఇష్ట పడతాను. నేను కొన్నాళ్లు శాస్త్రీయ సంగీతం మా అమ్మాయితో బాటుగా నేర్చుకున్నాను కూడా! ఆల్బర్ట్ అలా అడిగినప్పటినుంచి నేను అతన్ని 'ఈశ్వర్' అనే పిలుస్తున్నాను. ఆ పేరు విని అతను పులకించిపోతున్నాడు. మేమిద్దరం నది ఒడ్డుకు వెళుతుంటే, ఒక బిచ్చగాడు ఎదురై చెయ్యి చాచాడు. నేను అతన్ని పట్టించుకోలేదు కానీ, ఈశ్వర్ అతనికి యాభై రూపాయల నోటిచ్చాడు. ఈశ్వర్ నన్నడగకపోయినా, నేనతనితో "ఈ బిచ్చగాళ్లను ప్రోత్సహించకూడదు," అన్నాను. "ఎందుకని?" అడిగాడు ఈశ్వర్.

"వీళ్లేదైనా పని చేసుకుని బతకొచ్చుకదా! ఇలా సోమరిగా అడుక్కోకపోతే!" అన్నాను. అప్పుడు అతను "వికలాంగులు, రోగులు అయిన బిచ్చగాళ్ల విషయంలో కూడా అంతేనా?" అని యథాలాపంగా అడిగాడు. నేను సాధారణంగా బిచ్చగాళ్లకు డబ్బివ్వను. అనాథ శరణాలయాల్లో అప్పుడప్పుడూ, కొంత తృణమో, పణమో, పండ్లో, బట్టలో ఇస్తానుగానీ! అయితే ఈశ్వర్ ప్రశ్న నన్నాలోచింప చేసింది. అప్పటికి చీకట్లు నెమ్మదిగా ముసురుకుంటున్నాయి. ఈశ్వర్ గుళ్లోనూ బయటా, చాలా ఫోటోలు తీసుకున్నాడు. మా తరవాతి మజిలీ అమరావతిలోని బుద్ధుని విగ్రహం.

అమరావతిలోని మరో ప్రధాన ఆకర్షణ, 125 అడుగుల ఎత్తు కలిగిన ధ్యాన బుద్ధుని విగ్రహం. అది 4.5 ఎకరాల స్థలంలో, ఎనిమిది స్తంభాల మీద నిర్మితమైవుంది. ఆ ఎనిమిది స్తంభాలూ, బుద్ధునిచే విముక్తి కోసం ప్రతిపాదితమైన ఎనిమిది మార్గాలకు ప్రతీకలు. విగ్రహానికి క్రింది భాగంలో, మూడు వరుసల్లో, ఒక సందర్శనశాల కూడా ఉంది. దీపాల వెలుగులో గౌతముడు అఖండమైన కాంతితో వెలిగిపోతున్నాడు. నేను, ఈశ్వర్ చాలా సేపు, ఆ చల్లని, ప్రశాంత వాతావరణంలో గడిపి విజయవాడకు తిరిగి వచ్చాము. ఆ తర్వాతి రోజు నేను ఈశ్వర్‌ను హోటల్లో కలిశాను. అతను ముందు రోజు మేము కొద్ది సేపు కూర్చుని మాట్లాడుకున్న స్థలాన్ని మేము మెట్లు దిగుతుండగా, తదేకంగా చూస్తూ

"ఇక్కడే కదా శివ్, మనం నిన్న కూర్చుని మాట్లాడుకుంది.." అని ఒక ఆరాధనా భావంతో అన్నాడు. తర్వాత కొంతసేపు మేము అతని గదిలో కూర్చున్నాము. నేను లోపల అతను చేసిన ఒక చిన్న ఏర్పాటు చూసి, సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను- కిటికీకి పక్కనున్న చిన్న బల్లమీద అతను దుర్గాదేవి పటం ఉంచాడు. దానికెదురుగా, కొన్ని పుస్తకాలున్నాయి. వాటిలో, రవీంద్రుని గీతాంజలి, భగవద్గీత, ప్రక్కనే నా కవితా సంపుటి ఉన్నాయి. పోయిన సంవత్సరం జరిగిన కవి సమ్మేళనం సందర్భంగా ప్రచురితమైన వివిధ జాతీయ, అంతర్జాతీయ కవులకు చెందిన కవితలు ముద్రించిన పెద్ద పుస్తకం కూడా ఉది. నిజానికి, మేరీ నా గురించి అతనికి చెప్పిన తర్వాత, తన దగ్గరున్న ఆ పుస్తకంలోని నా కవితను చదివాడట. అది చదివిన ఈశ్వర్ మేరీని నాగురించి మరిన్ని వివరాలడిగాడట. అది విన్న తర్వాత నాకు

ఒకరకమైన పులకింత కలిగింది. అతను 'గోడలు' (WALLS అన్న శీర్షికతో ఉన్న నా ఆంగ్ల కవితను పుస్తకంలోంచి చదివి దాన్ని నా ముందు విశ్లేషించాడు. తను

"వాల్స్" అన్న మీ కవితలో, మీరు మనుషులు తమంతకు తాము వివిధ రకాల పరిమితులను విధించుకుని, తమలోకి తాము కుంచించుకు పోవడం గురించి చాలా బాగా రాశారు. అలా కాకుండా, విశాలమైన దృక్పథం కలిగి, మనసుల మధ్య దగ్గరతనం ఉండాలన్న మీ సూచన, ఆలోచనా శైలి, నాకు నచ్చాయి," అన్నాడు. ఆతర్వాత మేమిద్దరం కొంచెం సేపు భగవద్గీత గురించి చర్చించుకున్నాము. అతనికి భగవద్గీత మీద అపారమైఅన నమ్మకమున్నట్లు నాకు అతని మాటల ద్వారా నిర్ధారణయ్యింది.

నేను క్రితం రోజు నిర్విరామంగా ఈశ్వర్‌తో జరిపిన సంభాషణల వల్ల బొంగురుపోయిన నా గొంతుతోనే, రెండు శ్లోకాలు గీతలోంచి వినిపించాను. అవి 'పార్థాయ ప్రతిబోధితాం', నా కిష్టమైన, 'దుఃఖేషు అనుద్విగ్నమన సుఃఖేషు విగత స్పృహః' అన్నవి. తర్వాత వాటి అర్థాలు కూడా చెప్పి, ఘంటసాల పాడిన భగవద్గీతలోంచి, కొన్ని శ్లోకాలు ఆయన గొంతులోంచే, యుట్యూబ్‌లో వినిపించాను. అవి విన్న ఈశ్వర్ చాలా ఆనందించాడు. తన పుస్తకంలో వాటి గురించి క్లుప్తంగా రాసుకున్నాడు కూడా! తను నిజానికి, రవీంద్రుని 'గీతాంజలి' చదివి, ఉత్తేజితుడై, మన దేశాన్ని సందర్శించాలన్న నిర్ణయం తీసుకున్నాడట. తర్వాత అతను "నేను మీకు ఒక పాట వినిపిస్తాను. వినిపించమంటారా?" అని కొంచెం మొహమాటంగా అడిగాడు. నేను "అలాగే," అని ఆసక్తిగా నా అంగీకారం తెలిపాను.

అప్పుడు ఈశ్వర్ తన సంచిలోంచి ఒక వేణువు తీశాడు. ముందుగా 'ముద్దుగారే యశోద' అనే అన్నమాచార్య కీర్తన, తర్వాత 'సారే జహాసె అచ్ఛా హిందూసితా హమారా' అన్న పాట, వేణువుతొ వినిపించాడు. నేను సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను. నాకు కూడా ఫ్లూట్‌తో కొంత అనుబంధముంది. అయితే నేను వాయించేది, 6 లేక 7 రంధ్రాలున్న హిందుస్తానీ బాణీకి చెందిన బాన్సురి. ఈశ్వర్ దగ్గరున్నది.. 8 రంధ్రాలు గల కర్ణాటిక్ శైలికి చెందిన వేణువు. సంగీతం ఒకటే అయినా, రెండింటి నిర్మాణంలో, వాయించే సౌలభ్యంలో కొంత తేడా ఉంది. నేను అచ్చెరువొంది చూస్తుండగా "నేను జెర్మనీలో మా ఊళ్లో ఉన్న ఒక భారతీయ సంగీత విద్వాంసుడి దగ్గర వేణువాదన అభ్యసిస్తున్నాను," అన్నాడు.

అది విన్న తర్వాత నా ఆనందాశ్చర్యాలకు అంతులేకుండాపోయింది. అతన్ని మనస్ఫూర్తిగా అభినందించాను. తర్వాత, 'తాను ఒక కుర్తా కొనుక్కోవాలని, నాట్యశాస్త్రానికి సంబం ధించిన పుస్తకం కావాలని,' అడిగాడు. నేనతన్ని ఏలూరు రోడ్డులోవున్న విశాలాంధ్రా బుక్‌హౌస్‌కు, తర్వాత ఒక ఖాదీ షాప్‌కు తీసుకెళ్లాను. తను కావలసినవి కొన్నాడు. బుక్ షాపులో విశాలాంధ్ర వారు ప్రచురించిన నా అనువాద కథల సంపుటి 'సుమాంజలి' కూడా కొన్నాడు. నేనాశ్చర్యంగా చూస్తుంటే "మీ పుస్తకాన్ని నేను ఇక్కడ ఎవరైనా ఒకరికి బహుమతిగా ఇస్తాను. అది ప్రత్యేకంగా ఉంటుంది" అన్నాడు. నేను సంబరపడి పోయాను. మధ్యాహ్నం తను ఇంకొక స్థానిక మిత్రుడితో కూచిపూడి వెళు తున్నట్లు చెప్పాడు (కూచిపూడి నాట్యం మూలాలు, దాని పరిణామ క్రమం గురించి అవగాహన పెంచుకోవడానికి). అక్కడితో నేను అతని దగ్గర సెలవు తీసుకున్నాను.

రెండ్రోజుల తర్వాత నగరంలోని ఒక ప్రముఖ హోటల్లో అంతర్జాతీయ బహు భాషా కవి సమ్మేళనం ప్రారంభమయ్యింది. గత నాలుగు సంవత్సరాలుగా అది క్రమం తప్పకుండా జరుగుతోంది. దేశ, విదేశాలనుంచి నూటా యాభై మంది కవులు వచ్చారు. 'మేరీ' ఆ కార్యక్రమానికి ముఖ్యమైన సంధానకర్తగా వ్యవహరిస్తూ ఉంది. అది రెండురోజుల కవితల పండగ. బహు భాషా జాతీయ కవులు తమ కవితలను ఆ వేదిక మీదనుంచి వినిపించే ఒక అద్భుత కార్యక్రమం. అంతలో ఈశ్వర్ నాదగ్గరకొచ్చాడు. అప్పుడతను రెండ్రోజుల క్రితం కొన్న తెల్లటి కుర్తా ధరించివున్నాడు. ఆ వస్త్ర ధారణలో అతను ఒక తేజస్సుతో వెలిగి పోతున్నాడు.



నేను క్రితం రోజు నిర్విరామంగా ఈశ్వర్‌తో జరిపిన సంభాషణల వల్ల బొంగురుపోయిన నా గొంతుతోనే, రెండు శ్లోకాలు గీతలోంచి వినిపించాను. అవి 'పార్థాయ ప్రతిబోధితాం', నా కిష్టమైన, 'దుఃఖేషు అనుద్విగ్నమన సుఃఖేషు విగత స్పృహః' అన్నవి.

"శివ్ మీ సహాయం కావాలి, నేను హిందూ సంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టుకోవాలను కుంటున్నాను. ఒక కవయిత్రి నా నుదిటిమీద కుంకుమ బొట్టు పెడతానని ముందు చెప్పింది కానీ, తాను వివాహిత అయినందున ఆమె అలా చెయ్యకూడదని ఎవరో చెప్పారట. అందుకని ఆమె నాకు క్షమాపణ చెప్పింది. తను చెయ్యలేనంది," అన్నాడు.

నేను వెంటనే నాకు బాగా తెలిసిన ఒక కవయిత్రినడిగితే, ఆమె ఒప్పుకుని, ఈశ్వర్ నుదిటిమీద చక్కటి బొట్టు పెట్టింది. ఈశ్వర్ దాని కోసం తన దగ్గర కుంకుం పొట్లాన్ని తయారుగా ఉంచుకున్నాడు కూడా! ప్రారంభ కార్యక్రమం తర్వాత కవి సమ్మేళనంలో ఈశ్వర్ వంతు వచ్చింది. ఈశ్వర్ వేదికపైకి వచ్చి, నేలమీద కూర్చున్నాడు. నాలో ఒకింత ఉత్కంఠ పెరిగింది.


అంతలో వేదిక మీదకు ఒక నర్తకి, లయబద్ధమైన అడుగులతో వేంచేసింది. ఈశ్వర్ ఫ్రెంచ్ భాషలో రాగయుక్తంగా, తన కవితను చదువుతున్నాడు. ఆ నర్తకి, కూచిపూడి శైలిలో నృత్యం చేస్తూవుంది. ఆ కార్యక్రమం ఒక పది, పదిహేను నిమిషాలపాటు కొనసాగింది. మేమందరం మంత్ర ముగ్ధుల మైపోయాము. కార్యక్రమం పూర్తయ్యిం తర్వాత అందరం లేచి నిలబడి కరతాళ ధ్వనులు చేశాం. అదొక అపూర్వ సందర్భం. ఫ్రెంచ్ కవిత్వం, భారతీయ (కూచిపూడి) నృత్యం సంగమించి సృష్టించిన శ్రవణ, దృశ్య కావ్యం! అలా ఆ రెండు రోజులు అత్యద్భుతంగా, కళాత్మకంగా గడచిపోయాయి. వెళ్లే ముందు ఈశ్వర్ నాతో "నన్ను మీకు తెలిసిన ఏదైనా అనాథాశ్రమానికి తీసుకు వెళ్లండి. నేను నిన్న నా భార్యతో మాట్లాడాను. మేము ఇక్కడి పాపను పెంచుకోవాలనుకుంటున్నాం," అన్నాడు.

నేను అతన్ని నాకు తెలిసిన ఒక అనాథాశ్రమానికి తీసుకు వెళ్లాను. తను సరస్వతి అన్న పేరుగల ఒక నాలుగేళ్లమ్మాయిని దత్తత తీసుకోవడం కోసం ఎంపిక చేసుకున్నాడు. కొన్నిరోజులు పోయాక ఇండియా వచ్చి ఆ అమ్మాయిని తీసుకు వెళతానని ఆశ్రమ నిర్వాహకులకు చెప్పి జెర్మనీ వెళ్లిపోయాడు. కొంత కాలమయ్యాక, అన్నట్లుగానే వచ్చి ఆ పాపను తనతో తీసుకెళ్లాడు. అతను వచ్చేముందే, నేను పాస్పోర్ట్, మిగతా కావలసిన పత్రాలను సిద్ధం చేశాను. ఈశ్వర్ నాతో ఫోన్లో సంభాషిస్తూ, ఇ మెయిల్స్ పంపుతూ, చెయ్యవల్సిన ఏర్పాట్లు చేశాడు. తర్వాత కొంత కాలానికి, తాను ఫ్రెంచ్ భాషలో, అమరావతి, కూచిపూడి నృత్యాల గురించి రాయాలనుకున్న పుస్తకం పూర్తయ్యిందని, త్వరలో ముద్రితమవుతుందని మెయిల్లో తెలిపాడు.

మా స్నేహబంధం సుగంధభరితంగా కొనసాగుతూవుంది. ఈశ్వర్ గుర్తుకొచ్చినప్పుడల్లా – 'జయహో భారతీయ సంస్కృతి', 'జయహో వసుధైక కుటుంబకమ్..' భావన నాలో మార్మోగు తూంటుంది. జయహో!! ★

# మధునాపంతుల వారి

**ఆధునిక సంప్రదాయ పద్యకవుల్లో ప్రతిభ, వ్యుత్పన్నత, అభ్యాసం సమపాళ్లలో సముపార్జించుకున్న మహాకవి మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రశంసించినట్లు 'పాండిత్య స్ఫోరకమైన కవితాధార, లలిత మాధుర్యమైన కవితా శైలి రెండూ దైవానుగ్రహం వల్ల మధునాపంతుల వారికి సిద్ధించాయనటం' వాస్తవం. విశ్వనాథ వారి కవితాధార, కృష్ణశాస్త్రి, కరుణశ్రీ వంటి కవుల శైలీలాలిత్యం మధునాపంతుల వారి ఆంధ్ర పురాణంలో కనిపిస్తాయి.**




మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి మార్చి 5, 1920 తేదీన యానాం దగ్గర ఐలెండ్ పోలవరంలో మాతామహుల ఇంట జన్మించారు. ఆయన స్వగ్రామం యానాం దగ్గర పల్లెపాలెం. తల్లి లచ్చమాంబ, తండ్రి సత్యనారాయణమూర్తి. ఆంధ్ర పురాణం అవతారికలో తండ్రిని గూర్చి చెపుతూ అనుక్షణం నన్ను తీర్చిదిద్దాలన్న తపనతో తానొక పసివాడై అక్షరాభ్యాసం చేయించాడు. శబ్దమంజరిని బోధిస్తూ తన గొంతు కలిపాడు. తండ్రిగా తానెంతో బాధ్యత తీసుకొని సాహిత్యంతో పాటు ధార్మిక సాహిత్యాన్ని బోధించాడు. పిదప మధునాపంతుల వారి విద్యాభ్యాసం ప్రసిద్ధ గురువైన ఓలేటి వెంకటరామశాస్త్రి వద్ద సాగింది. ఆబాల్య ప్రతిభా వంతుడైన మధునాపంతుల వారి పాండిత్యానికి ముగ్ధుడైన గురువు ఓలేటి వారు ఆశీర్వదిస్తూ ...' అసమానంబగు పాండితీ విభవమార్జించి మాకెల్ల నం/తనము గూర్చుచు నత్కకవీశ్వరత నౌన్నత్యంబునుంగీర్తియున్/వసుధం పెంపు వహింప వర్ధిల్లగదె వత్సా! చిరంజీవివై / పసివానిన్ నినుగూర్చి పెక్కు పలుకన్ భావ్యంబె మా బోంట్లకున్' అన్నారు. గురువు శిష్యుడిని ప్రశంసించటం సమంజసం కాదన్నది పండితాభిప్రాయం. శిష్యుడి పాండిత్య ప్రతిభకు ముగ్ధుడైన గురువు సత్కవిగా కీర్తిప్రతిష్టలు పొందాలని ఆశీర్వదించారు. భవభూతి ఉత్తర రామచరిత్రలో చెప్పినట్లు 'రుషితుల్యులైన వారి వాక్కు వెంట అర్థం పరిగెత్తుతుందట. రుషితుల్యుడైన గురువు ఆశీస్సు అక్షర సత్యమైంది. ఆయన ఆశీర్వ దించినట్లు ఆంధ్రపురాణ మహాకవిగా మధునా పంతుల వారు లబ్ధప్రతిష్టులయ్యారు.

**ఆంధ్రపురాణ రచనా విశేషాలు:** 20వ శతాబ్దిలో అభ్యుదయ హేతువాద భావజాలం విస్తరిస్తున్న స్థితిలో బృహత్ పద్యకావ్యాలకు ఆదరణ ఉండదనే అభిప్రాయం పాఠకుల్లో ఉంది. కానీ గడియారం వేంకటశేష శాస్త్రి వారి శివభారతం, రాజశేఖర శతావధానిగారి రాణాప్రతాప చరిత్ర వంటివి ఆదరణ పొందాయి. మధునాపంతుల వారు ఆంధ్రజాతి చరిత్రను ఆమూలాగ్రంగా బృహ త్కావ్యంగా రచించాలన్న సంకల్పంతో ఆంధ్రజాతి మహేతిహాసంగా 1954లో ఆంధ్ర పురాణం రచించారు.

ఆంధ్రదేశాన్ని పాలించిన రాజవంశాల వారి పేర్లతో ఈ కావ్యాన్ని తొమ్మిది పర్వాలుగా విభజించారు. ఇందులో 1. ఉదయ, 2. సాతవాహన, 3. చాళుక్య, 4. కాకతీయ, 5. పునఃప్రతిష్ట, 6. విద్యానగర, 7. శ్రీకృష్ణదేవరాయ, 8. విజయ, 9. నాయకరాజ పర్వాలుగా వర్గీకరించారు. ఇందులో నన్నయ భారతావతారికను అనుసరించి అవతారిక ప్రవేశపెట్టారు.

మొదటిదైన ఉదయపర్వంలో ఆంధ్రుల ఉదయాన్ని తెలిపే కథాంశం ఉంది. ఇందులో చారిత్రక పూర్వయుగం నాటి హరిశ్చంద్ర కథను ఐతరేయ బ్రాహ్మణం ఆధారంగా రచించారు. హరిశ్చంద్రుడు తన కన్న కొడుకుని యాగ పశు వుగా బలిచ్చే సందర్భంలో నవ్వు గాని నవ్వు నవ్వినట్లు రచయిత వర్ణించాడు. ఆధునిక కాలంలో శాస్త్రవిజ్ఞానం ఊహాకందనంత వేగంతో పురోగ మిస్తున్నప్పుడు హరిశ్చంద్రుడి వంటి కట్టుకథలు నమ్మి చారిత్రక కావ్యాలు వ్రాయటం సమంజసం కాదని కొందరు విమర్శించారు. మధునాపంతులవారు ఆంధ్రపురాణం అని పేరు పెట్టినా అందులో పురాణ లక్షణాలేవి లేవని స్పష్టంగా చెప్పారు. దీన్నొక చారిత్రక కావ్యంగానే రచించారు. రెండోదైన సాతవాహన పర్వంలో దీపకర్ణి మహారాజు చరిత్రను సవివరంగా వర్ణించాడు. దీపకర్ణి వేటకు వెళ్లినప్పుడు సంతానం లేని ఆయనకు సాతుడనే బాలుడు దొరికాడు. ఆ బిడ్డను తెచ్చుకొని అపురూపంగా పెంచుకున్నాడు. అతనే సాతవాహనుడిగా ప్రసిద్ధికెక్కాడు. అతడే హాలుడిగా, శాతవాహనుడిగా, శక పురుషుడిగా ప్రసిదికెక్కాడు. హాలుడు ధాన్యకటకం రాజధానిగా ఎందరో కవులు, కళాకారులను ఆదరించి సత్కరించాడు. ప్రాకృతాన్ని రాజభాషగా చేశాడు. ఆయన రాణీ లీలావతి సంస్కృత భాషా పండితు రాలు. రాణీ సరసంగా 'మోదకైస్తాదయ' (నీటితో కొట్టొద్దు) అన్నప్పుడు రాజుగారికి అర్థం కానందున రాణీ ముందు తలవంచుకోవల్సి వచ్చింది. తన ఆస్థాన పండితులను పిలిచి అతి తక్కువ కాలంలో తనను సంస్కృత భాషావేత్తగా చేయమని కోరాడు. గుణాఢ్యుడు తాను ఆరు సంవత్సరాలలో నిష్ణాతుడిగా చేయగలనన్నాడు. శర్వవర్మ తాను ఆరునెలల్లో చేయగలనన్నాడు. గుణాఢ్యుడు, శర్వవర్మపై కోపంతో నీవు ఆరునెలల్లో చేయగలిగితే 'నేను దేశభాషను సంస్కృత పాకృత భాషలను వదిలి అరణ్యవాసానికి వెళతానని' ప్రతిజ్ఞ చేశాడు. శర్వవర్మ కుమారస్వామి అనుగ్రహంతో రాజుని ఆరునెలల్లో సంస్కృత భాషాప్రవీణునిగా తీర్చిదిద్దాడు. గుణాఢ్యుడు తన మాటకు కట్టుబడి తపోదీక్షకు వనవాసానికి వెళ్లాడు. దీక్షాదక్షుడై 'గాథాసప్తశతి' ని రచించాడు. తన శిష్యులతో రాజు దగ్గరకు ఆ గ్రంథాన్ని పంపినప్పుడు రాజు దానిని అవమానించాడన్న ఆవేదనతో కావ్య హోమం నిర్వహించి తాళపత్రాలను దగ్ధం చేశాడు. తరువాత రాజు పశ్చాత్తాపంతో గుణాఢ్యుని వేడుకొని దగ్ధమౌతున్న తాళపత్రాలను సేకరించి గాథాసప్తశతిగా కూర్పు చేశాడు. గుణాఢ్యుడు శాంతించక అవమానభారంతో రాజును నిందించి పరమపదాన్ని చేరుకున్నాడు. ఈ ఘట్టాన్ని రచయిత కరుణార్ద్రంగా వర్ణించాడు. మూడోదైన చాళుక్యపర్వంలో రాజరాజనరేంద్రుడు ఆస్థానకవి నన్నయ్యను భారతాంధ్రీకరణకు పూనుకోమ్మని ఆత్మీయంగా స్వర్ణతాంబూలం ఇచ్చాడు. నారాయణభట్టు సహకారంతో నన్నయ్య ఆది, సభా పర్వాలను, అరణ్యపర్వంలో కొంతభాగాన్ని ఆంధ్రీకరించి అర్ధాంతరంగా మరణించాడు. నన్నయ్య మరణంతో రాజరాజు శోకతప్తుడై కుమిలిపోయాడు. ఈ పర్వంలో రాజరాజు వైదికమతాభిమానాన్ని, నన్నయ్య రాజరాజుల ఆత్మీయ స్నేహానుబంధాన్ని,

భారతాంధ్రీకరణలో నారాయణభట్టు ప్రాధాన్యాన్ని, రాజరాజు ఉదాత్తతను, వాఙ్మయ దృష్టిని సముచితంగా కవి వర్ణించాడు.

నాలుగోదైన కాకతీయ పర్వంలో ఓరుగల్లు రాజధానిగా కాకతీయ గణపతిదేవ చక్రవర్తి పాలనావైభవాన్ని గొప్పగా వర్ణించాడు. ఆయన వారసురాలు తెలుగు రాణీ రుద్రమ్మ ధీశక్తిని, ఆమె మనవడు ప్రతాపరుద్రుని రాజనీతిజ్ఞుడిగా, యువరాజుగా తీర్చిదిద్దిన విధానాన్ని కవి ఎంతో ప్రజ్ఞతో వర్ణించాడు. పర్వాలన్నింటిలో ఐదో పర్వంలో రాజవంశాల ప్రస్తావన లేకుండా కవి పునఃప్రతిష్టా పర్వంగా పేర్కొన్నాడు. ఇందులో ముసునూరి ప్రోలయ, కాపయ నాయకులతో పాటు రెడ్డి రాజుల చరిత్రను ఈ పర్వంలో వర్ణించాడు. కాకతీయుల అనంతరం సనాతనధర్మ ప్రతిష్ఠాపనకు కృషి చేసిన రాజులను గూర్చి ఇందులో ప్రస్తావించినందున ఈ పర్వానికి పునఃపతిష్టాపర్వం అనే పేరు ఔచిత్యంగా ఉంది. ఇందులో ఆంధ్రసాహిత్య చరిత్రలో



సత్యనారాయణశాస్త్రి

# మహేతిహాసం 'ఆంధ్రపురాణం'

స్వర్ణయుగంగా పేర్కొదగిన విద్యానగర రాజవంశ చరిత్రను విద్యానగర, శ్రీకృష్ణదేవరాయ, విజయ పర్వాలు మూడింటిలో సవివరంగా చర్చించారు. ఈ పర్వాల్లో శ్రీనాథుడు ప్రౌఢదేవరాయల ఆస్థానంలో గౌడడిండిమ భట్టును ఓడించి కనకాభిషేక సత్కారాన్ని స్వీకరించటాన్ని సముచితంగా వర్ణించాడు. శ్రీకృష్ణదేవరాయలవారి సువిశాల సామ్రాజ్యవైభవాన్ని, భువనవిజయ సభలో అష్టదిగ్గజ కవులను ఆదరించి పోషించిన తీరును మనోజ్ఞంగా వర్ణించాడు. చివరిదైన నాయక రాజపర్వంలో 17వ శతాబ్దిలో విజయ నగరరాజ్యంలో లెస్సగా విరిసిపండిన ఆంధ్రవైభవం, నాయక రాజుల పాలనలో వెల్లివిరిసింది. తంజావూరులో రఘునాథనాయకుడు, విజయ రాఘవనాయకుడు శత్రువులను గెలిచి సామ్రాజ్యాన్ని విస్తరించుకొన్నారు. గర్వంతో విర్రవీగిన మధుర మహారాజును పరిహసిస్తూ 'వీరెవరయ్యా ! మధుర మహారాజులే/ ఇట్లు కృపణులై పట్టువడన్ వీరికి వలసెనే' అన్నారు. మధునాపంతుల వారు ఈ సన్నివేశంలో తిక్కన భారతంలో ద్రోణుడు ద్రుపద మహారాజుని పరిహసించిన విషయాన్ని అనుసరిం చారు. ఈ పర్వంలో కవి నాయకరాజుల పాలనా వైభవాన్ని, సాహిత్య పోషణను సముచితంగా వర్ణిం చాడు.


ఆధునిక చారిత్రిక కావ్యాలలో ప్రసిద్ధమైనది ఆంధ్రపురాణం. ఆంధ్రపురాణ రచనవల్లనే మధునాపంతుల వారికి ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి

> **ఆధునిక చారిత్రిక కావ్యాలలో ప్రసిద్ధ మైనది ఆంధ్రపురాణం. ఆంధ్రపురాణ రచన వల్లేనే మధునాపంతుల వారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి కళాప్రపూర్ణ సత్కారం లభించింది. ఆంధ్రకల్యాణ అనే బిరుదు ఆయన్ను వరించింది. ఆంధ్ర పురాణ విశిష్టతను ఆధునిక మహాకవులు తుమ్మల సీతారామూర్తి, వేలూరి శివరామశాస్త్రి వంటి వారు గొప్పగా ప్రశంసించారు.**

కళాప్రపూర్ణ సత్కారం లభించింది. ఆంధ్రకల్యాణ అనే బిరుదు ఆయన్ను వరించింది. ఆంధ్ర పురాణ విశిష్టతను ఆధునిక మహాకవులు తుమ్మల సీతారామూర్తి, వేలూరి శివరామశాస్త్రి వంటి వారు గొప్పగా ప్రశంసించారు. డాక్టర్ కె రామోహన్రాయ్ ఆంధ్ర పురాణ విశిష్టతను ప్రశంసిస్తూ "సాధారణంగా పురాణాల్లో కనిపించే దైవభక్తికి మారుగా దేశభక్తి ఆంధ్రపురాణంలో కనిపిస్తుంది. ఆంధ్రజాతి కీర్తి గౌరవాన్ని చిరకాలం నిలపగల కావ్యమిది. ఆంధ్ర పురాణం ఒక్కటి చాలు వీరిని సుకవిగా ప్రస్తుతించ టానికి" అన్నారు. శాస్త్రిగారు శ్రీఖండం, చైత్రరథం వంటి ఖండకావ్యాలు ఛందోబద్ధంగా, మనోజ్ఞమైన శైలిలో రచించారు. పద్య కవిత్వమే కాకుండా 'ఆంధ్రరచయితలు ' అనే గ్రంథంలో 113 మంది ఆధునిక రచయితలను గూర్చి విమర్శ దృష్టితో సరళమైన గద్యశైలిలో రచించారు. కొన్నాళ్లు 'ఆంధ్రీ' అనే పత్రికను కూడా నడిపారు. ఆయన జీవితం ఉపాధ్యాయ వృత్తిలో పునీతమైంది. మహాకవిగా చరితార్థమైంది.


మధునాపమంతుల వారి ఆంధ్రపురాణంలో తెలుగు సంస్కృతీదీప్తిని, రాజవంశాల కీర్తిని, రాజాస్థానాల్లో విలసిల్లిన సాహితీపరిమళాల స్ఫూర్తినీ ఆకర్షణీయమైన సరళసుందరమైన శైలిలో అచ్చ తెలుగు పదాల పోహళింపుతో అక్షరబద్ధం చేశారు. ఆంధ్రజాతి ఉన్నంత వరకు ఆంధ్రపురాణం నిలిచి ఉంటుంది. మధునాపంతుల వారి కీర్తిని అజ రామరం చేసిన చిరస్మరణీయ కావ్యం ఆంధ్ర పురాణం.

(కేంద్ర సాహిత్య అకాడమీ వారు 5-03-2020 మధునాపంతుల వారి శతజయంతి సాహితీ సదస్సును నిర్వహిస్తున్న సందర్భంగా చదివిన వ్యాసం.)



డా॥పి.వి.సుబ్బారావు
9849177594, విశ్రాంత అధ్యాపకుడు






*“శ్రీమద్రమా రమణీ మణీర మణీయ*
*సరస చిత్తా బ్జంభర। పరాకు।”*

**ఓ శ్రీహరీ నీవు రమణీ కమనీయ సరస చిత్తా బ్జంభర పరాకు అని భక్తుడు చెప్పడంతో రమణితో సరససల్లాపాలు ఆడటానికి నీకు ఇది సమయం కాదు కనుక వెంటనే వచ్చి శత్రువును తుదముట్టించాలని పైన ప్రస్తావించిన పద్యంలో కోరుతున్నాడు కవి. శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విశాఖపట్నంలో సింహాచలంలో కొలువై ఉంది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఒరిస్సాకు చెందిన తూర్పు గంగరాజు నిర్మించాడు. లాంగుల నరసింహదేవ కళింగవాస్తు శిల్పం ప్రకారం కట్టించాడు. 1268లో అతని కుమారుడు భానుదేవ దేవాలయాన్ని ప్రతిష్టించాడు.**

# గండు తుమ్మెదల రూపంలో గుడిని కా

ఇతిహాసం ప్రకారం, రాక్షసరాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధ శత్రువు. అతడి కుమారుడు ప్రహ్లాదుడు పుట్టుకతోనే విష్ణుభక్తుడు. కుమారుడిలో విష్ణువు పట్ల భక్తి లేకుండా చేయడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తాడు రాక్షసరాజు. అయినా కానీ విఫలమైపోతాడు. ఎక్కడ నీ విష్ణువు? అని కుమారుని అడుగుతాడు. విష్ణువు అంతటా ఉంటాడని తండ్రికి చెప్తాడు ప్రహ్లాదుడు. అయితే ఈ స్తంభంలో ఉన్నాడా? అని దాన్ని పగలగొడతాడు రాక్షసరాజు. వెంటనే విష్ణువు ఉగ్రుడైన నరసింహస్వామి రూపంలో స్తంభం నుంచి వెలుపలకు వస్తాడు. ప్రహ్లాదుని కాపాడుతాడు. హిరణ్యకశిపుని హతమారుస్తాడు. అలా సింహాచలంపై వెలిసిన ఆ ఉగ్రమూర్తిని శాంతింపజేయడానికి 364 రోజులు చందనం పూత వేసి ఉంచుతారు. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే భక్తులకు స్వామి నిజరూప దర్శనమిస్తారు.



కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

ఆలయంలో లభించిన శాసనాల ప్రకారం.. ఈ దేవాలయాన్ని తూర్పు గాంగులు, రెడ్డిరాజులు, గజపతులు దర్శించుకున్నారు. భారీగా విరాళాలు సమర్పించుకున్నారు. సా.శ. 1438, 1441 సంవత్సరాల్లో శ్రీకృష్ణదేవరాయలు తన భార్యలు చిన్నాదేవి, తిరుమలదేవితో కలిసి దేవదేవుని దర్శించుకున్నాడు. దేవాలయానికి అనేక గ్రామాలను దానంగా ఇచ్చాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్‌షాహి వంశానికి చెందినవారు దేవాలయ సంపదను కొల్లగొట్టారు. అయితే క్రీ.శ. 1604లో పద్మనాయక కులుడు, సర్వప్ప ఆశ్వారాయుడు స్వామికి నిత్యం ధూపదీపనైవేద్యాల కోసం నరవ అనే గ్రామాన్ని దేవాలయానికి రాసి ఇచ్చారు.

కూచిమంచి తిమ్మకవి (1690–1757), కట్టమూరి కామేశ్వర కవి (1830–1890) సింహాచల మహాత్మ్యం – శ్రీలక్ష్మీనరసింహ చరిత్ర పేరుతో ప్రబంధాలు రాశారు.

పింగళి సూరన కళాపూర్ణోదయములో..

**“సింహాచలాదీశ సేవా విశేషలీ**
**లలను జన్మము నలంకరించి”** అని రాశాడు.

ఈ సింహాచలం కళింగ దేశంలో ఉండేది. 3వ అనంగ భీముడు సింహాచలం బాగోగులు చూసుకునేవాడు. 7వ శతాబ్దంలో చైనా యాత్రికుడు హ్యువాన్‌త్సాంగ్ భారతదేశానికి వచ్చేనాటికి అంటే క్రీ.శ. 635 నుంచి 652 వరకు సింహాచలం కొండ భాగం నిర్మితమైంది. శ్రీనాథుడు, ఎఱ్ఱాప్రగడ, అల్లసాని పెద్దన, పింగళి సూరన తమ కృతులలో సింహాచలాన్ని ప్రస్తావించారు.

గోగులపాటి కూర్మనాథ కవిసింహాద్రి నారసింహ శతకాన్ని రాశాడు. ఇది వ్యంగ్య రచన. విజయనగరానికి దగ్గర్లోని రామతీర్థంలో ఆయన నివసించేవారు. సింహాచల దేవస్థానంలో ఉద్యోగిగా పనిచేశారు. రామతీర్థంతో పాటు, పద్మనాభం, సింహాచలం, శ్రీకూర్మం, తదితర ప్రాంతాల్లో కూర్మనాథ కవి నివసించినట్టు తెలుస్తోంది. సింహాద్రి నారసింహ శతకం స్వామిని ఎత్తి పొడుస్తుంది. హెచ్చరికలు చేస్తుంది. ఆర్తి, ఆవేశాలతో “వైరి హరరంహ సింహాద్రి నారసింహ” అనే మకుటంతో శతకాన్ని రాశాడు కూర్మనాథ కవి. ఈయన శతకానికి ఆగ్రహించిన స్వామి, తన గుడిపై దాడికి దిగిన

# పాడుకున్న చందనస్వామి

తురుష్కులను గండు తుమ్మెదల రూపంలో వెంబడించాడు. విశాఖపట్నంలో తుమ్మెదల మెట్ట వరకు వారిని తరిమి తరమి అంతమొందించినట్టు స్థలపురాణం చెబుతోంది.

కూర్మనాథ కవి శతక రచనకు పూనుకోవడానికి ఓ బలమైన కారణమే ఉంది. సా.శ. 1753లో దక్కన్ సుబేదార్ సలబత్ జంగ్ ఉత్తర సర్కారులను ఫ్రెంచ్ గవర్నర్ బుస్సీకి కౌలుకిచ్చాడు. బుస్సీ కౌలు సంస్థానాలను స్వాధీనం చేసుకోవాలనుకున్నాడు. అందుకోసం మచిలీపట్టణంలో ఉన్న మారిసన్ అనే ఉద్యోగిని రాజమహేంద్రవరం, శ్రీకాకుళం సర్కారులకు పంపించాడు. కానీ శ్రీకాకుళంలో ఫౌజుదారుగా వ్యవహరిస్తున్న జఫరల్లీ ఖాన్‌కు ఇది నచ్చలేదు. అందుకని బలవంతుడైన విజయరామ గజపతితో సంధి చేసుకొని, ఆయన సాయంతో శ్రీకాకుళం, రాజమహేంద్రవరం సర్కారులను ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలాలనుకున్నాడు జఫరల్లీ ఖాన్.

అయితే ఈ విషయాన్ని ముందుగానే కనిపెట్టిన మారిసన్ వెంటనే విజయరామ గజపతితో సంధి చేసుకున్నాడు. ఇది తెలుసుకున్న జఫరల్లీ ఖాన్ ప్రాణ భయంతో శ్రీకాకుళం వదిలి పారిపోయాడు. అదే సమయంలో విజయరామ గజపతిపైన, ఫ్రెంచ్ వారిపైన ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు. అందుకోసం అప్పటికే ఫ్రెంచ్ వారితో యుద్ధం చేస్తున్న నాగపూర్ పురాధీశ్వరుడైన రఘోజీని ఆశ్రయించా లనుకున్నాడు.

అలా జఫరల్లీ ఖాన్ నాగపూర్‌కు వెళుతుండగా దారిలో అతడికి సైన్యంతో ముందుకు సాగుతున్న రఘోజీ కుమారుడు కనిపించాడు. అయితే తనకు సాయంగా మైదానమార్గంలో కాకుండా కొండల మీదుగా రమ్మని రఘోజీ కుమారుడ్ని జఫరల్లీ కోరాడు. వారికి దారి చూపడానికి పాచిపెంట జమీందార్ వీరప్ప దొరను కూడా పంపించాడు. ఆ సమయంలో ఒకవైపు మరాఠా సైనికులు గ్రామాలను కొల్లగొడుతుంటే, మరోవైపు తురుష్కులు దేవాలయాలను ధ్వంసం చేస్తున్నారు. అంతంత మాత్రపు సైన్యంతో వారిని ఎదుర్కొన్న విజయరామరాజు వైరి సైన్యాలతో యుద్ధం చేయలేక తిరుగు ముఖం పట్టాడు.

ఎట్టకేలకు జాఫరల్లీ సైన్యం సింహాచలం చేరుకుంది. విషయం తెలుసుకున్న దేవాలయ ఉద్యోగి కూర్మనాథ కవి తోటి ఉద్యోగి ఆదుర్తి హరిహర నాథునితో కలిసి స్నానం చేశాడు. ఆ తర్వాత ఇద్దరూ గర్భగుడిలోకి వెళ్లారు. తలుపులు బిగించుకున్నారు. స్వామిపై ఆశువుగా శతక పద్యాలను చెబుతుంటే, అంతే స్థాయిలో ఆయన తోటి ఉద్యోగి వాటిని రాయసాగాడు. స్వామిపైన తిట్లు, తిరస్కారాలతో మొదలైన ఆ శతకం.. చివరకు క్షమాపణలతోనూ, ప్రార్థనలతోనూ ముగిసింది.

ఈ శతకంలో 101 పద్యాలను కూర్మనాథ కవి ***"వైరిహర రంహ, సింహాద్రి నారసింహ"*** అనే మకుటంతో రాశాడు. "వైరిహర రంహ" అంటే "శత్రువులను వేగంగా సంహరించేవాడా" అనే అర్థం వస్తుంది. శత్రువుల రూపంలో తురుష్కులు గుడిపైన దాడి చేస్తున్నారు.. వెంటనే వారిని మట్టుపెట్టు.. లేకపోతే నిన్ను నీవు రక్షించుకోలేనివాడివి.. మమ్మల్ని ఎలా కాపాడుతావు? అని స్వామిని శతకంలో ఎద్దేవా చేశాడు కూర్మనాథ కవి.

గర్భగుడిలో ఇలా ఉంటే.. కొండపైకి ఎక్కిన జఫరల్లీ సైన్యం గుడి ఆవరణలోకి చొరబడింది. గోపురాన్ని కూల్చసాగింది. ఆవరణలో రాతి రథానికి చెక్కిన గుర్రాలను చొరబాటుదారులు ధ్వంసం చేశారు. ఈలోగా ప్రధాన ఆలయంలోకి అడుగుపెట్టడానికి పూనుకుంటున్న ముష్కరులపైకి ఎక్కడ్నుంచో వచ్చిన ఓ గండు తుమ్మెదల గుంపు దాడి చేసింది. తురుష్కులను తుమ్మెదల మెట్ట వరకు తరిమి తరిమి మరీ తుదముట్టించింది.

అంతలో కావలసినంత సైన్యాన్ని సమకూర్చుకున్న విజయరామ గజపతి అనకాపల్లికి దగ్గర్లోని తుమ్మపాల వద్ద శత్రుసైన్యాన్ని ఎదుర్కొన్నాడు. వారిని ఓడించాడు. సైన్యసమేతంగా సింహాచలం చేరుకున్నాడు.

అలా సింహాచలానికి వస్తున్న దారిలో ఆయనకు చచ్చిపడున్న తురుష్కులు, గుర్రాల మృతదేహాలు కనిపించాయి. ఇదంతా గర్భగుడిలో చేరి, స్వామిపై శతక రచన చేసిన ఆ ఇద్దరి ఘనత అని తెలుసుకున్నాడు. కూర్మనాథుడికి రామతీర్థం అగ్రహారాన్ని, హరిహరనాథుడికి నిమ్మలపాలెం అగ్రహారాన్ని ఆనందంతో రాసి ఇచ్చాడు.

ఇప్పటికీ సింహాచలంలో కొన్ని విరిగిపోయిన విగ్రహాలు కనిపిస్తాయి. గుడి ఆవరణలో అద్భుతమైన శిల్ప సంపదను తురుష్కులు పాడు చేశారు. కూర్మనాథుడి కోరిక మేరకు ఆక్రమణదారులపై ఆగ్రహించిన స్వామి.. గండు తుమ్మెదల రూపంలో ముష్కర మూకపై దాడి చేశాడు. తుమ్మెదల ధాటికి సైనికుల్లో చాలా మంది కొండలపైన నేలరాలారు. పారిపోతున్నవారిని విశాఖపట్నంలో తుమ్మెదల మెట్ట వరకు తరమి కొట్టి మరీ చంపాయి తమ్మెదలు. కనుక ఇదంతా కథ కాదు నిజంగా జరిగిందే అని భావించాల్సి ఉంటుంది. ★

గోగులపాటి కూర్మనాథ కవిసింహాద్రి నారసింహ శతకాన్ని రాశాడు. ఇది వ్యంగ్య రచన. విజయ నగరానికి దగ్గర్లోని రామతీర్థంలో ఆయన నివసించేవారు. సింహాచల దేవస్థానంలో ఉద్యోగిగా పనిచేశారు. రామతీర్థంతో పాటు, పద్మనాభం, సింహాచలం, శ్రీకూర్మం, తదితర ప్రాంతాల్లో కూర్మనాథ కవి నివసించినట్టు తెలుస్తోంది.

## కులకచెర్ల ఖండలో ఆనందోత్సాహాలతో కబడ్డీ పోటీలు



సంక్రాంతి సందర్భంగా జనవరి 8 తేదీన అనంతగిరి జిల్లా కులకచర్లలో జరిగిన కబడ్డీ పోటీలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం. ఈ పోటీలో 13 జట్లు, 130 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# నట జలపాతం

నటరాజ పాదమంజీరంగా కితాబు అందుకున్న జమున చిన్నప్పటి నుంచీ నిత్య ఉత్సాహి. ఇంట్లో అంతటా కళల వాతావరణం. ఆ భావ ప్రభావాల వల్లనే, ఎనిమిదేళ్ల పసిప్రాయంలోనే హరికథా ప్రదర్శన. సాహిత్య సంగీతాలతోపాటు నర్తన రూపాల మేళవింపు. చేతిలో చిడతలు (చిదతలు), కాళ్లకు గజ్జెలు, మెడలో పూలహారాలు, సుందర రీతిన తిలకధారణలు, నవరసాలూ ఆ హరికథలోనే!

అదిగో– ఆనాటి నుంచీ రసపోషణ అలవడింది. అనతికాలంలోనే మరో వేదికమీద నాటక పాత్రధారిణిగా ఆమె ప్రత్యక్షం. పోషించింది స్త్రీ పాత్రను కాదు, పురుషుడిగా. విశేషించి శ్రీకృష్ణుడిగా!

ఇంకో విలక్షణతా ఆ నటి సొంతమైంది. శ్రీకృష్ణ–సత్యగా ఏకకాలంలో నట ప్రావీణ్యం. అలా ఒకసారి కాదు. కొన్ని పదుల పర్యాయాలు అవే పాత్రల పరిపోషణ తన ప్రజ్ఞను నిరూపించింది.

ఆమె జీవితకాలం అరవై. నటనానుభవం యాభై. అంటే అర్ధశతాబ్ద కళా సేవ. సంగీత సాహిత్య గంగాతరంగాలు ఉప్పొంగినట్లు, చల్లచల్లని పాలవెల్లిలో జాబిల్లి మల్లెమొగ్గలు వెదజల్లినట్లు, వందారు సుందరీ మందార మాలా మరందమ్ములందందు చిందినట్లు, సోగకన్నుల రాణి మూగ చూపులలోని రాగాలు తీగలై సాగినట్లు!

‘ముందుగా పాత్ర స్వభావాన్ని అవగతం చేసుకుంటాను. రూపచిత్రణ గురించిన అభిప్రాయాన్ని నాకు నేనుగా స్థిరపరచుకుంటాను. ఒకచోట ప్రేమభావం. మరో దగ్గర వీరరస పోషణం. ఇంకో సందర్భంలో కరుణ స్పష్టీకరణం. ఇదే విధంగా మరెన్నో వ్యక్తీకరణలతో నటనను సుసంపన్నం చేయాల్సి ఉంటుంది. సత్యభామ ఆత్మవిశ్వాసం, రాధ ప్రేమానుబంధ మాధుర్యం, వీటన్నింటికీ భిన్నంగా సామాజిక, సాంస్కృతిక కోణంలో ఇతర పాత్రలు. ఎప్పుడు ఏ భావమైనా వ్యక్తమయ్యేలా ఎంతో సంసిద్ధత అవసరమవుతుంది. అందుకే ఇంట్లో అయినా, రంగస్థలం మీదనైనా నా ఆలోచనలన్నీ పాత్ర పరిధుల చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. ఎప్పుడూ వైవిధ్యం చూపాలన్న తపన మనసంతా ఆవరించి ఉంటుందంతే. ఎంతవరకు సాధించానో, ఫలితం ఏ మేర అందుకోగలిగానో నిర్ణయించేది కళాభిమానులే’ అంటున్నపుడు జమున భావోద్విగ్నత అక్షరం అక్షరానో ప్రతిఫలించింది. అది– తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం బహూకరించిన సందర్భం. భాగ్యనగరంలో రవీంద్రభారతి వేదికపైన నాటక కళాపురస్కృతి ప్రదానం వేళలోనూ ఆమెలోని ఉద్వేగం ఎంతగానో ప్రస్ఫుటమైంది. కళాకారులు, అందునా

‘నవరస నాట్య సరోవర నవజీవన వర్ధమాన నళినములారా! నవమిత్రములారా, నవ నవోదయము మీకు సురభి నందనులారా! రంగ రమణీయ జంత్ర మంత్రములు చూచి / నర్తకీ నర్తనా వర్తనములు చూచి / సమ్మతము జెంది తన్మయత్వము నంది / మెచ్చెను సుధీజనమ్ము మేల్మేలు మిమ్ము! స్త్రీ పాత్రంబులు స్త్రీలె దాల్చుటొక వైశిష్ట్యంబుగా నాట్యల/క్ష్మీ పూజా పరతంత్రులైన ధనలక్ష్మీ పుత్రులారా! కళా/శ్రీ పాదార్చకులారా, మీకివైశు భాశీస్సుల్’.... అంటూ దశాబ్దాల కిందటే సురభి బృందానికి అభివాదాలు సమర్పించింది కవి హృదయం. అదే

సురభి రంగస్థల ప్రవీణులు మాట్లాడే ప్రతి మాటా ప్రేక్షక శ్రోతలకు అపురూపంగా అనిపిస్తుంటుంది. వినిపిస్తుంటుంది కూడా.

ఏ పాత్ర ప్రత్యేకత దానిదే. ప్రదర్శన వైభవమూ అంతటి శక్తిమంతమే. ‘కనుమూసి తెరచులోననె మారిపోయెడు నవదృశ్య పరివర్తనములు చూచి / ఇంద్ర ధనుస్సు పైకెక్కుచున్నట్లు రంగులు మారు తెర తెరంగులను చూచి / సినిమాల తలదన్ను చిత్రవిచిత్ర సంఘటన నిర్మాణ దక్షతలు చూచి / వాతాపి గణపతి గీతమారంభించు ప్రాక్సంప్రదాయ సంపదలు చూచి.... పులకించని కళా హృదయమంటూ ఉంటుందా? నటన, ప్రదర్శన ఒకదానికొకటి పోటీ పడుతున్న సమయాన కరతాళ ధ్వనులు మారుమోగని దృశ్యమంటూ అగుపిస్తుందా– చెప్పండి మీరే!

‘మీరు ఎన్నటికీ మరవని పాత్రలు రెండు చెప్పండీ’ అంటే... ఒకటి ఝాన్సీ లక్ష్మి, మరొకటి జిజియాబాయి అనేవారు ఆమె. జయలక్ష్మి జగజ్జనని భారతమాత, జయకొట్టరా నీదు జన్మభూమికి నేడు / వెలిగింపరా ధర్మవీర విజయజ్యోతి, తొలగింపరా ధూర్త దుశ్శాసనుల భీతి / నిండింపరా నీ అఖండ సంస్కృతి జగతి, పండింపరా ప్రజల గుండెలందున ప్రగతి’ అనే జయభారత్ గీతభాగాలనూ ప్రస్తావించేవారు. ఆ పాత్రల అభినయ తరుణంలో దేశభక్తి తరంగాలు వెల్లువెత్తి తనను అలౌకిక మహానుభూతితో నింపేవని ఎన్నోసార్లు వేదికల నుంచి ఉదాహరించారు నటీమణి జమున.

వీరమాతగా జిజియాను ఆమె శ్లాఘించిన సందర్భాలెన్నో! శివాజీకి ఉద్బోధ చేస్తున్నపుడు, మాతృదేశ రుణం తీర్చుకోవాలని సందేశమిస్తున్నపుడు ఆ తల్లి హృదయాన ఆకాంక్షలనేకం. దేశం తల్లడిల్లుతోంది. స్వతంత్ర సాధనకు పరితపిస్తోంది; ధర్మస్ఫూర్తిని నిలపాల్సిందీ, ఇష్టార్థ సంసిద్ధిని సుసాధ్యం చేయాల్సిందీ తన ధీరతనయుడేనని ఆ మాతృమూర్తి ఆదేశం. తన ఆ బోధనే భవానీమాత ఆజ్ఞగా పరిగణించి అనుసరించాలని చెప్తున్నపుడు జిజియా స్వరాన పలికిన దృఢత ఎంత ప్రీతి పాత్రమని వర్ణిస్తూ ఉండేవారు. ఇవన్నీ ఆమెలోని దేశానురక్తిని పలు విధాలుగా ప్రతిబింబించేవని ఇప్పటికీ గుర్తు చేసుకొంటూ ఉంటారు సురభి సహసభ్యులు.

నటిగానే కాదు – దర్శకురాలిగానూ ఆమెది అగ్రస్థాయి. శశిరేఖా పరిణయం నాటక ప్రదర్శనకు దర్శకత్వ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించి, శ్రమకు ప్రతిఫలంగా ప్రతిష్ఠాత్మక నంది బహూకృతికి అర్హులయ్యారు. మరీ ముఖ్యంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని



పురుష పాత్రలో మహిళామణి జమున

బృంద సభ్యురాలు జమునా రాయలు జయంతి జనవరి 22న.
రాయలు అంటే శ్రీకృష్ణదేవరాయలు. తనూ బృంద సభ్యులే. కళారంగంలో జమునగా పేరు ప్రఖ్యాతులందుకున్న ఆ రంగస్థల నటీమణి వివాహానంతరం జమునారాయలు అయ్యారు. నట శిరోమణిగా, నటనా విదుషీమణిగానే కాక 'గాన కోకిల' బిరుదునూ పొందారంటే – అదీ ఆమె కళాప్రభ, ప్రతిభ.
గుంటూరు ప్రాంతంలోని తెనాలి తన స్వస్థలం.
మరింత ప్రత్యేకత ఏమిటీ అంటే – ప్రథమ భారత సాతంత్ర్య సమరం నూట యాభై వసంతాల ఉత్సవ వేళ ఝాన్సీ లక్ష్మీబాయి పాత్రలో ఆమె జీవించడం!



# జమునారాయలు

స్వీకరించి మాట్లాడుతూ 'సఫలత అనే పదంలోనే కళలన్నీ ఇమిడి ఉన్నాయి' అని వ్యాఖ్యానించడం జమున అనుపమాన దక్షతకు తార్కాణం.

పద్యాలు పఠించినా, పాటలు ఆలపించినా విశిష్టత. అభినయం, గాత్రం, హావభావ ప్రకటనం ఎప్పుడూ దీటుగానే ఉండేవి. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నాటక ప్రదర్శన ప్రాచుర్యం కోసం ఎంతగానో పరిశ్రమించిన వ్యక్తి, శక్తి. నవరత్న మాలలు పొందినా, స్వర్ణపతకాలు అందుకున్నా, సత్కారాలూ, సన్మానాల పరంపరలో తలమునకలైనా నిగర్వతత్వమే. పద్మశ్రీ పురస్కార విజేతగా వెలిగిన తొలి తెలుగు రంగస్థల నటుడు 'స్థానం' వారి జయంతి మహోత్సవాన్ని హైదరాబాద్‌లో ఒక సంస్థ ఏర్పాటుచేసింది. అదే కళావాహిని వేదిక నుంచి పురస్కృతిని అందుకున్న జమున 'ప్రతీ పురస్కారమూ భవిష్యత్ బాధ్యతలను పెంచుతుంది' అంటూ వినమ్రత కనబరచడమే విశేష ఉదాహరణం. ఎంతో ఎదిగినా అంతగానూ ఒదిగి ఉన్న నైజం.

'మా హృదయ ఫలకంపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం 'అని శ్లాఘించింది దృశ్యసాధనం. జీవనజ్యోతిగా ఆఖరి వరకు దారి,అలసి సొలసి శ్రమించిన ఆమె నాలుగేళ్లనాడు శాశ్వతంగా నిష్క్రమించారు. పాలకడలిలో ప్రభవించిన హాలాహలంలా జమున జీవన ఆశలను మింగేసింది ముంచుకొచ్చిన కరోనా.


పద్యనాటకానికి సరికొత్త చరిత్రను సంపాదించి పెట్టిన ఘన కళాకారిణి అని నాటక అకాడమీ అక్షర నీరాజనాలు సమర్పించింది. ఆమె వద్ద అనేక సంవత్సరాలుగా మేకప్ కళాకారుడిగా పనిచేసిన వెంకటస్వామి కన్నీరు మున్నీరవుతూ 'ఎక్కడికెళ్లారమ్మా మీరు?' అంటూ సమాధానం లేని / రాని ప్రశ్న వేశారు ఆ రోజున. ఏది జయంతి, ఇంకేది వర్ధంతి? ఈ రెండు తేదీల మధ్యనా నిండిన కళాజీవితానికి గుర్తింపు ఎక్కడుందీ..అని నాట్యకళా పరిషత్తులూ విధిని ప్రశ్నించాయి.

రంగస్థలి అనగానే షణ్ముఖి ఆంజనేయరాజు, పీసపాటి నరసింహమూర్తి, వేమూరి రామయ్య వంటి ఉద్దండులు మన తలపునకు వస్తారు. వారి సహనటిగా తనను తాను పెంపొందించుకుని, రంగస్థల పరిధినీ మరింత పెంచి, యశస్సు సంపాదించారు జమునా రాయలు. ద్రౌపది, చంద్రమతి మాలినీదేవి, రాధ.... ఇలా ఏ పాత్రను ధరించినా ఎంత న్యాయం చేయాలో అంతా చేశారు. ఆ కారణంగానే మహనీయగా ఉన్నారు ఈనాటికీ.

ఆ వైదుష్యం అపారం. ప్రతిభా సామర్థ్యం అపురూపం. ఆమెది మహోదాత్త నటనా స్రవంతి. ఆ రసథుని నటనా సామ్రాజ్యలక్ష్మీ వాల్లభ్యం. అదంతా అనన్య లభ్యం. గుణసుందరి, పంచమ ధర్మం, మరెన్నో నాటకాల్లో నటించి మెప్పించి ఒప్పించి ప్రఖ్యాతి సంపాదించిన జమున చిన్న తెర ధారావాహికలలో సైతం ముందు వరసన ఉండేవారు.

***మాధవ మాధవీ సుమ సమంచితముల్,***
***విలసత్కళా జగ***
***న్నాథము, లక్షరామృత సనాథము,***
***లున్నమితోత్తమాంగ గం***
***గాధర జటాజూట మణికాంతులు, నవ్యకళా***
***స్రవంతులై***
***యాధునికాంధ్ర – రంగస్థల దృగంతములన్***
***సరసీకరించుతన్***

అంటూ మనసంతా నటరాజ సమర్చన సాగిద్దాం. నటన రంగాన దీటుగా నిలిచిన జమున జయంతిని సురభి రంగస్థల ప్రాభవ వైభవాలకు చేతులు రెండూ జోడించి మొక్కుదాం. 'నటీమణి' అనే నాలుగు అక్షరాలకు ప్రత్యక్ష రూపమైన ఆమెను వందనాలతో అభినందిద్దాం; మనసులోనే, మనసుతోనే!




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# కుంభమేళా వేదిక కూడా వక్ఫ్ ఆస్తేనట!




జనవరి 13న ప్రయాగరాజ్‌లో ప్రారంభ మైన మహా కుంభమేళా వక్ఫ్ స్థలంలో జరుగు తున్నదని ముస్లింలు ప్రచారం మొదలుపెట్టారు. అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రిజ్వి బరేల్వి (లక్నో) ఈ మేరకు ఒక ప్రకటన చేశాడు. ప్రయాగలోని 55 బిఘాల భూమి లోనే కుంభమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ వివాదాస్పద మౌల్వీ ప్రకటించాడు. దీనితో వివాదం మొదలయింది. అంతేకాదు, అది ఉపయోగించుకోవడానికి అభ్యంతరపెట్టకుండా ముస్లిం సమాజం పెద్ద మనసుతో వ్యవహ రిస్తున్నదని కూడా సెలవిచ్చాడు. ఈ కారణంతో అయినా ముస్లింలు కుంభమేళాలో భాగం కావడం గురించి హిందువులు

# ‘తిరువళ్లువర్ ఫోటో వద్దు!’



తమిళుల ఆరాధ్య కవి తిరువళ్లువర్. తిరుక్కురల్ రచయితగా ఆయనకు అక్కడ ఎనలేని గౌరవం ఉంది. తమిళకవిగా, తత్త్వవేత్తగా ఆయనను అక్షరాలా కొలుస్తారు. పెద్దల ఎడల తమ గౌరవాన్ని చాటు కొనడానికి తిరువళ్లువర్ (సాధారణ శకం 4వ శతాబ్దం) విగ్రహానికి పూలదండలు వేస్తారు. చెన్నై నగరంలో ఆయన పేరుతో మీద పెద్ద కూడలి కూడా ఉంది. సంక్రాంతితో ఆయన జీవితానికి ఉన్న బంధాన్ని బట్టి ఆ రోజున (ఈ జనవరి 15) తమిళ నాడు, పుదుచ్చేరి కూడా తిరువళ్లువర్ దినోత్సవం జరుపుతాయి. 1935లో మే 17 నుంచి 18 వరకు ఆ దినోత్సవం చెన్నై నగరానికి పరిమితమై ఉండేది (ఆయన మైలాపూర్‌లో పుట్టాడని చెబుతారు. తరువాత మధుర వెళ్లిపోయాడని కూడా చరిత్ర). తరువాత విస్తరించి, జనవరి 15కు మార్చారు. ఆరోజు విద్యా సంస్థలకు సెలవు కూడా ఇస్తారు. ఆయన తమిళ సంస్కృతికి మూలస్తంభం వంటివారు. కానీ ఆయన ఫోటోను (ఊహాచిత్రం) తొలగించడానికి అనుమతి ఇవ్వ వలసిందని ఆ రాష్ట్రంలోని ఒక పాఠశాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఎందుకు? మెడలో రుద్రాక్షలు, నుదుట విభూతిరేఖలు, మధ్యలో బొట్టు ఉన్నట్టు ఫోటో కనిపిస్తుంది. వాటిని బట్టి ఆయన మత ప్రబోధకుడిలా కనిపిస్తాడు. కాబట్టి తొలగించండి! ఇది ఆ పాఠశాల చూపిన కారణం. కన్యాకుమారి జిల్లా కేంద్రం నాగర్‌కోయల్ కలెక్టర్ కార్యాలయంలో జనవరి ఆరున జరిగిన ఫిర్యాదుల సమర్పణ కార్యక్రమంలో ఈ ఫిర్యాదు అందింది. ఈ వినతి సమర్పించిన వారు మండైకాడులోని విడుతలై చిరుతాయిగల్ కట్చి (వీసీకే) పాఠశాల వారు. మహాత్మా గాంధీ, జవాహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ, కె. కామరాజ్, అన్నై థెరిసాల బొమ్మలు, ఫోటోల మధ్య రుద్రాక్షలు, బొట్టుతో ఈ ఫోటో ఉంది కాబట్టి, తొలగించడం అవసరం అని ఆ పాఠశాల కార్యదర్శి ఎస్‌యిా మెసియా ఆ వినతిపత్రంలో రాశాడు. వాళ్లందరి మధ్య తిరువళ్లువర్ మత నాయకుడిలా కనిపిస్తున్నాడన్నది మెసియా ఆరోపణ. ఇంతకీ ఇది ప్రభుత్వ పాఠశాలే. తిరువళ్లువర్ మతంతో, కులంతో మమేకమైనాడు కాబట్టి కూడా ఆ ఫోటో ఉంచరాదని ఆ పాఠశాల వారి వాదన. అంతేకాదు, ఒకవేళ ఆయన ఫోటో ఉండాలి అనుకుంటే, ప్రభుత్వం తయారు చేయించిన రూపంతో పెట్టవచ్చునని మెసియా అభిప్రాయపడ్డారు. మనం ఎక్కడికి పోతున్నాం? నిజంగా వేసుకోవలసిన ప్రశ్న కదా! పాలకులు సనాతన ధర్మాన్ని డెంగ్యూతోను, కరోనాతోనూ పోల్చినప్పుడు విద్యావేత్తల రూపంలో ఉన్న హిందూ ధర్మ విధ్వంసకులు ఇలాంటి నీచపు ఆలోచనలు కలిగి ఉండడంలో ఆశ్చర్యం ఏముంది? ★



# రైతుల ఉద్యమం

నిషిద్ధ వామపక్ష ఉగ్రవాద సంస్థ సీపీఐ (ఎంఎల్) ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న రైతు ఉద్యమానికి తన మద్దతు ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా అడవులలో ఈ మేరకు కరపత్రాలు, బ్యానర్లు వెలిశాయి. రెండు పేజీలు ఉన్న కరపత్రాన్ని, ఒక బ్యానర్‌ని అదే జిల్లాలోని రూప్‌ఝూర్‌లో పోలీసులు జనవరి 8న స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలు రాసిన ఎర్రటిగుడ్డను బాలాఘాట్ ప్రాంతంలోనే ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన సైన్‌బోర్డ్ దగ్గర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ సీపీఐ (మావోయిస్టు) మహారాష్ట్ర–మధ్యప్రదేశ్– చత్తీస్‌గఢ్ స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో ఉన్నాయి. ఢిల్లీలో జరుగుతున్నది కేవలం పంజాబ్, హరియాణా రాష్ట్రాలకు చెందిన వారిది కాదని, దేశంలోని ప్రతి రైతుకూ వర్తిస్తుందని

ఆలోచించాలని కూడా సూచించాడు. అంటే ఆ వర్గం పుణ్యస్నానాలు చేస్తుందని కాదు. అక్కడ ఇతర మతస్థులు దుకాణాలు పెడితే తన్ని తగలేస్తామని ఇప్పటికే సాధుసంతులు, ప్రధానంగా నాగా సాధువులు హెచ్చరించారు. ఆ విషయం కూడా బరేల్వీ రహస్యంగా ఏమీ ఉంచడం లేదు. అక్కడ హిందువేతరులు వ్యాపారాలు చేయకూడదని అఖిల భారత అఖాడా పరిషత్ షరతు విధించడం సరికాదని అతడు విమర్శించాడు. అఖాడా పరిషత్, నాగా సన్యాసులు, స్వాములు, బాబాలు కుంభమేళా దగ్గరకు ముస్లింల ప్రవేశాన్ని నిషేధించారని, కానీ మరొకవైపు ముస్లింలు మాత్రం వక్ఫ్ బోర్డుకు చెందినప్పటికీ 55 బిఘాల భూమిని వినియోగించుకోవడానికి అభ్యంతర పెట్టడం లేదని మౌలానా బరేల్వీ భాష్యం చెప్పాడు. దీనిని స్వామి చక్రపాణి మహరాజ్ (హిందూ మహాసభ అధ్యక్షుడు) వెంటనే ఖండించారు. ఇది కుంభమేళాకు ఆటంకాలు కల్పించే ఉద్దేశంతో చేసిన ప్రకటన అని ఆయన అన్నారు. బరేలీ పాకిస్తాన్ కనుసన్నలలో పనిచేస్తూ ఉండవచ్చునని, ఆయనది ఉగ్రవాద ధోరణి అని చక్రపాణి మహరాజ్ ఆరోపించారు. మహా కుంభమేళాకు ఆటంకాలు కల్పించేందుకు ఉద్దేశించినట్టుగా ఉన్న ఆయన ప్రకటన మీద దర్యాప్తు చేయాలని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రయాగ సంగమంలో శతాబ్దాలుగా కుంభమేళా జరుగుతూ ఉంటే, ఇప్పుడు ఆ భూమిని వక్ఫ్ ఆస్తి అని ఎలా చెబుతారని బీజేపీ శాసనసభ్యుడు విజయ్ బహదూర్ పాథక్ ప్రశ్నించారు. వక్ఫ్ భూమిని ఉపయోగించుకుంటున్నా అభ్యంతరం చెప్పని ముస్లింల విశాల హృదయం అంటూ మౌలానా బరేల్వీ ప్రకటించినందుకు చాలామంది సాధుసంతులు మండిపడుతున్నారు. ఇతడికి మతిస్థిమితం లేదనే అనుకోవాలని వారు అంటున్నారు. అయోధ్య రామ మందిర్ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్రదాస్ మాట్లాడుతూ, అసలు మౌలానా బరేల్వీకి చరిత్ర గురించి అవగాహన ఉన్నదా అని ప్రశ్నించారు. కుంభమేళా చరిత్రను తెలుసుకుంటే ఆయన ఇలా మాట్లాడడని కూడా దాస్ వ్యాఖ్యానించారు. అసలు ఇస్లాం పుట్టక పూర్వమే, పురాతన కాలంలో కుంభమేళా ఆరంభమైందని ఆయన అన్నారు. ఈ వివాదానికి ఇంకొక కొసమెరుపు కూడా ఉంది. కుంభమేళా సమయంలో ముస్లింలను హిందూ ధర్మంలోకి మార్చకుండా చర్యలు తీసుకోవాలని మౌలానా బరేల్వీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఒక లేఖ కూడా సంధించారు. దీనితో వివాదం ఇంకాస్త ముదిరింది.

ఆ భూమి కుంభమేళాకు వేదిక అయినందుకు మరింత పవిత్రమైందని సాధ్వి రితంబరి వ్యాఖ్యానించారు. అసలు వక్ఫ్ ఆస్తులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కూడా ఆమె పిలుపునిచ్చారు. ఒకనాడు ఈ దేశాన్ని మత ప్రాతిపదిక మీద విభజించిన వారే ఇప్పుడు భారత భూభాగం మీద వక్ఫ్ ద్వారా కబ్జా చేయడానికి కుట్ర పన్నారని, ఈ కుట్రలను ఎదుర్కొనాలని ఆమె పిలుపునిచ్చారు. ★



## ...లో మావోయిస్టులు

ఆ కరపత్రాలలో పేర్కొన్నారు. రైతుల జీవితాలు మోదీ విధానాల వల్ల ధ్వంసమైనాయని కూడా అందులో వ్యాఖ్యానించారు. రైతు ఉద్యమానికి పై మూడు రాష్ట్రాలకు చెందిన కార్మికులు, కర్షకులు, మేధావులు, పర్యావరణవేత్తలు సమర్థించాలని కూడా కరపత్రాలలో కోరారు. ఇలాంటి కరపత్రాలు బాలాఘాట్ ప్రాంతంలో లభ్యం కావడం ఇదే మొదటిసారి కాదు. 2016లో మోదీ ప్రభుత్వాన్ని తూర్పార పడుతూ సీపీఐ (మావోయిస్టు) కరపత్రాల యుద్ధం ఆరంభించింది. 2021లో కూడా ఢిల్లీ రైతు ఆందోళనకు మద్దతు తెలుపుతూ మావోయిస్టులు కరపత్రాలు పంచిపెట్టారు. కేవలం నాలుగు దళాలతో మధ్యప్రదేశ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మావోయిస్టులకు ఈ కరపత్రాల ద్వారా జాతీయ స్థాయిలో మళ్లీ గుర్తింపు వస్తుందని కొందరి వాదన. తూర్పు మధ్యప్రదేశ్‌లో వీరి కార్యకలాపాలు సాగుతున్నాయి. ఇదే అంశం మరొక వాస్తవాన్ని కూడా వెలికి తెస్తున్నది. రైతుల పేరుతో ఢిల్లీలో జరుగుతున్న నకిలీ రైతుల ఆందోళనలో మావోయిస్టులు ఉన్నారన్న ఆరోపణకు ఇవే బలం కూడా చేకూరుస్తున్నాయి. ★

## వందేళ్ల తరువాత మళ్లీ దర్శనాలు





వందేళ్ల క్రితం తాళాలు పడిన సిద్ధేశ్వర మహాదేవుని ఆలయం జనవరి 6వ తేదీన తెరుచుకుంది. మహా పుణ్యక్షేత్రం వారణాసిలోనే ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో ఈ ఆలయం ఉంది. సనాతన రక్షాదళ్ విన్నపం మేరకు జిల్లా యంత్రాంగం ఈ ఆలయాన్ని తెరిచి, హిందువులకు అప్పగించడానికి నిర్ణయించింది. ఆ మేరకు ఆరో తేదీన తాళాలు తెరిచారు. సనాతన రక్షాదళ్, ఇంకొన్ని హిందూ సంఘాలు, స్థానికుల సమక్షంలో తాళాలు తెరిచారు. ఇటీవలే ఈ ఆలయం ఆచూకీ హఠాత్తుగా స్థానిక హిందువుల దృష్టికి వచ్చింది. వెంటనే సనాతన రక్షాదళ్ రంగంలోకి దిగింది. ఆలయం లోపల ధ్వంసమైన మూడు శివలింగాలను కనుగొన్నారు. అంతా శిథిలాలతో నిండిపోయి ఉంది. ఇదంతా శుభ్రం చేసి మకర సంక్రాంతికి దర్శనాలకు వీలు కల్పిస్తారు. అయితే ఈ ఆలయం తిరిగి తెరవడానికి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని అదనపు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ అలోక్ వర్మ తెలియచేశారు. ఇటీవల సంభాల్ (ఉత్తరప్రదేశ్)లో మత కల్లోలాలు జరిగిన తరువాత భస్మ శంకర ఆలయాన్ని కనుగొన్నారు. 1978లో మూసేసిన ఈ ఆలయాన్ని వెంటనే తెరిపించారు. లోపల ఒక హనుమ విగ్రహం, శివలింగం కనుగొన్న సంగతి తెలిసినదే. మతకల్లోలాల నేపథ్యంలో 1978లోనే ఈ ఆలయాన్ని మూసివేశారని సంభాల్ డివిజనల్ మేజిస్ట్రేట్ వందనా మిశ్రా తెలియచేశారు. సంభాల్‌లో తీవ్ర వివాదానికి కారణమైన జామా మసీదుకు ఒక కిలోమీటరు దూరంలోనే భస్మ శంకరాలయం కనుగొన్నారు. ★

# ఉత్తరాఖండ్‌లో అక్రమ మదర్సాలు ఎన్నో!

చిన్న రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో అక్రమంగా నడుస్తున్న మదర్సాలు 190 ఉన్నాయి. రాష్ట్ర పోలీసులు జరిపిన తనిఖీలలో ఇవి బయటపడ్డాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి కూడా వెల్లడించారు. రాష్ట్రంలో ఇలా అక్రమంగా నడుస్తున్న మదర్సాలను కనుగొనవలసిందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖను, మైనారిటీ సంక్షేమ




శాఖను ఆదేశించింది. ఇంకొక లెక్క ప్రకారం 419 రిజిస్టరయిన మదర్సాలు పని చేస్తున్నాయి. తమ దర్యాప్తులో విస్తు గొలిపే అంశాలు బయటపడ్డాయని పోలీసు శాఖ చెప్పింది. రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ మొదలు ఉద్దంసింగ్ నగర్, హల్ద్వానీ, నైనిటాల్ జిల్లాలలో లెక్కలేనన్ని మదర్సాలు అనుమతులు లేకుండానే నడుస్తున్న విషయం బయటపడింది. క్రమబద్ధీకరణ వ్యవస్థ కన్నుగప్పి ఇన్ని అక్రమ మదర్సాలు ఇన్ని జిల్లాలలో పనిచేయడం ఆందోళన కలిగించే విషయమని పోలీసు అధికారులు చెబుతున్నారు. రెండోసారి ముఖ్యమంత్రి అయిన పుష్కర్‌సింగ్ ధామి (బీజేపీ) ఎన్నికల సమయంలోనే చట్ట విరుద్ధంగా నిర్మించిన మసీదులను కూల్చివేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి మాత్రమే పనిచేయాలన్న సూత్రానికి తాము కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక్క ఉద్దంసింగ్ నగర్ జిల్లాలోనే 129 మదర్సాలు అక్రమంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ నితిన్ బధూరియా కూడా వెల్లడించారు. వీటిలో వేలాది మంది విద్యార్థులు ఉన్నారు. అలాగే హల్ద్వానీ, నైనిటాల్ జిల్లాలలో 26 అక్రమ మదర్సాలు ఉన్నాయి. కాగా మదర్సాల ఆదాయ వివరాలు బహిర్గతం చేయాలన్న డిమాండ్ మొదలయింది. ఇలా ఉండగా మైనారిటీలు ఏం చేసినా నోరెత్తకూడదని చెప్పే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను తప్పు పట్టింది. ఈ పని ఇప్పుడే ఎందుకని రాష్ట్ర కాంగ్రెస్ ప్రశ్నించింది. ★




# సోరోస్ మీద ఎలాన్ మస్క్ మండిపాటు

అమెరికా కోటీశ్వరుడు, స్వయం ప్రకటిత దాత, ప్రపంచంలోనే వివాదాస్పద వ్యక్తి జార్జ్ సోరోస్ మీద టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ తీవ్ర విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ సహా సమస్త మానవాళిని సోరోస్ ద్వేషిస్తున్నాడని మస్క్ అన్నారు. ఇజ్రాయెల్ మీద కక్ష కట్టిన పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్‌కు సోరోస్ ఆశ్రయం ఇస్తున్నాడని కూడా ఆయన ఆరోపించారు. సోరోస్ నిర్వహించే ఒక ఎన్జీవో ద్వారా హమాస్‌కు సోరోస్ 15 మిలియన్ డాలర్లు అందించాడంటూ ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ సభ్యుడు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఈ రీతిలో స్పందించారు. ఇజ్రాయెల్ యూదు దేశం కాబట్టి దాని నిర్మూలనకు పని చేయడం సిగ్గు చేటని మస్క్ విమర్శించారు. సోరోస్ మీద విమర్శలు కొత్తకాదు. కానీ తాజా విమర్శలకు పెద్ద నేపథ్యమే ఉంది. కొద్ది రోజులలో పదవీ విరమణ చేయనున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను జార్జి సోరోస్‌కు ఇవ్వాలని నిశ్చయించిన నేపథ్యంలో ఈ విమర్శలు వెలువడుతున్నాయి. ఇలాంటి నిర్ణయం తీసుకున్న బైడెన్ ప్రభుత్వ అసంబద్ధతను తెలియచేస్తున్నదని మస్క్ ట్వీట్ చేశారు. ★



# స్వయంసేవకులను చూసి నేర్చుకుందాం!

'ఆర్‌ఎస్‌ఎస్‌కు నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారు. వారు తమ హిందుత్వ సంస్థ సిద్ధాంతం ఎడల మడమ తిప్పని రీతిలో పని చేస్తారు. ఏది ఏమైనా ఆ పంథాను వీడి రారు'. ఇవి ఎవరో విద్యావంతుడు, లేదా మధ్యేమార్గంలో ఉండే మేధావి అన్న మాటలు కాదు. బీజేపీ అన్నా, ఆర్‌ఎస్‌ఎస్ అన్నా మండిపోయే శరద్ పవార్ అన్నారు. ఈ మార్పు దేనికి వచ్చిందో తెలియదు కానీ, వాస్తవాన్ని చెప్పినందుకు అభినందించాలి. దక్షిణ ముంబైలో జనవరి 8వ తేదీన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మాటలు చెప్పారు. మనం కూడా అలాంటి కార్యకర్తలను తయారు చేసుకుని ఛత్రపతి సాహు మహారాజ్, మహాత్మా ఫూలే, బీఆర్ అంబేద్కర్, యశ్వంతరావ్ చవాన్ సిద్ధాంతాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికలలో విజయాన్ని చూసి మనం వాస్తవికతను మరచిపోయామని, కానీ బీజేపీ ఆ అనుభవం నుంచి నేర్చుకుని అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిందని శరద్ పవార్ అన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 90 చోట్ల పోటీ చేసిన ఎన్‌సీపీ (శరద్‌పవార్) 10 స్థానాలు మాత్రమే గెలిచింది. ★


SURYA
A journey of brilliance completes
50+
Years
SINCE 1973
Surya Roshni has been a beacon of excellence,
illuminating lives with innovation and quality.
Here's to 50+ years of brilliance, and to many more years of lighting up the future together!
LIGHTING | FANS | APPLIANCES | WATER PUMPS | STEEL PIPES | PVC PIPES
I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY
SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya | surya_roshni | surya.roshni | surya-roshni
Email: info@surya.in Tel.: +91-11-47108000

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

# నాన్న గది

డా॥ ప్రభాకర్ జైనీ

గుండె నిండు కుండలా దుఃఖంతో నిండి ఉంది. మరొక్క వగపు అల తగిలినా, వరద గోదారిలా పొంగి పొర్లేటట్టుగా తయారయింది.

నాన్న గది మొదటి అంతస్తులో ఉంది. మొదటి మెట్టుమీద పాదం మోపినప్పటినుండి, చివరి మెట్టును చేరుకునే సరికి నాకు పది నిమిషాల పైనే పట్టింది.

కింద నిలబడి నన్నే చూస్తున్న మా ఆవిడ మాటిమాటికీ కళ్లు తుడుచుకుంటుంది. 'నేను ఏ క్షణమైనా, నాన్న గదిలోకి వెళ్లలేక తిరిగొస్తే, నన్ను ఆదుకుని, హత్తుకుని, ఓదార్చడానికి సిద్ధంగా ఉన్నట్టుగా' అనిపించింది నాకు.

అందుకే, మనసెంతగా మొరాయిస్తున్నా, ఒక్కొక్క అడుగు పైకి వేయడానికి, శక్తినంతా కూడదీసుకుని మెల్లిగా పైకే ఎక్కుతున్నాను.

మా నాన్నకు ఆస్మా ఉండేది. మెట్లు ఎక్కడానికి చాలా అవస్థ పడేవాడు. గ్రౌండ్ ఫ్లోరులోని గదిలో ఉండమంటే ఉండేవాడు కాదు. ఒక్కొక్క మెట్టు ఎక్కి, ఒక్క క్షణం ఆగి ఊపిరి పీల్చుకుని, మరొక మెట్టు చొప్పున ఎక్కుతూ, ఓ పది నిమిషాలకు తన గదికి చేరుకునేవాడు. మెట్లన్నీ ఎక్కిన తర్వాత విజయ గర్వంతో నన్ను చూస్తూ చెయ్యి ఊపేవాడు.

నాకు ఆస్మా వంటి ఆరోగ్య సమస్య లేకున్నా, మెట్లు ఎక్కడానికి నాన్నకు ఎంత టైము పట్టేదో, సుమారుగా నాకూ అంతే పడుతుందేమోనని పించింది.

ఎందుకంటే, ఆ గదిలో ఇప్పుడు నాన్నలేడు. నాన్నలేని గదిలోకి అడుగు పెట్టాలంటే నాకు కాళ్లూచేతులూ, మనసూ వణుకుతున్నాయి.

నాన్న సమూహంలో ఒంటరి. నాన్న అంతర్ముఖుడు. కొత్తవాళ్లతో తొందరగా కలవలేరు. గత కొన్నేళ్లుగా ఒంటరితనాన్ని ఇష్టపడుతూ, తన గదిలోనే ఎక్కువ సమయాన్ని గడిపేవారు.

నాన్న పదిహేను రోజుల క్రితం మొదటి అంతస్తు ఎక్కి తన గదిలోకి చేరుకున్న తర్వాత మళ్లీ మెట్లు ఎక్కే అవసరం రాలేదు. అదే రోజు రాత్రి నిద్రలోనే చనిపోయారు.

మెట్లు ఎక్కడానికి ఎంత టైం పట్టిందో చూసుకోలేదు. నాన్న గది ముందు నిలబడి తలుపు మెల్లిగా తెరిచాను. నాన్నకు చప్పుళ్లు అంటే చిరాకు. ఆయన లోపల ఉన్నప్పుడు మేము ఏ మాత్రం చప్పుడు కాకుండా తలుపు తీసేవాళ్లం. అదే అలవాటుతో, నాన్న లోపలే ఉన్నాడేమోనన్నంత జాగ్రత్తగా, తలుపు తెరిచాను. లోపలికి అడుగు పెట్టాను. కానీ, అడుగులు ముందుకు పడడం లేదు. గది నిండా విషాదపు తెరలు మందంగా పరుచుకుని ఉన్నట్టుగా, అవి నన్ను ముందుకు కదలనీయడం లేదన్నట్టుగా అనిపించింది.


పచ్చి పుండులా గుండె కలుక్కుమంటూనే ఉంది.

నాన్న గది అంటే, చిన్నప్పుడు, మాకొక అపురూప లోకం. ఒక మంత్ర నగరి. ఒక పూజా మందిరం. మాకేం కావాలన్నా నాన్న 'ఛూం మంతర్' అని ఆ గదిలో నుండే తెచ్చి ఇచ్చేవారు. నాన్న ఉద్యోగరీత్యా ఎన్నో ఊళ్లు తిరిగేవారు. ఎన్ని పనులున్నా, అక్కడ మా కోసం ఒక రోజు కేటాయించి, మమ్మల్ని సంతోష పెట్టే విధంగా ఉండే బొమ్మలు, ఆట వస్తువులు, పుస్తకాలు, బట్టలు కొని తెచ్చి, తన గదిలో దాచి పెట్టేవారు. వాటన్నింటినీ, మా పుట్టిన రోజులకో, పండుగలకో, మేం ఆటల పోటీలో గెలిచినప్పుడో లేదా మేం మార్కులు బాగా సంపాదించినప్పుడో ఇచ్చేవారు. ఆ సంఘటనను ఫొటో తీసి పెట్టుకునే వారు.

నాన్న గదిలోకి అడుగు పెట్టగానే, అలనాటి అపురూప జ్ఞాపకాలన్నీ నన్ను ముసురుకున్నాయి. నాన్న గదిలో ఎప్పుడూ ఒక రకమైన తాజా వాసన వచ్చేది. నాన్న వాడే అత్తరు పరిమళం పీల్చడం కోసం, నాన్న బయటకు వెళ్లగానే గదిలోకి చొరబడి, గుండెల నిండా ఆ వాసనను పీల్చుకునే వాళ్లం. కానీ, అత్తరు రాసుకునే సాహసం ఎప్పుడూ చేయలేదు. ఎందుకంటే, ఆ అత్తరు పరిమళం మా బట్టల నుండి వస్తే, దొంగలం దొరికిపోతామనే భయం ఉండేది. ఇప్పుడు కూడా అదే వాసన నా నాసికకు తోచింది.

నాన్న గది ఓ పెద్ద గ్రంథాలయం. అందులో,





హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు పుస్తకాలు ఉండేవి. గోడల పక్కన వరుసగా పేర్చిన బీరువాల నిండా పుస్తకాలే. నాన్న చుట్టూ మంచంలో, కుర్చీలో, టేబుళ్ల మీదా పుస్తకాలే ఉండేవి. నాన్న ప్రపంచమంతా వేరే. ఆ మంచం నిండా పుస్తకాలు, పత్రికలు, తను వేసుకునే, మందులు, పర్సు, గడియారం, ల్యాప్ టాప్, పెన్నులు, పేపర్లూ.. అన్నీ అందులోనే మహా చిందరవందరగా ఉండేవి. ఎవరైనా సర్దాలని ప్రయత్నించినా, నాన్నకు నచ్చేది కాదు.

నాన్న తను వాడిన వస్తువులతో ఒక అనుబంధం ఏర్పరుచుకునే వారు. తను నలభై ఏళ్ల క్రితం నడిపిన స్కూటర్, వాడిన కళ్లద్దాలు, పెన్నులు జాగ్రత్తగా కాపాడుకునేవారు. నాన్న గదిలో అటువంటి వస్తువులు చాలానే ఉండేవి.

నాన్న లేనప్పుడు నేను చాలా సార్లు ఆ మంచం మీద కూర్చుని, నాన్న లాగే, పెన్ను నోట్లో పెట్టుకుని, ఆలోచిస్తున్నట్టుగా ఫోజు పెట్టేవాణ్ణి. మంచి మూడ్‌లో ఉన్నప్పుడు నాన్న నన్ను మంచంలో తన ఒళ్లో కూర్చోబెట్టుకుని ఎన్నో ముచ్చట్లు, కథలు చెప్పేవారు. నేను చెప్పే పిచ్చి కబుర్లకు పడీపడీ నవ్వే వాడు. నాకు సైకిల్ తొక్కడం నేర్పుతున్నప్పుడు, నాన్న నా సైకిల్ వెంబడి పరిగెత్తడం నాకింకాగుర్తుంది. నేను సైకిల్ తొక్కడం పూర్తిగా నేర్చుకున్న రోజున నాన్న ముఖంలో గర్వం తొణికిసలాడడం నేను మర్చిపోలేదు. సైకిల్‌ను బ్యాలెన్స్ చేయగలిగితే, జీవితాన్ని కూడా బ్యాలెన్స్ చేయవచ్చునని అంటుండేవారు.

అయితే, మా నాన్న మహాకోపిష్టి. తను అనుకున్న విధంగా పనులు జరగకపోతే, ఇల్లు రణరంగం చేసేవాడు. మేమంతా గజగజలాడి పోయేవాళ్లం. నాన్న మహా మేధావి. మేము కూడా ఆయనలాగే, అదే స్థాయిలోనే ఆలోచించా లనే వాడు. బయట ప్రపంచం మహా భయంకర మైనదని, అందుకు తగ్గ లౌక్యం అలవరు చుకోలేకపోతే, భవిష్యత్తులో మేము కష్టాల పాలవుతామని బాధ పడేవాడు. విద్యార్థి వయసులో పూర్తి సమయం చదువుల కోసమే కేటాయించాలనీ, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, అందుకోసం, నిర్విరామంగా కృషి చేయాలని చెప్పేవారు. మేం వయసు ప్రభావం వల్లనో, స్నేహితుల ప్రభావం వల్లనో, దారి తప్పుతు న్నప్పుడు నాన్న హూంకరించేవారు. ఆయన చెప్పేది మా బాగు కోసమేనని అప్పుడు గ్రహించలేదు. అందరి ఇళ్లల్లో మాదిరిగా మాకు ఎందుకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేదని నాన్న మీద కసి పెంచుకునే వాళ్లం. నాన్న పీడ వదిలితే బాగుండునని అప్పుడప్పుడు అనుకునే వాళ్లం.

నాన్న కోపం తాటాకు మంటలా భగ్గుమని లేస్తుంది. వెంటనే చప్పున చల్లారిపోతుంది. మమ్మల్ని దెబ్బలు కొట్టిన రోజైతే, తర్వాత గది తలుపులు మూసుకుని, చీకట్లోకూర్చుని బాధపడేవారు. ఆ విషయం అప్పుడు మాకు తెలియక పోయినా, తరువాత్తరువాత మేం పెద్ద పెరిగిన తర్వాత ఆకళింపు చేసుకున్నాము.

నాకు యుక్త వయసు వచ్చేసరికి, నాన్న క్రమేపీ, సాత్వికంగా మారిపోయారు. నన్ను స్నేహితునిగా భావించి, నా ఆలోచనలకు విలువనిచ్చేవారు. మేమందరం కూర్చున్నప్పుడు సరదా కబుర్లు చెప్పేవారు. తన చిన్నప్పుడు తను చేసిన అల్లరి గురించి చెప్పేవారు. అలా మాతో సరదాగా ఉంటూ, నవ్వుతూ ఉంటే మాకెంతో హాయిగా ఉండేది.

పల్లెటూళ్లో స్నేహితులతో కలిసి ఈత కొట్టడానికి వెళ్లి, బావిలో మునిగిపోతుంటే పక్కన ఉన్న వారు ఏ విధంగా రక్షించి, ఇంటికి తీసుకెళ్లి అమ్మమ్మకు అప్పచెప్పిన సంగతి గుర్తు చేసుకుని కన్నీరు పెట్టుకునే వాడు. నాన్న వయసు పెరుగుతున్న కొద్దీ ప్రతీ చిన్న సంఘటనకు విపరీతంగా చలించి పోయేవారు. కళ్లవెంబడి నీళ్లు కారిపోయేవి. ఎప్పుడో, మరణించిన బంధువులను తలుచుకుని, వాళ్లు తననెలా ప్రేమించేవారో చెప్పి బాధపడేవాడు.

నాన్న ఈ మరో రూపాన్ని, సాఫ్ట్ కోణాన్ని, జీవితంలో దగాపడ్డ వ్యక్తిగా చూసేసరికి, నాన్న నాకెంతో ప్రియమైన వ్యక్తిగా మారిపోయారనిపించేది. అలా మా మధ్య గాఢమైన బంధం ఏర్పడింది.

ఆలోచనల్లో మునిగి ఉన్న నేను ఇంతకు ముందు గమనించని కొన్ని విషయాలను గమనించాను. కిటికీలో నుంచి పడుతున్న సూర్యకిరణాలు, నాన్న ఎప్పుడో సగం తాగి మరిచిపోయిన టీ కప్పు, ఏదో రాస్తూ క్యాప్ తీసి పెట్టిన పెన్నూ, అసంపూర్తిగా ఉన్న ఒక కావ్యం – చూస్తుంటే కడుపులో మెలిపెట్టినట్టయింది.

నాన్న మొదట్లో ఎన్నో కష్టాలు పడ్డా, జీవితంలో

ఒక లక్ష్యం ఏర్పరుచుకుని, నిర్విరామ కృషితో, ఆ లక్ష్యాన్ని సాధించిన విజేత. అందుకే, నాన్నకు కొంచెం ఆర్థికంగా వెసులుబాటు చిక్కిన తర్వాత, తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, ఒక ట్రస్టును ఏర్పరచి, దాని ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తుండేవారు. 'సమాజానికి తిరిగి ఇవ్వాలి' (Give back to Society) అనే సదుద్దేశ్యంతో మమ్మల్ని కూడా ఆయా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసేవారు. నాన్న ముఖ్యంగా...అమ్మాయిల చదువు కోసమై కృషి చేసేవారు. ఒక ఇంట్లో, ఒక అమ్మాయి విద్యావంతురాలైతే, తనతో పాటు, తరువాత వచ్చే రెండు మూడు తరాల వరకు ఆ కుటుంబంలో విద్య ప్రాముఖ్యత తెలుస్తుందనే వారు.

నాన్న రచనల్లో కూడా అంతర్లీనంగా సమాజహితమనే ప్రయోజనం ఉండేలా చూసుకునే వారు. అందుకే, నాన్న గదిలో గోడకు 'విశ్వ శ్రేయః కావ్యం' అనే కొటేషన్ అంటించి ఉండేది.

నాన్న కల్మషం లేకుండా సంతోషంగా జీవించాలని చెప్తుండేవారు. ఎదుటివాళ్లు మోసగాళ్లని తెలిసినా, వాళ్లు సహాయం అడిగితే చేయకుండా ఉండలేని బలహీనత నాన్నది. నాన్న వ్యక్తిత్వం, నాన్న గది నిండా నిండి ఉందేమోననిపిస్తుంది నాకు. అందుకే, నాన్న గదిలోకి ప్రవేశించినప్పుడు ఒక పాజిటివ్ వైబ్రేషన్, ఒక సకారాత్మక ప్రకంపనను అనుభవించాను.

నాన్న సైడ్ టేబుల్ మీద నా పేరుతో ఉన్న ఫైల్ కనిపించింది. అందులో నాకు సంబంధించిన లెక్కలూ, పత్రాలూ ఉన్నాయి.

నాన్న డబ్బు విషయంలో కూడా చాలా పొదుపుగా ఉండేవారు. అనవసరపు ఖర్చులు పెట్టొద్దని నాకు చెప్పేవారు. మేము విలాసవంతమైన జీవితాన్నే గడిపినా, వేస్టేజ్ ఉండకూడదనే వారు. సంవత్సరానికి నాకొచ్చే జీతం చూసి విస్మయం చెందేవారు. తన ఉద్యోగ జీవితం నెలకు రెండు వందల యాభై రూపాయలు జీతంతో మొదలయిం దని చెప్పేవారు.

చాలా రోజుల పాటు నా అకౌంట్లన్నీ తనే మెయింటెయిన్ చేసేవారు. ఎన్నిసార్లు చెప్పినా నా జీతంలో నుండి ఒక్క రూపాయి కూడా, ఇంటి ఖర్చు కోసం తీసుకునే వారు కాదు. నా జీతంలోని ప్రతి రూపాయినీ జాగ్రత్తగా మదుపు చేసేవారు. కొంత డబ్బును షేర్లలో, కొంత డబ్బుతో ఒక ఫ్లాట్, కొంత ఛారిటీకి, కొంత డబ్బును గోల్డ్‌బాండ్స్ రూపంలో, కొంత బంగారాన్ని కొనుగోలు చేయడంలో, కొంత డబ్బును పుట్టబోయే నా పిల్లల పేర్ల మీద, నా భార్య పేర్ల మీద ఫిక్స్ డిపాజిట్లు, హెల్త్ ఇన్స్యూరెన్స్, ఇన్‌కం టాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడం వంటి పనులన్నీ చాలా ఇష్టంగా చేసేవారు. నాకూ నా భార్యకూ నెలకు సుమారుగా ఇరవై లక్షల జీతం అయినా మేము మామూలు మధ్య తరగతి జీవితాన్నే గడిపే వాళ్లం. మా నాన్నే బలవంతంగా మమ్మల్ని ప్రపంచ యాత్రకు పంపించారు. 'పొదుపు' అంటే కేవలం దుబారా చేయకుండా ఉండడమేననీ, అంతేకానీ, జీవితాన్ని ఆస్వాదించే విషయంలో పొదుపు పనికిరాదని చెప్పేవారు.

**నాన్న గది తలుపు జాగ్రత్తగా వేసి, నా భార్య ఆసరాతో మెట్లు దిగుతుంటే..... నాన్న గది ముందు నిలబడి వీడ్కోలు చెప్తున్నట్టనిపించడంతో వెనుతిరిగి చూశాను. నిజంగానే నాన్న నాకు కనిపించారు చేయి ఊపుతూ.**



ఆ గదిలో నాకు నాన్న రెండు విభిన్న రూపాలు సాక్షాత్కారమైనట్టుగా తోచింది.

నాన్నజ్ఞాపకాలతో హృదయం బరువెక్కినా, సైమల్టేనియస్‌గా, కొండంత భారం తగ్గినట్టుగా కూడా అనిపించింది. అటువంటి భావన కలగడానికి నాకు లాజిక్ దొరకలేదు. నాన్న భౌతికంగా మా మధ్య లేరు అన్న బాధతో హృదయం బరువెక్కినా, నాన్న గది ఆయన ప్రతిరూపమని, ఎప్పుడొచ్చినా నాన్న ఆ గదిలోనే ఉన్నాడన్న విశ్వాసం వల్ల కొంత రిలీఫ్ కలిగిందేమోనని అనిపించింది.

అంతకు ముందు గదిలోకి ప్రవేశించినప్పటిలాగా, ఈ సారి విషాదపు తెరలు అడ్డంకిగా తోచలేదు. మెల్లగా లేచి నాన్న కప్ బోర్డులను తెరిచి, నాన్న బట్టలను తడిమాను. ఒక అపురూపమైన ప్రేమ ప్రవాహం నన్ను ముంచెత్తింది. నాన్నకు చిన్నప్పటి నుండి బట్టలంటే చాలా ఇష్టమని చెబుతుండేవారు, ఒక రకమైన పిచ్చి అనేవారు. సినిమా హీరోల కాస్ట్యూమ్స్‌ను చూసి, అటువంటి డిజైన్లలో తనూ కుట్టించుకునే వారు. ఇప్పటికి కూడా ఫేస్బుక్కులో వచ్చే ప్రకటనలను చూసి, బట్టలు తెప్పించుకుంటారు. చాలా వరకు ఇంకా సీల్ విప్పకుండా ప్యాకెట్లు అక్కడ పడి ఉన్నాయి. నాన్న రచయిత కాబట్టి చాలా సమావేశాలకు వెళ్తుండే వారు. అందుకోసమని టిప్‌టాప్‌గా తయారయ్యేవారు. ఈ వయసులో అందరూ లాల్చీలు, జుబ్బాలు వేసుకుంటుంటే, నాన్న మాత్రం జీన్స్ ప్యాంట్లు వేసుకునేవారు. నాన్న డ్రెస్సింగ్ చూసి, ఆయన అసలు వయసెంతో అంచనా వేయలేకపోయే వారు. నాన్నకు ఎంతో ఇష్టమైన బ్లాక్ టీ షర్ట్ తీసి నేను తొడుక్కున్నాను. నాన్నను కౌగిలించుకున్నట్టే అనిపించింది.

కానీ, ఆ టీ షర్ట్ అసలు యజమాని శరీరం కాలి బూడిదయిపోయిందనుకునే సరికి, నా కాళ్లు సత్తువ కోల్పోయి, నేను కింద కూలబడిపోయాను. గుండె లోతుల్లో ఎంత లోతైన దుఃఖపు సముద్రం ఉందో కానీ, మళ్లీ కన్నీళ్లు జలజలా రాలాయి.

అలా ఎంత సేపు ఉండిపోయానో నాకే తెలియదు. నాన్న గది తలుపు తెరుచుకుని, నా భార్య నా దగ్గరకి వచ్చి తను కూడా నా పక్కనే కూర్చుంది. నా భుజం మీద అలవోకగా తన చేయి వేసి, నాకు ధైర్యం చెపుతున్నట్టుగా చిన్నగా తడిమింది.

నాకు తెలుసు. నాన్న లేరనీ, ఇక మీదట, నాన్న లేని జీవితాన్నే నేను గడపాలనీ తెలుసు. బజారులో ఎవరైనా కలిసినప్పుడు ఫలానావారి అబ్బాయినని అతిశయంగా చెప్పుకునే వాణ్ణి. ఇప్పుడు ఇక ఆ అవకాశం లేదు.

ఈ పదిహేను రోజుల్లోనే పదిహేను సంవత్సరాల వయసు పెరిగినట్టున్నది, ముదిమి వయసు ముంచుకొచ్చినట్టుగా అనిపిస్తుంది. బయటి ప్రపంచంలోకి వెళ్లి నాన్న లేని జీవితాన్ని ఎలా గడపాలోఊహించుకో లేక పోతున్నాను.

కొద్ది సేపటి తర్వాత నా భార్య చేతి మీద నా చేతిని ఉంచాను. నేను తేరు కున్నానన్నమౌన సంకేతాన్ని ఆమెకు పంపాను. పాపం ఇన్ని రోజులూ తనూ నాతో పాటే దుఃఖపు నావలో ప్రయాణించింది. ఆ నావ ఆటుపోట్లకు గురవుతుందని అనిపిస్తే, లంగరు వేసి నన్ను నిలబెట్టింది.

నాన్న గది నాకు తీపిచేదుల రుచి చూపించింది. నాన్నలేకున్నా, నాన్న గది నాకు మార్గ నిర్దేశనం చేస్తుందన్న నమ్మకం నాకుంది. నాన్న అలా నన్ను ఒంటరిగా వదిలేసి పోదని నాకు ప్రగాఢ విశ్వాసం.

ఈ రోజు నుంచి నాన్న గది, నాది.

నాన్నను కలవాలనుకున్నప్పుడూ, తనివితీరా నాన్న ఒడిలో తలవాల్చి ఏడవాలనుకున్నప్పుడూ, నాన్న జ్ఞాపకాలను నాలో సజీవంగా ఉంచాలనుకున్నప్పుడల్లా, నేను నాన్న గదికి వస్తూనే ఉంటాను.


నాన్న గది తలుపు జాగ్రత్తగా వేసి, నా భార్య ఆసరాతో మెట్లు దిగుతుంటే...

నాన్న గది ముందు నిలబడి వీడ్కోలు చెప్తున్నట్టనిపించడంతో వెనుతిరిగి చూశాను. నిజంగానే నాన్న నాకు కనిపించారు చేయి ఊపుతూ.

వచ్చేవారం కథ..

**యద్భావం తద్భవతి**

– డా॥ ఎం.సుగుణరావు






# తెలంగాణ 'దీప్తి'.. ఆంధ్రా 'జ్యోతి'!

**రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన జోడీ దీప్తి జివాంజీ, జ్యోతి యర్రాజీ ప్రతిష్టాత్మక అర్జున పురస్కారాలను సాధించడం ద్వారా పరువు దక్కించారు. జాతీయ స్థాయిలో మొత్తం 32 మందికి ఈ అవార్డులు ప్రకటించగా, ఉభయ తెలుగు రాష్ట్రాల అథ్లెట్లు వీరిద్దరు మాత్రమే.**

కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ 2024 సంవత్సరానికి ప్రకటించి క్రీడా పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు. దేశఅత్యున్నత క్రీడాపురస్కారం 'మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న' నలుగురికి, 17 మంది పారా అథ్లెట్లతో సహా 32 మందికి 'అర్జున', పలువురు విఖ్యాత శిక్షకులకు 'ద్రోణాచార్య' పురస్కారాలను అందచేశారు.

అవార్డు విజేతలకు అర్జున కాంస్య ప్రతిమతో పాటు రూ.15 లక్షలు బహుమతి అందచేస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి అవార్డు గెలుచుకున్న ఇద్దరూ పరుగులో మేటి క్రీడాకారిణులుగా ఉన్నారు.

**వైకల్యాన్ని అధిగమించి...**

పారిస్‌లో గతేడాది ముగిసిన పారా ఒలింపిక్స్ మహిళల టీ-20 విభాగం 400 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించిన దీప్తి జివాంజీ తెలంగాణలోని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన క్రీడాకారిణి. ఆర్థిక సమస్యలు, కష్టాలు ఎదుర్కొని అర్జున అవార్డు స్థాయికి చేరుకోగలిగింది. పుట్టుకతో వచ్చిన వైకల్యం, ఆర్థిక సమస్యలు ఆమె పట్టుదల, అంకితభావం ముందు దిగదుడుపుగా మారిపోయాయి. చిన్నప్పటి నుంచి పరిగెత్తడంలో ఆమె అభిరుచి,ఆనందాన్ని గుర్తించిన ఆర్డీఎఫ్ పాఠశాల ప్రముఖులు ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించారు. సాయి అకాడమీ ప్రముఖ శిక్షకుడు నాగపురి రమేశ్ ప్రత్యేక శ్రద్ధతో రాటుదేలేలా చేశారు. 2022 సెప్టెంబర్‌లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన దీప్తి, 2024 పారిస్ పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకోగలిగింది. దానితో పాటు ప్రతిష్టాత్మక అర్జున పురస్కారం దీప్తికి సొంతం కావడంతో ఆమె స్వగ్రామం మురిసిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటిన్నర నజరానాతో పాటు 500 గజాల ఇంటిజాగాతో సత్కరించింది. నిరంతర సాధనకు అంకితభావాన్ని జోడిస్తే అవార్డులు, రివార్డులు సాధించవచ్చు అనటానికి దీప్తినే నిదర్శనం.

**విశాఖ మెరుపుతీగ జ్యోతి యర్రాజీ...**

క్రీడలంటే కనీస అవగాహన లేని 12 సంవత్సరాల ప్రాయంలో ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో అడుగుపెట్టిన జ్యోతి ఎర్రాజీ గత నాలుగు సంవత్సరాల కాలంలో ఇంతితై అన్నట్లుగా ఎదిగిపోయింది. విశాఖపట్నంలోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆమె తండ్రి వాచ్‌మన్‌గా, తల్లి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శుభ్రం చేసే పనిలో ఉంటూనే జ్యోతిని బడికి పంపేవారు. అయితే తనకు ఉదయం నుంచి సాయంత్రం వరకూ తరగతి గదిలో కూర్చొని పాఠాలు వినడం కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ. బాల్యం నుంచి తనకు తెలియకుండానే మెరుపువేగంతో పరుగెత్తడం జ్యోతికి అలవాటు. ఆమెలోని ఈ ప్రతిభను గుర్తించి అథ్లెటిక్స్ (ట్రాక్ అండ్ ఫీల్డ్ ) అర్హత పోటీలకు పంపడంతో దశ తిరిగింది.

భారత క్రీడాప్రాధికార సంస్థ 2016లో నిర్వహించిన ఎంపిక పోటీలలో సత్తా చాటి స్పోర్ట్స్ హాస్టల్ ప్రవేశం దక్కించుకుంది. అథ్లెటిక్స్‌లో విఖ్యాత శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ధర్మపురి రమేశ్ వద్ద శిష్యరికం చేసింది

బ్యాంకాక్ వేదికగా ముగిసిన 25వ ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ మీట్ మహిళల విభాగంలో జంట (స్వర్ణ, రజత) పతకాలు సాధించిన జ్యోతి ..2023 హాంగ్జు ఆసియా క్రీడల్లో రజత పతకంతో సరిపెట్టుకొంది. 2017 జాతీయ యువజన అథ్లెటిక్స్ మీట్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా హర్డిల్స్ ట్రాక్‌లోకి దిగి ఏకంగా బంగారు పతకమే సాధించింది. ఆ తర్వాత..భువనేశ్వర్‌లో రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహించిన అథ్లెటిక్స్ అకాడమీలో ప్రవేశం సంపాదించి-న రన్నర్‌గా నిలిచింది. బ్రిటిష్ శిక్షకుడు జేమ్స్ హిల్లియర్ పర్యవేక్షణలో మేటి రన్నర్‌గా రూపుదిద్దుకొంది. భువనేశ్వర్ వేదికగా జరిగిన ఇంటర్ స్టేట్ మీట్ లో సీనియర్ రన్నర్ శ్రావణి నందాను ఓడించి బంగారు పతకం అందుకొంది. ఆసియా అత్యుత్తమ హర్డిల్స్ నలుగురు మేటి రన్నర్లలో ఒకరిగా జ్యోతి నిలిచింది.

ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయ క్రీడలు, ప్రపంచ అథ్లెటిక్స్ పోటీలతో పాటు 2024 పారిస్ ఒలింపిక్స్‌లోనూ భారత్ కు ప్రాతినిధ్యం వహించిన జ్యోతి నిలకడగా రాణించడం ద్వారా అర్జున పురస్కారాన్ని అందుకోగలిగింది.

తెలంగాణా రన్నర్ దీప్తి, ఆంధ్రా మెరుపుతీగ జ్యోతి రానున్న కాలంలో అత్యుత్తమంగా రాణించడం ద్వారా దేశానికి మరిన్ని పతకాలు అందించడంతో పాటు అత్యున్నత ధ్యాన్ చంద్ ఖేల్ రత్న పురస్కారం సైతం అందుకోవాలని కోరుకొందాం.! ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాకారం చేయదలుచుకున్న స్వర్ణాంధ్ర-2047కు విశాఖపట్నం సాగర తీరాన ప్రధాని నరేంద్రమోదీ బుధవారం, జనవరి 8, శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి అన్నట్టుగా కనీవినీ ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తడానికి నాందీవాక్యం పలికారు. పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు, ఉద్యోగావకాశాలకు తలుపులు తెరిచారు. రాష్ట్రం కలలు కంటున్న 2.5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాకారానికి రంగం సిద్ధం చేశారు.



# స్వర్ణాంధ్ర వేగవంతం

కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్డీయే కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రాష్ట్రానికి విచ్చేసిన ప్రధాని, తన ఒక రోజు పర్యటనలో దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా ఆయా ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేశారు.

**ప్రాజెక్టుల వివరాలు:**

☞ విశాఖపట్నంకు దగ్గర్లోని పూడిమడక వద్ద నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా అత్యంత అధునాతన పరిజ్ఞానంతో, రూ.1,85,000 కోట్ల వ్యయంతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు చెందిన గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన. కేంద్ర ప్రభుత్వం 2023లో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను చేపట్టింది. 2030 నాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదన లక్ష్యంగా పెట్టుకుంది. మిషన్‌లో తొలి విడతగా దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లను నెలకొల్పాలని సంకల్పించింది. మొట్టమొదటి హబ్‌కు విశాఖలో శంకుస్థాపన జరిగింది. రోజుకు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్, రోజుకు7,500 టన్నుల గ్రీన్ మిథనాల్, గ్రీన్ యూరియా, విమాన ఇంధనం లాంటి గ్రీన్ హైడ్రోజన్ ఉపఉత్పత్తుల ఉత్పాదక సామర్థ్యంతో ఈ హబ్ నిర్మితం కానుంది. మొదటగా ఎగుమతుల మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకునే హైడ్రోజన్ హబ్ రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు ఊతమిస్తుంది. పెద్ద ఎత్తున ఉపాధి కల్పన, ఉద్యోగవకాశాలకు దారి తీస్తుంది.

☞ రూ.1,877 కోట్లతో అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి సమీపంలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన. విశాఖపట్నం-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌లకు చేరువలో ఏర్పాటవుతున్న ఈ బల్క్‌డ్రగ్ పార్కు దేశంలో ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది. వేలాదిగా ఉద్యోగాలను కల్పిస్తుంది.

☞ రూ.19,500 కోట్లతో విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపనతో పాటుగా రాష్ట్రంలో పలు రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం. దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపనతో ప్రత్యేక రైల్వే జోను కావాలంటూ స్థానికులు చిరకాలంగా చేస్తున్న డిమాండ్ సాకారం కావడానికి మార్గం పడింది. ఈ ప్రాంతంలో వ్యవసాయం, వాణిజ్య కార్యకలాపాలు గణనీయమైన విస్తరణకు నోచుకుంటాయి. పర్యాటకం, స్థానిక ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంలో కొత్త అవకాశాలు వచ్చిపడతాయి.

☞ చెన్నయ్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా తిరుపతి జిల్లాలో రూ.2,139 కోట్లతో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ ఏరియాకు (కేఆర్ఐఎస్ సిటీ) శంకుస్థాపన. ఇది నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద తొలి గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దు కోనుంది. తయారీ రంగంలో దాదాపు రూ.10,500 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అంతేకాకుండా అటు ప్రత్యక్షంగా, ఇటు పరోక్షంగా దాదాపు ఒక లక్ష ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కల్పనకు కేఆర్ఐఎస్ సిటీ ఊతమిస్తోంది. అక్కడి ప్రాంతపు పురోగతికి మార్గం చూపిస్తుంది. స్థానికుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.

**ఉర్రూతలూగించిన విశాఖ రోడ్‌షో**

విశాఖపట్నం పురవీధుల్లో ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన రోడ్‌షోకు నగరవాసులు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ప్రధాని మోదీ బుధవారం, జనవరి 8, సాయంత్రం 4.20 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ తర్వాత రోడ్డు మార్గాన నగరంలోని వీఐపీ రోడ్డులో ఉన్న వెంకటాద్రి వంటిల్లు ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో చేరుకున్న విశాఖవాసుల మధ్య రోడ్‌షోను మోదీ ప్రారంభించారు. నగరం నడిబొడ్డు నుంచి ఆరంభమైన ఈ రోడ్‌షో ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్‌టాప్ వాహనంలో ప్రధాని మోదీ నిలుచుండగా ఆయనకు ఇరువైపులా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారు. అదే వాహనంపై ముగ్గురు నేతలకు వెనుకగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి నిలుచున్నారు. అభివాదం చేస్తున్న ప్రధానమంత్రిని నేరుగా చూడటానికి ప్రజలు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఆయనపై అడుగడుగునా పూలవర్షం కురిపించారు. నరేంద్ర మోదీ ప్రధాన ఆకర్షణగా దాదాపు 45 నిమిషాల పాటు సాగిన రోడ్‌షోలో మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. ప్రధాని సభా వేదిక ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌కు చేరుకోవడంతో రోడ్‌షో ముగిసింది. **- జాగృతి డెస్క్**



ఆపదమొక్కులవాడు, అనాథరక్షకుడు, భక్తవత్సలుడు, కష్టాలను తొలగించేవాడు, ఆపద్బాంధవుడు, అభయహస్తమిచ్చేవాడు, శరణు కోరినవారిని ఆదుకునేవాడు, ప్రత్యక్ష దేవుడు, భక్తరక్షకుడు.. ఇలా చెప్పుకుంటూపోతే 108 నామాలతో భక్తులకు కొంగుబంగారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన సప్తగిరుల పాదాలచెంత అంతులేని విషాదం చోటు చేసుకుంది. ఆధ్యాత్మికతకు ఆలవాలమైన పవిత్ర పర్వత సానువుల్లో తొలిసారిగా మరణ మృదంగం మ్రోగింది. గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాల్సిన ఏడుకొండలు భక్తుల ఆర్తనాదాలతో, హాహాకారాలతో విలవిల లాడిపోయాయి.

# వైకుంఠ విషాదం

వైకుంఠ ఏకాదశినాడు ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకోవాలని వేలాదిగా భక్తులు పడిన ఆరాటం జనవరి ఎనిమిదవ తేదీ రాత్రి 7:30 గంటలకు తిరుపతిలో దర్శనం టికెట్లు జారీ చేసే శ్రీనివాసం వద్ద అలాగే రాత్రి 8:30 గంటలకు బైరాగిపట్టెడిలో రామానాయుడు స్కూల్ వద్ద తొక్కిసలాటకు దారి తీసింది. నిర్వహణా వైఫల్యాలు తోడుగా పెను విపత్తుకు దారి తీసిన ఆ పెనుగులాటలో ఆరుగురు అశువులుబాశారు. మరో 40 మంది గాయపడ్డారు. ఇంతటి ఘోరం చోటు చేసుకున్న జనవరి ఎనిమిదవ తేదీ బుధవారం తిరుమల, తిరుపతి దేవస్థానాల చరిత్రలో రక్తాక్షరాలతో లిఖితమైంది. దేవస్థానాలపై ప్రభుత్వాల పెత్తనానికి నిదర్శనమైంది.

ఏడుకొండలవాడంటే హిందూ బంధువులకు ఎనలేని భక్తి. కనీసం ఏడాదికి ఒక్కసారైనా తిరుమలకు వచ్చి శ్రీవారిని కనులారా దర్శించుకుని, తరించి, తృప్తిగా స్వస్థలాలకు తిరుగుముఖం పట్టే భక్తజనం కోట్లలో ఉంటుంది. ఇది లక్షలాది కుటుంబాల్లో తరతరాలుగా వస్తున్న అలిఖిత ఆచారం. కట్టుబొట్టులో ఎంత కనికట్టు చోటు చేసుకుంటున్నప్పటికీ, వేషభాషల్లో పాశ్చాత్య పోకడలు పెచ్చరిల్లుతున్నప్పటికీ, నాగరికత ఎన్ని వెర్రి వేషాలు వేస్తున్నప్పటికీ వేంకటేశ్వస్వామి దగ్గరికి వచ్చేసరికి అవ్వన్నీ పక్కకు పోతాయి. దేవుడి గదిలో పసుపుగుడ్డలో కట్టిపెట్టిన ముడుపులు, తిరుమల కోసమనే ఏడాదిగా చేసుకున్న సేవింగ్స్ వెలుగులోకి వస్తాయి. ఇంట్లో ఆబాల గోపాలమూ అంటే వయోవృద్ధుల నుంచి నవజాత శిశువుల దాకా తీర్థయాత్రకు తయార్. తిరుమల వెళుతున్నారంటే చుట్టుపక్కలవారు మా పేరు చెప్పి హుండీలో వేయమంటూ కరెన్సీ నోట్లు ఇస్తారు. మిగిలిన నోట్లతో కలిసిపోకుండా విడిగా ఉంచి, కొండకు చేరి, హుండీకి సమర్పించుకునేంతవరకు వాటిని భద్రంగా చూసుకోవడం భక్తుల జ్ఞాపక శక్తికి భగవంతుడు పెట్టే ఓ మరువరాని పరీక్ష. దర్శనం అయ్యేంతవరకు ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ, గర్భగుడిలో మహత్తరమైన దివ్యరూప సందర్శనం రెప్పపాటు కాలమే ఐనప్పటికీ తిరుపతి యాత్ర చేయాల్సిందే.. తరించాల్సిందే. దేశ, విదేశాల్లో ఎక్కడున్నా సరే.. సగటు బాలాజీ భక్తుడు జీవితాంతం ఆరాటపడేది ఆ మహద్ భాగ్యం కోసమే. కలియుగ దైవం కొలువైన అలాంటి చోట ఇంతటి విషాదం చోటు చేసుకోవడం అత్యంత బాధాకరం. కాలగతిలో రుతువులు మారినట్టే, ఏడుకొండలవాడి కొలువులోకి పాలకులూ, అధికారులూ వస్తూ ఉంటారు.. పోతూ ఉంటారు. సర్వాంతర్యామి ఎదుట సర్వశక్తి సంపన్నులమని విర్రవీగిపోతుంటారు. వారి దృష్టిలో భక్తులు ఉన్నది కావలసినంత రొక్కం తెచ్చిపెట్టి బొక్కసాన్ని నింపేందుకే. అలాంటివారిలో చిత్తచాంచల్యం లేకపోతే ఆశ్చర్యపోవాల్సిందే. శాస్త్రవేత్తలకు కుందేళ్ళు, ఎలుకలు ఎలాగో వారి దృష్టిలో ఏడుకొండలూ అలాంటివే. కేవలం శ్రీవారు కొలువైన కొండతో సరిపెట్టుకోరు. కొండ కింద కూడా ప్రయోగాలు చేస్తుంటారు. అధికారంలో ఉండేవారికి ఉండేది కేవలం భజన బృందాలు మాత్రమే. తప్పు చేస్తే బడితె పూజ చేయించుకునే అవకాశం కుర్చీలో కూర్చున్నవారికి ఎటూఉండదు. అందుకేనేమో ఏడాదికోసారి తిరుమలకు వచ్చేవారైనా సరే ఏ ఏడాదికా ఏడాది ఎటు వెళ్లాలో తెలియక తత్తరపడుతుంటారు. తలుపు ఉన్నచోట గోడ ఉంటే గోడ ఉన్న చోట గొయ్యి ఉన్నట్టుగా ఉంటుంది కొండను ఏలుతున్నవారి వ్యవహారం. మరింత అర్థమయ్యేలా చెప్పాలంటే ఒకసారి ఆన్‌లైన్ అంటారు.. ఇంకోసారి ఆఫ్‌లైన్ అంటారు. ఒకసారి బయోమెట్రిక్ అంటారు.. మరోసారి మరేం పర్లేదని భరోసా ఇస్తుంటారు. ఏడు కొండలవాడు సాక్షిగా ఏలినవారు ఆడే ఈ పరమపద సోపాన పటంలో భక్తుడెప్పుడూ కూడా పాము నోట్లో పడుతూ కిందకు జారిపడాల్సిందే. ఏమీ కాలేదను కొని, మళ్లీ అంతా సర్దుకొని మరోసారి శ్రీవారి చెంతకు రావాల్సిందే. దర్శనం చేసుకోవాల్సిందే. దివ్యమంగళస్వరూపాన్ని చూసి తరించాల్సిందే.

వాగ్గేయకారుడని అనిపించుకున్నవాడు, ఎల్లలోకాలకు అప్పడిని కనుగొన్నవాడు, అందరికీ అర్థమయ్యే తెలుగు మాటల్లో ఆపద్బాంధవుడిపై లెక్కకు అందని కీర్తనలు రాసి, నోరారా కీర్తించిన తాళ్లపాక అన్నమాచార్యుడు అంతటి వాడికే తిప్పలు తప్పలేదు స్వామివారి దర్శనానికి.

కోటానుకోట్ల కల్మషాలకు భక్తి మార్గాన్ని మించిన సర్వరోగనివారిణి ఏముంటుంది ఈ కలియుగంలో? అలాగని గాల్లో దీపాన్ని గాలికి వదిలిస్తే ఎలా? జీవుడికి దేవుడికి మధ్య అంతేలేని ఆధ్యాత్మిక సాగరాన్ని ఈదడానికి పనికొచ్చే దేహాన్ని కాపుకాచే బాధ్యతను అన్యులకు వదిలివేయకుండా భద్రంగా చూసుకోవాల్సిన భారం ప్రతి ఒక్క భక్తుడిది. దేహమనే వాహనం లేకుండా యాత్రలు చేయడం భూమ్మీద పుట్టిన ఏ ఒక్క నరమానవుడికి సాధ్యపడేది కాదు. అంచేత మన భద్రతను మనమే చూసుకుందాం.. భవసాగరాన్ని విజయవంతంగా ఈదే భాగ్యాన్ని ప్రసాదించాలని దేవదేవుడ్ని వేడుకుందాం. సర్వే జనాః సుఖినో భవన్తు

– జాగృతి డెస్క్

# బాల జాగృతి

## వేదాలకు అండగా..

### తెలుసుకుందాం



పంచ నారసింహ క్షేత్రం వేదాద్రి. ఈ ఆలయం ఉమ్మడి కృష్ణా జిల్లాలో కృష్ణవేణికి అభిముఖంగా ఉంది. ఇక్కడ జ్వాల, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీ నరసింహులుగా ఐదు రూపాలలో అవతరించి యోగానంద నరసింహుడుగా పూజలు అందుకుంటున్నాడు. వేదాలను అపహరించిన సోమకాసురుడనే రాక్షసుడిని శ్రీహరి మత్స్యావతార రూపుడై సంహరించి, వాటిని రక్షించాడు. సంతసించిన వేదాలు, విష్ణువును తమ శిరోభాగన అవతరించాలని విన్నవించగా, తూర్పుభాగాన కొండపై నారసింహుడు వెలిశాడు.

## కథ | జిత్తులమారి నక్కకు తిక్క కుదిరింది!



అనగనగా ఓ అడవి. ఆ అడవిలో ఓ జిత్తులమారి నక్క ఉండేది.

ఏమాత్రం కష్టపడకుండా మిగతా జంతువులను మోసం చేస్తూ కాలం గడిపేది.

దాని మోసాన్ని గ్రహించిన మిగతా జంతువులు దానికి ఆహారం దక్కకుండా చేశాయి.

కష్టపడడం చేతకాని ఆ నక్క ఆకులు తింటూ ఉండేది.

కొన్నాళ్లకు బక్కచిక్కిపోయి. నడవలేని స్థితికి వచ్చింది.

ఒకరోజు ఆ మార్గంలో వెళ్తున్న ఓ అమాయక పిల్లికి బక్కచిక్కిన నక్క కనిపించింది.

'అదేంటి నక్కబావా ఇలా చిక్కిపోయావ'ని అడిగింది.

## పద్యం

ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ
పాఱకుమీ రణమందున
మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

**భావం :** ఓ సుమతీ! నేలమీద పచ్చికాయలను ఏరి తినకుము, చుట్టములను తినవద్దు, యుద్ధమునందు వెనుతిరిగి పోరాదు, పెద్దల ఆజ్ఞను అతిక్రమించరాదు. ఇవన్నియు సమయము చూచి విపత్తులను కల్గించునని భావం.

## శ్లోకం

ఉద్యమం సాహసం ధైర్యం బుద్ధిశ్శక్తిః పరాక్రమః
షడేతే యత్ర వర్తన్తే తత్రదేవః సహాయకః

**భావం :** గట్టి ప్రయత్నం, సాహసం, ధైర్యం, బుద్ధి, శక్తి, పరాక్రమం... అనే ఆరు గుణాలు ఉన్నచోట దేవతల సహాయం లభిస్తుంది.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| కోలార్ | బైరటీస్ |
| ఖేత్రి | లిగ్నైట్ |
| తుమ్మలపల్లి | బంగారం |
| మంగంపేట | యురేనియం |
| నైవేలీ | రాగి |

సమాధానాలు : కోలార్–బంగారం; ఖేత్రి–రాగి; తుమ్మలపల్లి–యురేనియం; మంగంపేట–బైరటీస్; నైవేలీ–లిగ్నైట్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### రవిశంకర్ వ్యాస్



గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త. 1884 ఫిబ్రవరి 25న జన్మించారు. 1921లో ఉద్యమంలో చేరారు. 1923లో బోర్సాద్ సత్యాగ్రహంలో పాల్గొని హైడియా ట్యాక్స్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. 1928లో బార్డోలి సత్యాగ్రహంలోనూ పాల్గొన్నారు. ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో గాంధీతో కలిసి పనిచేసి రెండేళ్ల పాటు జైలు శిక్ష కూడా అనుభవించారు. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం సమాజ సేవలో నిమగ్నమయ్యారు. 1984 జూలై 1న మరణించారు.



తన కష్టాన్ని చెప్పుకుంది నక్క.

'ఈ దగ్గరలో ఒక విందు ఉంది. నేను వెళ్తున్నాను. నువ్వు వస్తే ఎవరి కంట పడకుండా కడుపు నిండా తినివద్దాం' అని సలహా ఇచ్చింది.

పిల్లితో వెళ్లిన నక్క అక్కడ ఆహారాన్ని కడుపునిండా తిని.. పిల్లిని ఇంటివాళ్లకు పట్టించాలనే ఉద్దేశంతో పెద్దగా ఊళపెట్టింది.

ఇంతలో ఇంటివాళ్లు వచ్చి పిల్లిని, నక్కని బంధించారు.

వారి నుంచి ఎలాగోలా తప్పించుకున్న పిల్లి ప్రాణాలతో బయటపడింది.

పుష్టిగా తిన్న నక్క పరుగుపెట్టలేక వారి చేతిలో చావు దెబ్బలు తిన్నది. ★

## జనరల్ నాలెడ్జ్

1. పంబా ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?
2. భారతదేశంలో అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు కలిగిన రాష్ట్రమేది?
3. ఇటీవల 'ఖేల్ రత్న' పురస్కారం పొందిన మనూ భాకర్ ఏ రంగానికి చెందిన క్రీడాకారిణి?

సమాధానాలు : 1. కేరళ; 2. ఉత్తర ప్రదేశ్ (9 రాష్ట్రాలు); 3. షూటింగ్

## మెదడుకు మేత

బంగారు చెంబులో
వెండి గచ్చకాయ..
ఏమిటది?

జవాబు : పనసతొన


## మంచిమాట

సాహసించేవాడి వెనుకే అదృష్టం నడుస్తూ ఉంటుంది!



# వారఫలాలు

20-26 జనవరి 2025



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఊహించని వ్యక్తి నుంచి ధనలబ్ధి కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు భాగస్వాముల సహకారం అందుతుంది. ఉద్యోగులకు ప్రమోషన్లు. కళాకారులు, రచయితలు అనుకున్నది సాధిస్తారు. 24,25 తేదీలలో మానసిక అశాంతి. కుటుంబంలో చికాకులు. ఈశ్వరస్తుతి మంచిది.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

సమాజంలో గౌరవం పెరుగుతుంది. స్నేహితులు, ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇంటి నిర్మాణాల్లో అవరోధాలు తొలగుతాయి. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు ముమ్మరం చేస్తారు. ఉద్యోగులకు ఒక సమాచారం ఊరటనిస్తుంది. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. రచయితలకు అవార్డులు రావచ్చు. 20,21 తేదీల్లో వృథా ఖర్చులు. స్వల్ప అనారోగ్యం. శ్రీలక్ష్మీ నృసింహస్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొత్త కార్యక్రమాలలో ఆటంకాలు తొలగుతాయి. నూతన పరిచయాలు. రాబడి గతం కంటే మెరుగు. రుణ ఒత్తిడులు తొలగుతాయి. వ్యాపారులకు ఆశించిన లాభాలు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగి ఊరట చెందుతారు. రాజకీయవేత్తలు, కళాకారులకు సానుకూలమైన కాలం. క్రీడాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 21,22తేదీల్లో శారీరక రుగ్మతలు. అనుకోని ప్రయాణాలు. దుర్గా స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆదాయం మరింత మెరుగుపడి రుణబాధలు తొలగుతాయి. స్థిరాస్తి ఒప్పందాలు చేసుకుంటారు. ఇంటి నిర్మాణాల్లో కొంత ప్రగతి కనిపిస్తుంది. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు బాధ్యతలు ఉత్సాహాన్నిస్తాయి. పారిశ్రామికవేత్తలకు అవకాశాలు పెరుగుతాయి. రచయితలకు సంతోషకరమైన వార్తలు అందుతాయి. 23,24తేదీల్లో బంధువులతో తగాదాలు. శారీరక రుగ్మతలు. కనకదుర్గా స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

చేపట్టిన కార్యక్రమాలలో అవాంతరాలు తొలగుతాయి. ఆరోగ్యంపై శ్రద్ధ. ఖర్చులు అధిక మవుతాయి. స్నేహితులతో స్వల్ప వివాదాలు. ఒప్పందాలు చివరి క్షణంలో వాయిదా. వ్యాపారులు కొంతమేర లాభాలు. ఉద్యోగులు విధుల్లో ప్రశాంతంగా గడుపుతారు. క్రీడాకారులకు ఉత్సాహంగా ఉంటుంది. 22,23 తేదీల్లో శుభ వార్తలు. ధన, వస్తులాభాలు. శివాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సమాజంలో గౌరవం. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు. రాజకీయవర్గాలకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. రచయితలకు కొత్త అవకాశాలు. 25,26 తేదీల్లో ఖర్చులు. కుటుంబ సభ్యులతో విభేదాలు. విష్ణుధ్యానం చేయండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

విద్యార్థులకు అవకాశాలు ఉత్సాహాన్నిస్తాయి. స్థిరాస్తి ఒప్పందాలు చేసుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు. కళాకారులకు ఊహించని అవకాశాలు. క్రీడాకారులు, పరిశోధకులకు మంచి గుర్తింపు లభిస్తుంది. 21,22 తేదీల్లో బంధువులతో విభేదాలు. శారీరక రుగ్మతలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

పరిస్థితులు అనుకూలించి ముందుకు సాగుతారు. కొన్ని సమస్యలు చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు అనుకున్న అవకాశాలు పొందుతారు. కళాకారులు, రచయితల యత్నాలలో కదలికలు. 24,25 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. ఆదిత్య హృదయం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

విద్యార్థులకు నూతన విద్యావకాశాలు. ఊహించని కొన్ని ఆహ్వానాలు రాగలవు. బంధువులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు. గృహ నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులకు ఆశించిన లాభాలు. ఉద్యోగులకు కొన్ని మార్పులు. రాజకీయవేత్తలకు కొత్త ఆశలు. కళాకారులు, క్రీడాకారులకు కార్యసిద్ధి. 23,24 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. రాఘవేంద్ర స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. మీ భావాలను ఆప్తులతో పంచుకుంటారు. సమాజంలో విశేష గౌరవమర్యాదలు. వ్యాపారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగులకు మరింత పురోగతి కనిపిస్తుంది. రాజకీయవేత్తలు, కళాకారుల ఆశలు ఫలిస్తాయి. కళాకారులకు శుభవార్తలు. 21,22 తేదీలలో శారీరక రుగ్మతలు. కుటుంబంలో సమస్యలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

వ్యతిరేక పరిస్థితులను చాకచక్యంగా మార్చుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. శుభకార్యాలపై కుటుంబంలో సంప్రదింపులు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. వ్యాపారులు కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఒడిదుడుకులు తొలగుతాయి. కళాకారులు, రచయితలకు ఉత్సాహవంతమైన కాలం. 20,21 తేదీల్లో బంధువుల నుంచి సమస్యలు. సూర్యారాధన చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆదాయం పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. భూములు, వాహనాలు కొనుగోలు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు దక్కవచ్చు. వ్యాపారులకు ఆశించిన మేర లాభాలు అందుతాయి. ఉద్యోగులకు కొన్ని మార్పులు ఉత్సాహాన్నిస్తాయి. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు అన్ని విధాలా అనుకూల సమయం. రచయితలు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 24,25తేదీల్లో దూర ప్రయాణాలు. అనారోగ్యం. హనుమాన్ చాలీసా పఠించండి.

# పదరసం-497

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | 4 | | 5 | | 6 |
| | | | | | | | | | |
| 7 | | | | | | | 8 | | |
| | | | | 9 | | 10 | | | |
| | | 11 | | | | | | 12 | |
| | 13 | | | 14 | 15 | | 16 | | |
| 17 | | | 18 | | | | 19 | | 20 |
| | 21 | | | | | | | | |
| | | | | | | 22 | | | |
| 23 | | | 24 | | | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) ఈర్ష్యపు కోపం (3)

3) జాతరలోని ఆనందోత్సాహాలు (4)

7) రోజువారీ కార్యకలాపాలు (4)

8) కొట్టే దుడ్డుకర్ర, అదుపాజ్ఞలు లేని వ్యక్తి (3)

9) మంటల్లో వ్రేల్చుట (3)

11) మరమరాలు, లాజలు తిరగబడ్డాయి (3)

12) గోడలమీద, ఇళ్లమీద కూడా పెరిగే మొక్క (2)

14) తప్పును మన్నించమని వేడుకోవడం (4)

17) హద్దు (2)

19) మేనా (3)

21) పట్టువదలని-సడలిపోయాడు (5)

22) చెదరిన గంగ (4)

23) తెలివిగత్తె, మిక్కిలి నేర్పరి (2)

24) చిన్నచిన్న (అటునించి) (4)

**నిలువు**

1) ఇష్టమొచ్చినట్లు, క్రమం లేకుండా (5)

2) కళ్లజోడును ఇలా కూడా అనేవారు (5)

4) బలమైన చేతులవాడు, జైనమతపు మొదటి తీర్థంకరుడు చెదరిపోయాడు (4)

5) జవాబు పైకొచ్చింది (3)

6) కావలసిన దానికన్న ఎక్కువ తెలివి (5)

9) ప్రేమ, కోరిక (3)

10) విధానం సవ్యంగా లేదు (3)

13) మితిమీరుట, నియమోల్లంఘన (5)

15) శివునికి ఇష్టమైన ఆకు (3)

16) తేలిపోవడం, నిజాన్ని తేల్చిచూపడం (పైకి) (4)

18) మంచి ఒడ్డూపొడుగూ కలవాడిని ఇలాంటారు (4)


20) నవ్వుల, పక్షుల ధ్వన్యనుకరణ (4)

22) మేలు (2)

## పదరసం - 496 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కా[1] | కి | ఎం[2] | గి | లి[3] | | | త[4] | వ | దే[5] |
| ర | | ద | | ష్ట[6] | ప | స[7] | ది | | వా |
| ణ[8] | ప | రో | ఆ | | | హ | | | ల |
| జ | | మ | | దు[9] | ష్ట | చ | తు | ష్ట[10] | యం |
| న్మ | | హా | | బా | | రు | | కా | |
| లు[11] | జు | ను | మా | రా | | లు[12] | జు | రా | రా |
| | | భా | | | ఓం[13] | | | ప | |
| క[14] | ర | వు | | చి[15] | | నా[16] | ర | | ర[17] |
| క్కు | | లు[18] | క | లు | క | లు | | | వ |
| ర్తి[19] | కీ | | | క | | క[20] | ధా | క | ళి |

# పేరుకే పరిమితం!




**కొన్ని సినిమాలకు పేర్లు పెట్టేప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించాలి. ఒకవేళ ఆ పేరుకు తగ్గట్టుగా ఫలితం దక్కకపోతే అభాసుపాలు కావడం ఖాయం. 'గేమ్ ఛేంజర్' కూడా అలాంటిదే! పైగా ఇందులో హీరో 'అన్ ప్రిడెక్టబుల్' అంటూ తన గురించి తాను చెప్పుకుంటాడు. సినిమా థియేటర్ నుండి బయటకు వస్తున్న వాళ్లు ఇది 'గేమ్ ఛేంజర్' కాదు... 'అన్ ప్రిడెక్టబుల్' మూవీ అసలే కాదు అంటూ పెదవి విరుస్తున్నారు.**

తమిళ దర్శకుడు శంకర్‌కు తెలుగులోనూ కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. అతను తెరకెక్కించిన 'జంటిల్ మేన్, ప్రేమికుడు, భారతీయుడు, ఒకే ఒక్కడు, అపరిచితుడు, శివాజీ, రోబో– వంటి చిత్రాలు తెలుగులో విజయం సాధించాయి. ఇందులో కొన్ని సినిమాలైతే తమిళంలో కంటే తెలుగులోనే గ్రాండ్ సక్సెస్‌ను అందుకున్నాయి. అయినా ఇంతవరకూ శంకర్ స్ట్రయిట్ తెలుగు సినిమాను తీయలేదు. అయితే అలాంటి ప్రయత్నం 'గేమ్ ఛేంజర్' మూవీతో చేశారు. రామ్ చరణ్ 15వ చిత్రంగానూ, దిల్ రాజు ప్రొడక్షన్‌లో 50వ చిత్రంగానూ 'గేమ్ ఛేంజర్' రూపుదిద్దుకుంది. చిత్రం ఏమంటే... ఈ ముగ్గురు కెరీర్‌కూ ఎంతో ప్రధానమైన ఈ సినిమా ముగ్గురినీ నిరాశ పరచింది.

**కథ విషయానికి వస్తే...** రామ్ నందన్ (రామ్ చరణ్) ఐఏఎస్. అధికారి. ఉత్తరాంధ్రకు కలెక్టర్‌గా వస్తాడు. కాలేజీ రోజుల్లో ముక్కు మీద కోపం ఉండే రామ్... దీపిక (కియారా అద్వానీ)తో ప్రేమలో పడతాడు. అతని కోపానికి ఐ.పీ.ఎస్. పనికి రాదని చెప్పినా...అతను ఐపీఎస్‌కే సెలక్ట్ అవుతాడు. దాంతో ఆమె దూరమౌతుంది. దీపికకు దగ్గరవ్వాలనే భావనతో మళ్లీ సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యి ఐఏఎస్ అవుతాడు. ఆమెను కలిసి తన ప్రేమను మళ్లీ చిగురింప చేయాలనుకుంటాడు. ఇదే సమయంలో అవినీతిపరుడైన మంత్రి బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె. సూర్య)తో రామ్‌కు గొడవ మొదలవుతుంది. సీఎం సత్యమూర్తి (శ్రీకాంత్) పెంపుడు కొడుకైన మోపిదేవి... ఆయన తర్వాత తాను సీఎం కావాలని తహతహ లాడుతుంటాడు. మోపిదేవి చేతిలోనే హత్యకు గురైన సత్యమూర్తి... చనిపోవడానికి ముందే ఓ వీడియోను రిలీజ్ చేస్తాడు. అందులో తన రాజకీయ వారసుడిగా రామ్‌ను ప్రకటిస్తాడు. తన మరణానంతరం రామ్ సీఎం కావాలని కోరుకుంటాడు. సీఎం సత్యమూర్తి కోరిక వెనుక ఉన్న కారణం ఏమిటీ? రామ్ కు సీఎంకు ఉన్న సంబంధం ఏమిటీ? సత్యమూర్తికి రాజకీయ గురువైన అప్పన్న, అతని భార్య పార్వతి కి మధ్య వైరం ఏమిటీ? అనేది మిగతా కథ.

రాజకీయ నాయకులు, అధికారుల మధ్య జరిగే గొడవల నేపథ్యంలో ఇప్పటికీ చాలానే సినిమాలు వచ్చాయి. అధికారులను అడ్డం పెట్టుకుని ఎంతోమంది మంత్రులు, ముఖ్యమంత్రులు యధేచ్ఛగా అవినీతికి పాల్పడుతుంటారు. ఓ కలెక్టర్ నిబద్ధతతో వ్యవహరిస్తే ఏ రాజకీయ నాయకుడి ఆటలు సాగవని ఈ సినిమాలో రామ్ పాత్ర ద్వారా దర్శకుడు శంకర్ చూపించే ప్రయత్నం చేశాడు. రాజకీయ క్రీనీడలో సొంత వాళ్లే ఎలాంటి వెన్నుపోటు పొడుస్తారో కూడా అనేక పాత్రల ద్వారా తెలియ చెప్పాడు. ఈ రాజకీయ, అధికార వైకుంఠపాళిలోని సన్నివేశాలు కొంతవరకూ ఆసక్తికరంగానే ఉన్నాయి. ముఖ్యంగా ప్రథమార్థంలో ర్థంలో అన్ ప్రిడెక్టబుల్‌గా ఉన్నా, ద్వితీయార్థానికి వచ్చే సరికి తర్వాత ఏం జరుగుతుందనేది ప్రేక్షకుల ఊహకు అందేలా ఉంది. ఫస్ట్ హాఫ్‌లో వచ్చే ఫ్లాష్ బ్యాక్‌లో హీరో ప్రేమకథను తెలియచేసిన శంకర్, సెకండ్ హాఫ్ లో హీరో తండ్రికి సంబంధించిన గతాన్ని చూపించాడు. విశ్రాంతికి ముందు ఆసక్తికరమైన ట్విస్ట్ ను ఇచ్చిన శంకర్... ద్వితీయార్థంలో దానిని రివీల్ చేసే క్రమంలో తడబడ్డాడు.

ఈ సినిమా చూస్తుంటే గతంలో శంకర్ తీసిన 'ఒకే ఒక్కడు, శివాజీ' వంటి సినిమాలు గుర్తొస్తాయి. ఇవాళ రాజకీయంగా అందరూ పరిణితి చెందిన నేపథ్యంలో కలెక్టర్ విధులు, ఎలక్షన్ కమీషనర్ బాధ్యతలు అంటూ శంకర్ క్లాస్ తీసుకోవడం కాస్తంత చికాకును కలిగిస్తుంది. హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమాయణం అంత గొప్పగా లేదు. అలానే సునీల్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం... ఎవరూ కామెడీని సమర్థవంతంగా పండించలేకపోయారు. ఏ సీన్‌కు ఆ సీన్ రిచ్‌గా ఉన్నా... మొత్తంగా సినిమా పేలవంగా అనిపిస్తుంది. పాటలను కలర్ ఫుల్‌గా, గ్రాండ్‌గా తీసినా అవి ఏమంత హృదయాన్ని హత్తుకోవు. విడిగా బాగుందని అందరూ భావించిన 'నానా హైరానా' గీతం సినిమాలో లేదు. ఆర్టిస్టులలో రామ్‌చరణ్ నటన చెప్పుకోదగ్గదిగా ఉంది. ముఖ్యంగా అప్పన్న పాత్రలో మెప్పించాడు. అలానే అంజలీ తన ఇమేజ్‌కు భిన్నమైన పాత్రను చేసి ఆకట్టుకుంది. శ్రీకాంత్ ఆహార్యం బాగుంది. ఎస్.జె. సూర్య ఓవర్ యాక్షన్‌తో చాలా చోట్ల ఇబ్బంది పెట్టాడు. ఇతర ప్రధాన పాత్రలను జయరామ్, సముతిర కని, రాజీవ్ కనకాల, వడ్డి నాగ మహేశ్, వడ్లమాని శ్రీనివాస్, నరేశ్ తదితరులు పోషించారు. ఉండటానికి నటీనటులు చాలామంది ఉన్నా వారిని సరిగా ఉపయోగించుకోలేదు. తమన్ నేపథ్య సంగీతం, తిరు సినిమాటోగ్రఫీ బాగున్నాయి. దిల్ రాజు ఖర్చుకు వెనకాడకుండా తీయడం వల్ల మూవీ గ్రాండియర్‌గా ఉంది తప్పితే... హృదయాన్ని హత్తుకునేలా లేదు. 'భారతీయుడు–2' పరాజయంతో ఈ చిత్రంతోనైనా 'గేమ్ ఛేంజర్' అనిపించుకోవాలని శంకర్ చేసిన ప్రయత్నం... పాత కథ, కథనాల కారణంగా ఫలించలేదనే చెప్పాలి.

**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# కదిలే ఇంద్రధనుస్సులు

ఏటా అహమ్మదాబాద్‌లో జరిగే అంతర్జాతీయ గాలిపటాల దినోత్సవం ఈ సంవత్సరం కూడా అందరినీ అలరించింది. వివిధ దేశాలు, మన రాష్ట్రాలు తమ నిపుణులు తయారు చేసిన అత్యుత్తమ గాలిపటాలను ఈ పోటీ కోసం పంపించాయి. జనవరి **2025, 8** నుంచి **14**వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరిగినప్పటికీ అధికారికంగా మాత్రం జనవరి **11**న మొదలయ్యాయి. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. **47** దేశాలకు చెందిన **143** మంది కైట్ ఫ్లయర్స్, మన రాష్ట్రాల నుంచి **52** మంది ఇందులో పాల్గొన్నారు. ఏటా మకర సంక్రమణం నేపథ్యంలో ఈ ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు.













From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com


Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 13



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




















వెల : ₹.300/- | వెల : ₹.300/- | వెల : ₹.100/- | వెల : ₹.360/- | వెల : ₹.200/-

















వెల : ₹.499/- | వెల : ₹.300/- | వెల : ₹.120/- | వెల : ₹.300/- | వెల : ₹.250/-







వెల : ₹.350/- | వెల : ₹.799/- | వెల :₹.399/- | వెల : ₹.549/- | వెల : ₹.400/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!
సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138
వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,
సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687